RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973

SRAVANTHI Enterprises

OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ 7 ఆగస్ట్ 2025 గురువారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:57

# బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వకపోతే మోదీని గద్దె దించైనా సాధిస్తాం : సీఎం రేవంత్ రెడ్డి




న్యూఢిల్లీ, ఆగస్ట్ 6(భారత్ సమాచార్)ప్రధానమంత్రి మోదీ, బీజేపీ నేతలు బీసీ రిజర్వేషన్ బిల్లులను అడ్డుకొని బలహీనవర్గాలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు ఇస్తామంటే గుజరాత్ వారికి కడుపుమంట ఎందుకని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పోరుబాట పేరుతో నిర్వహించిన బీసీ ధర్నాలో సీఎం మాట్లాడారు.

బీసీ రిజర్వేషన్లపై గల్లీలో ఉండలేక దిల్లీలోనే తేల్చుకుందామని చలో దిల్లీ కార్యక్రమం చేపట్టామన్న రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎలాగైనా సాధిస్తామని చెప్పారు. దిల్లీలో ధర్నాకు వంద మంది ఎంపీలు, ఇండియా కూటమి పార్టీలు స్వచ్ఛందంగా మద్దతు ఇచ్చినట్లు తెలిపారు. 2018లో మాజీ సీఎం కేసీఆర్ రిజర్వేషన్లను 50 శాతం మించకుండా చట్టం చేశారని, కొత్త చట్టం చేయాలంటే గత చట్టం గుదిబండగా మారిందని రేవంత్ రెడ్డి అన్నారు. బీసీ రిజర్వేషన్లపై కేబినెట్ ఆర్డినెన్స్‌ను గవర్నర్‌కు, విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును కేంద్రానికి పంపినట్లు ఆయన తెలిపారు.

మోదీ మెడలు వంచి అయినా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధిస్తాం అని అన్నారు

మోదీ మెడలు వంచి : రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగిస్తూ చేసిన గవర్నమెంట్ ఆర్డినెన్స్‌ను కేంద్రానికి పంపామని 4 నెలలైనా రాష్ట్రపతి ఆమోద ముద్ర పడలేదని సీఎం రేవంత్? పేర్కొన్నారు. మోదీ, బీజేపీ బిల్లులను అడ్డుకుని బలహీనవర్గాలకు అన్యాయం చేస్తున్నారన్న ఆయన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను మోదీ మెడలు వంచి అయినా సాధిస్తామని చెప్పారు. తెలంగాణలో దీక్ష చేస్తే కేవలం రాష్ట్ర పార్టీల మద్దతు మాత్రమే ఉంటుందని ఆశించి దిల్లీలోకి వస్తే ధర్నాకు వంద మంది ఎంపీలు, ఇండి కూటమి పార్టీలు మద్దతు ఇచ్చాయని అన్నారు.

మోదీ మోచేతి నీళ్ల తాగే కిషన్‌రెడ్డి, రామచందర్‌రావు, బండి సంజయ్‌కు ఏమైంది అని అన్నారు

"తెలంగాణలో బీజేపీ వారు బలహీనవర్గాలను ఓట్లు అడగరా? తెలంగాణ ప్రజలతో మీకు అవసరం తీరిపోయిందా? పేరు బంధం తెగిన టీఆర్?ఎస్?కు తెలంగాణతో పనిలేదా?మోదీతో బీఆర్ఎస్ ఎందుకు అంటకాగుతోంది. బీసీల ధర్నాకు ఎందుకు రాలేదని బీఆర్ఎస్‌ను ప్రశ్నిస్తున్నా? బీజేపీ నేతలు మోదీ మోచేతి నీళ్ల తాగవచ్చు. బీఆర్ఎస్ నేతలు మోదీ చెప్పులు మోసి బతుకుతున్నారా? మన దీక్ష బీఆర్ఎస్ నేతలకు డ్రామాలా కనిపిస్తోంది. ఆయన పేరే డ్రామారావు. డ్రామా మీ ఇంట్లో, ఒంట్లో, రక్తంలో ఉంది"అని అన్నారు వందేళ్లుగా ఏ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం కులగణన చేయలేదని, దేశవ్యాప్తంగా 70 ఏళ్లలో 300 మందికి పైగా సీఎంలు చేయని సాహసం చేసినట్లు తెలిపారు. దేశానికి ఆదర్శంగా నిలబడే, చరిత్రలో నిలిచిపోయే గొప్ప అవకాశం తనకు వచ్చిందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై చట్టం చేసి దిల్లీకి సవాల్ విసిరామని, తమది రిజర్వేషన్లకు అడ్డుపడిన కేసీఆర్, కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లపై పోరాటం కాదన్నారు. దిల్లీ మీద, మోదీ మీద కేంద్ర ప్రభుత్వంపై సవాల్ విసురుతున్నామన్నారు.

పేరు బంధం తెగిన టీఆర్?ఎస్? పేగు బంధం కూడా మోదీ మోచేతి నీళ్ల తాగే కిషన్‌రెడ్డి, రామచందర్‌రావు, బండి సంజయ్‌లకు ఏమైందని, తెలంగాణలో మీరు బలహీనవర్గాలను ఓట్లు అడగరా? అని ఎద్దేవా చేశారు.

తెలంగాణ ప్రజలతో మీకు అవసరం తీరిపోయిందా? పేరు బంధం తెగిన టీఆర్?ఎస్? పేగు బంధం కూడా తెలంగాణతో తెగిందా? అని విమర్శలు గుప్పించారు. మోదీతో బీఆర్ఎస్ ఎందుకు అంటకాగుతోందిని, బీసీల ధర్నాకు ఎందుకు రాలేదని బీఆర్ఎస్‌ను ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు.

మన దీక్ష బీఆర్ఎస్ నేతలకు డ్రామాలా కనిపిస్తోందన్న ఆయన పేరే డ్రామారావు అని డ్రామా మీ ఇంట్లో, ఒంట్లో, రక్తంలో ఉందని పరోక్షంగా కేటీఆర్?ను విమర్శించారు. మొత్తం కుటుంబమే డ్రామాలు వేస్తుందని, మాకు డ్రామాలు అవసరం లేదని చిత్తశుద్ధి ఉందని అన్నారు. వందేళ్ల సమస్యకు ఏడాదిలో పరిష్కారం చూపామని బీఆర్?ఎస్? దివాలాకోరు విధానాన్ని వంద మీటర్ల గొయ్యి తీసి పెట్టినా బుద్ధి మారలేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మీ ఇంట్లో ఒకరు బీసీలకు అనుకూలం మరొకరు వ్యతిరేకమని మరొకరు మధ్యస్తం అని అన్నారు.

బీసీ రిజర్వేషన్ల ధర్నాపై రాహుల్ గాంధీ ట్వీట్ : బీసీలకు విద్య, ఉపాధి, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లులను రాష్ట్రపతి ఆమోదించాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సామాజిక మాధ్యమం ఎక్స్? ద్వారా విజ్ఞప్తి చేశారు. పెండింగ్‌లో ఉన్న బిల్లుల ఆమోదం కోసం దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తెలంగాణ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ ధర్నా చేపట్టాయని పేర్కొన్నారు. కులగణన ద్వారా సేకరించిన శాస్త్రీయ గణాంకాల ఆధారంగా బీసీలకు రిజర్వేషన్లు కల్పించేందుకు బిల్లులు తెచ్చారని తెలిపారు.

బీసీ కోటా బిల్లులు రాజ్యాంగంలో పేర్కొన్న సామాజిక న్యాయానికి నిదర్శనంగా నిలుస్తున్నాయని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన ధర్నాకు మద్దతు పలికిన ఇండి కూటమి పార్టీలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ పోరు కేవలం తెలంగాణ కోసమే కాదని, దేశంలోని వెనుకబడిన వర్గాలకు అభివృద్ధి, రాజకీయంలో భాగస్వామ్యం కల్పించడానికి చేస్తున్న సమ్మిళిత పోరాటమని రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారు. బీసీ కోటా బిల్లుపై రాష్ట్రపతి ఇప్పటికైనా నిర్ణయం తీసుకుంటారని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు

## జంతర్ మంతర్

## ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్

## మాట్లాడుతూ



42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీకి రావాలని కంకణం కట్టుకున్నాం వచ్చాం

మన హక్కుల కోసం మనం వచ్చాము

వినోభా భావే ఆధ్వర్యంలో పేదలకు భూములు పంచడంతో ఆ ప్రాంతానికి భూదాన్ పోచం పల్లి గా ప్రసిద్ధి

చరిత్ర కలిగిన అంశాన్ని ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జి గా వస్తే తెలిసింది. వినోభా భావే లాంటి వారు భూములు పంచి గాంధేయవాదం చూపించారు

ప్రస్తుతం సామాజిక హక్కుల ను రేవంత్ రెడ్డి పంచుతున్నారు

తెలంగాణ రెడ్డి ముఖ్యమంత్రి బిసిల కోసం గళం విప్పారు

ప్రపంచంలోనే తెలంగాణలో జరిగిన కులగణన మరెక్కడా జరగలేదు

మనకు వచ్చే హక్కు కాబట్టే తెలంగాణ ప్రభుత్వం ఇస్తోంది

ప్రతి ఒక్కరినీ అభివృద్ధి వైపు నడిపించేందుకు రాహుల్ గాంధీ కులగణన నిర్ణయం తీసుకున్నారు

జంతర్ మంతర్ ధర్నా తో సందేశం ఇస్తున్నాం

హక్కులను కబ్జా చేస్తామంటే వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు

42 శాతం రిజర్వేషన్లు పొందే తీరుతాం

ఒక్క అవకాశం బిసిలకు ఇస్తే .. మిరాకిల్స్ చేసేవారు తయారు అవుతారు

## బీజేపీ నేతలు చేతగాని దద్దమ్మలు

*బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేంతవరకు ఎంత దూరమైనా పోతాం*

*బిడ్డ కిషన్ రెడ్డి ఎస్సీలు ఎస్టీలు బీసీల మద్దతు లేకుండా సికింద్రాబాద్ లో నామినేషన్ వేయగలవా?*

*బండి సంజయ్.. బీసీల పేరిట గెలిచి సిగ్గు లేకుండా కిషన్ రెడ్డికి వత్తాసు పలుకుతున్నావు*

*మతాన్ని అడ్డుపెట్టుకొని గెలవడం కిషన్ రెడ్డి తో పాటు బీజేపీ నేతలకు అలవాటుగా మారింది*

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలును డిమాండ్ చేస్తూ జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన మహాధర్నాలో టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ నేతల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన రిజర్వేషన్ల అంశాన్ని మతకార్డుతో ముడిపెట్టి అడ్డుకోవడమే వారి లక్ష్యమన్నారు. "బిడ్డ కిషన్ రెడ్డి ఎస్సీలు, ఎస్టీలు, బీసీల మద్దతు లేకుండా సికింద్రాబాద్‌లో నామినేషన్ వేయగలరా?" అని ఆయన ప్రశ్నించారు. బీసీల పేరిట గెలిచిన బండి సంజయ్, ఇప్పుడు కిషన్ రెడ్డికి వత్తాసు పలుకుతున్నారన్న ఆయన..ఇది సిగ్గుచేటన్నారు. మతాన్ని అడ్డుపెట్టుకుని ఎన్నికల్లో గెలవడం బీజేపీ నేతలకు అలవాటైందని విమర్శించారు.

బీజేపీ నేతలను "చేతగాని దద్దమ్మలు"గా వ్యవహరించిన మహేష్ గౌడ్, "సాయంత్రం అయితే ముస్లింల జపం చేస్తారు" అంటూ ఆ పార్టీ ద్వంద్వ వైఖరిని ఎత్తిచూపారు. గుజరాత్‌లో ముస్లింలకు రిజర్వేషన్లు ఇస్తున్నామని ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యల వీడియోను కిషన్ రెడ్డి చూడాలని, ఉత్తరప్రదేశ్‌లో ముస్లింలకు ఉన్న రిజర్వేషన్లపై అధ్యయనం చేయాలని సూచించారు. తెలంగాణ అసెంబ్లీలో బీసీ బిల్లుకు ఓటు వేసిన బీజేపీ ఎమ్మెల్యేలు ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించిన టీపీసీసీ చీఫ్, బీసీలకు మద్దతుగా అన్ని వర్గాల నేతలు నిలిచారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని క్యాబినెట్‌తోపాటు కాంగ్రెస్ శ్రేణులంతా ప్రధానికి కనువిప్పు కలిగించేందుకు మహాధర్నాలో పాల్గొన్నారని తెలిపారు.

"బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం ఎంత దూరమైనా పోతామని" మహేష్ గౌడ్ స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల కంటే బీసీ రిజర్వేషన్లే ముఖ్యమన్నారు. "ఒక్క మాటలో చెప్పాలంటే రేవంత్ రెడ్డి మొనగాడు. రాజకీయంగా సంచలన నిర్ణయం తీసుకోవాలంటే దమ్ము, ధైర్యం అవసరం" అని ప్రశంసించారు. సీఎం రేవంత్ నిర్ణయం పట్ల ప్రధాని మోదీ పరేషాన్లో పడ్డారని ఎద్దేవా చేశారు. బీజేపీ నేతలు 42 శాతం బీసీ రిజర్వేషన్లను సపోర్ట్ చేయలేక, వ్యతిరేకించలేక లొసుగులు వెతుకుతున్నారని, ముస్లిం కార్డు పేరిట అడ్డుపడుతున్నారని ఆయన విమర్శించారు. "తెలంగాణ బీసీలు రాహుల్ గాంధీ గారికి రుణపడి ఉండాలి" అని పేర్కొంటూ, ఆయన ఆశయాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు సీఎం రేవంత్ రెడ్డి కులసర్వేకు శ్రీకారం చుట్టారని తెలిపారు.

శాస్త్రీయంగా నిర్వహించిన కుల సర్వే ద్వారా తెలంగాణలో బీసీ జనాభా 57 శాతంగా తేలిందని, ఆ డేటాను అధికారికంగా ప్రకటించడం సాహసోపేతమన్నారు. ఈ కులసర్వే దేశానికి దిక్సూచి, తెలంగాణ రోల్ మోడల్‌గా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. కామారెడ్డి డిక్లరేషన్‌కు కట్టుబడి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించామని గుర్తు చేసిన టిపిసిసి చీఫ్, రాహుల్ గాంధీ ఎక్కడ ప్రసంగించినా తెలంగాణ కుల సర్వే అంశాన్ని ప్రస్తావించకుండా ఉండటం లేదని తెలిపారు. "బీసీల వేదన కేంద్రానికి తెలియజేయడం కోసం వన్ వాయిస్... వన్ విజన్... యునైటెడ్ బీసీ నినాదంతో ఈ మహా ధర్నా నిర్వహించామని" పేర్కొన్నారు. చివరగా, 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలిస్తే కాంగ్రెస్ పార్టీకి మేలు జరుగుతుందనే భావనతోనే బీజేపీ నేతలు వ్యతిరేకిస్తున్నారని మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు

ప్రజాబలం

7 ఆగస్ట్ 2025 గురువారం

# అసమానతల వైపే ఆర్థిక వ్యవస్థ పయనం

ఎస్‌బిఐ పరిశోధన ప్రకారం రూ. 10 కోట్లకు పైగా సంపాదించేవారు 2020 21లో వ్యక్తిగత పన్నులలో కేవలం 2.28% మాత్రమే అందించా రు (2.81% నుండి తగ్గింది). రూ.100 కోట్లకు పైగా సంపాదించేవారి పన్నులు 1.64% నుండి 0.77%కి తగ్గాయి. ఇంతలో, రూ. 5-25 లక్షల జీతాలు పొందే సమూహం పన్నులు మూడు రెట్లు పెరిగాయి. భారతదేశంలో పెరుగుతున్న వ్యక్తిగత పన్నులు ప్రధానంగా జీతం పొందే మధ్యతరగతి నుండి వస్తున్నాయి. అయితే పదేపదే విధాన రాయితీల కారణంగా కార్పొరేట్ పన్ను వసూళ్లు తగ్గుతున్నాయి. అదే సమయం లో, భారతదేశం పరోక్ష పన్నులపై ఆధారపడటం మొత్తం పన్ను ఆదాయంలో దాదాపు 45%కి పెరిగింది. ఇది ప్రధానంగా జిఎస్‌టి వంటి వినియోగ పన్నుల నుండి వస్తుంది. ఇదే సమయంలో ఆరోగ్య సంరక్షణ, విద్య వంటి కీలక రంగాలలో ప్రభుత్వ వ్యయాలు గణనీయంగా తగ్గిపోతున్నాయి. భారతదేశం ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, మరో రెండు మూడేళ్లలో మూడో పెద్ద ఆర్థిక వ్యవస్థ కాబోతున్నామని, 2047 నాటికి మొదటి స్థానం వైపు ప్రయాణం చేస్తున్నామని ఎంత గొప్పగా చెప్పుకొంటున్నా అత్యధిక ప్రజల జీవన ప్రమాణాలలో చెప్పుకోదగిన మార్పులు రావడంలేదు. ఉపాధి, ఉద్యోగ అవకాశాలు సన్నగిల్లుతున్నాయి. సంపద కొద్ది మంది వద్దనే కేంద్రీకృతం అవుతుంది. భారతదేశ ఆదాయ, సంపద అసమానతలు ప్రపంచంలోనే అత్యధికంగా మారాయని, బ్రెజిల్, దక్షిణాఫ్రికా, అమెరికా వంటి దేశాలకంటే దారుణంగా ఉన్నాయని వరల్డ్ ఇన్ ఈక్వాలిటీ ల్యాబ్ గత ఏడాది జరిపిన ఓ అధ్యయనం వెల్లడించింది. వారు ప్రచురించిన ది రైజ్ ఆఫ్ ది బిలియనీర్ రాజ్ పరిశోధన ప్రకారం, దేశంలో ఆదాయ అసమానత వాస్తవానికి బ్రిటిష్ వలస పాలన కంటే దారుణంగా ఉంది.

1930 లలో చాలా వరకు, బ్రిటిష్ వారు భారతదేశాన్ని పాలించినప్పుడు బ్రిటిష్ సామ్రాజ్యంలో ప్రధాన ఆదాయవనరుగా పరిగణిస్తూ ఉండేవారు. సామ్రాజ్యానికి అత్యంత ధనవంతులైన 1 శాతం మంది జాతీయ ఆదాయంలో 20 శాతం కంటే ఎక్కువ సంపద కలిగి ఉండేవారు. రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో ఆ వాటా పడిపోయింది. 1940లలో చాలా వరకు 10 శాతానికి పైగా, 1947లో భారతదేశం స్వాతంత్ర్యం పొందినప్పుడు దాదాపు 12.5 శాతానికి చేరుకుంది. ప్రస్తుతం అత్యంత సంపన్నులు విదేశాలకు వలస వెళ్లడంపట్ల మొగ్గు చూపుతున్నారు. నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య ఆదాయ అసమానతలని ప్రపంచ ఆర్థిక వేదిక తెలిపింది. నేడు దేశంలోని మొత్తం సంపదలో దాదాపు 60 శాతం సంపద కేవలం ఒక శాతం కుటుంబాల వద్దే పేరుకుపోయిందని బ్రోకరేజీ సంస్థ బెర్న్‌స్టీన్ తాజా నివేదిక తెలిపింది.భారత్‌లోని 30 లక్షల కుటుంబాల వద్ద దాదాపు 2.7 లక్షల కోట్ల డాలర్లు (సుమారు రూ. 235 లక్షల కోట్లు) సంపద ఉందని నివేదిక వెల్లడించింది. 'పన్ను ఉగ్రవాదం' గా ఈ సంవత్సరం ప్రారంభంలో జీతం పొందే మధ్యతరగతి వారి నుండి వ్యక్తిగత ఆదాయపు పన్నుపై ప్రభుత్వం పెరుగుతున్న ఆధారపడటాన్ని అభివర్ణిస్తున్నారు. ఈ పదబంధం కొంచెం రెచ్చగొట్టేలా అనిపించినప్పటికీ, ఇది లోతైన నిర్మాణాత్మక మార్పును సూచిస్తుంది. స్వాతంత్ర్యం తర్వాత మొదటిసారిగా, పన్ను వసూళ్లు కార్పొరేట్ ఆదాయపు పన్నును అధిగమించాయి. ఇది ఒక సారి గణాంక క్రమరాహిత్యం మాత్రమే కాదు, పన్ను భారం కార్పొరేట్ లాభాల నుండి వ్యక్తిగత జీతాలు, పేద వర్గాలకు మారుతున్న దీర్ఘకాలిక మార్పును సూచిస్తుంది.

మరీ ముఖ్యంగా, జిడిపి వృద్ధి (పన్ను పెరుగుదల)తో కొలిచినప్పుడు కార్పొరేట్ పన్నుఆదాయం కన్నాచాలా వేగంగా పెరుగుతుంది. మధ్య- ఆదాయ సంపాదకులు పన్నులలో ఎక్కువ చెల్లిస్తున్నప్పటికీ, కార్పొరేట్ లాభాలు, ధనవంతుల వ్యక్తిగత సంపద తక్కువ రేట్లు, మినహాయింపులు, ప్రోత్సాహకాల ద్వారా సాపేక్షంగా తేలికపాటి పన్నుల నుండి ప్రయోజనం పొందుతూనే ఉంది. గత దశాబ్దంలో, భారతదేశ పన్ను విధానం కార్పొరేట్లు, పరోక్ష పన్నులకు అనుకూలంగా మారింది. దేశీయ సంస్థలకు కార్పొరేట్ పన్ను రేట్లు 30% నుండి 22%కి, కొత్త తయారీదారులకు 15%కి తగ్గాయి. దానితో వసూళ్లు జిడిపిలో 3.5% నుండి 2.8%కి తగ్గాయి. ఇంతలో, గత 5 సంవత్సరాలలో జిఎస్‌టి ఆదాయం రూ. 4.4 లక్షల కోట్ల నుండి రూ. 22.08 లక్షల కోట్లకు రెట్టింపు అయింది. వార్షిక వృద్ధి 9.4%. ఈ వినియోగ ఆధారిత పన్నులను తిరోగమనం, ఆదాయంతో సంబంధం లేకుండా ఏకరీతిలో విధిస్తున్నారు. ఆదాయాన్ని రక్షించలేని లేదా బాధ్యతలను మార్చలేని తక్కువ, మధ్య- ఆదాయ కుటుంబాలపై తీవ్రంగా ప్రభావం చూపుతాయి.

వ్యక్తిగత ఆదాయ పన్ను, జిఎస్‌టిల మిశ్రమ భారం తక్కువ ఉన్నవారి నుండి ఎక్కువ సంగ్రహించే పన్ను వ్యవస్థను వెల్లడిస్తుంది. దీని ఫలితంగా గృహ పొదుపులు జిడిపిలో 20% నుండి 18.1%కి తగ్గాయి. నికర ఆర్థిక పొదుపులు 47 సంవత్సరాల కనిష్ట స్థాయి 5.1% కి పడిపోయాయి. మరోవంక గృహ రుణాల భారం జిడిపిలో 41.9% కి పెరిగాయి. ఈ రుణాలు భవిష్యత్తు అవసరాల కోసం ఆస్తులను సృష్టించడం కంటే వినియోగ అవసరాలకు (రోజువారీ అవసరాలు, కిరాణా సామగ్రి, ఫీజులు, వైద్య బిల్లులు) నిధులు సమకూర్చుకుంటుందని ఆర్‌బిఐ ఆందోళన వ్యక్తంచేసింది. ఇటువంటి వక్రీకరించిన పన్ను విధానం అసమానతను మరింత తీవ్రతరం చేయడానికి ఉపయోగపడింది. ప్రపంచ బ్యాంకు 'ఇండియా పావర్టీ అండ్ ఈక్విటీ బ్రీఫ్', 2025 నివేదిక తీవ్ర పేదరికం 2.3%కి పడిపోయినప్పటికీ, ఆదాయ అసమానత మరింత దిగజారిందని పేర్కొంది. భారతదేశ ఆదాయం 52 నుండి 62కి పెరిగింది. వృద్ధి, పన్నులు మిగిలిన వాటి కంటే అగ్రశ్రేణి కొద్దిమందికి ఎలా ప్రయోజనం చేకూరుస్తున్నాయో వెల్లడి చేస్తున్నది.పేదరికం తగ్గింపు ఉన్నప్పటికీ, పెరుగుతున్న ఆదాయ అసమానత, ఆర్థిక ఒత్తిడి దుర్బల వర్గాలకు వ్యతిరేకంగా వ్యవస్థ వక్రీకరించబడిందని ఇది ధ్రువీకరిస్తుంది. 2023 -24లో లిస్టెడ్ కంపెనీ లాభాలు 22.3% పెరిగాయి, కానీ ఉపాధి కేవలం 1.5% పెరిగింది. ఆదాయంలో అత్యధికంగా ఉన్న 10% మంది దిగువగా ఉన్న 10% కంటే 13 రెట్లు ఎక్కువ సంపాదించారు. మధ్యతరగతి వారి వ్యక్తిగత ఆదాయాలపై అధిక పన్నులు, పేదలపై పరోక్ష పన్నులతో భారతదేశం అధిక అసమానతలు, తగ్గిపోతున్న సామాజిక వ్యయాలకు అద్దం పడుతున్నది. ఎస్‌బిఐ పరిశోధన ప్రకారం రూ. 10 కోట్లకు పైగా సంపాదించేవారు 2020 21లో వ్యక్తిగత పన్నులలో కేవలం 2.28% మాత్రమే అందించారు (2.81% నుండి తగ్గింది). రూ.100 కోట్లకు పైగా సంపాదించేవారి పన్నులు 1.64% నుండి 0.77%కి తగ్గాయి. ఇంతలో, రూ. 5- 25 లక్షల జీతాలు పొందే సమూహం పన్నులు మూడు రెట్లు పెరిగాయి.

భారతదేశంలో పెరుగుతున్న వ్యక్తిగత పన్నులు ప్రధానంగా జీతం పొందే మధ్యతరగతి నుండి వస్తున్నాయి. అయితే పదేపదే విధాన రాయితీల కారణంగా కార్పొరేట్ పన్ను వసూళ్లు తగ్గుతున్నాయి. అదే సమయంలో, భారతదేశం పరోక్ష పన్నులపై ఆధారపడటం మొత్తం పన్ను ఆదాయంలో దాదాపు 45%కి పెరిగింది. ఇది ప్రధానంగా జిఎస్‌టి వంటి వినియోగ పన్నుల నుండి వస్తుంది. ఇదే సమయంలో ఆరోగ్య సంరక్షణ, విద్య వంటి కీలక రంగాలలో ప్రభుత్వ వ్యయాలు గణనీయంగా తగ్గిపోతున్నాయి. మౌలిక సదుపాయాలతో, ఉత్పాదిక రంగాలలో పెట్టుబడులు చాలా నిరాశాజనకంగా ఉన్నాయి. ప్రభుత్వ పన్నుల విధానాల కారణంగా ఆస్తులలో ఆదా చేసే లేదా పెట్టుబడి పెట్టే వారి సామర్థ్యం క్రమంగా తగ్గిపోతోంది. ఆర్‌బిఐ ఆర్థిక స్థిరత్వ నివేదిక ప్రకారం గృహ రుణంలో 55% కంటే ఎక్కువ ఇప్పుడు వినియోగ అవసరాలకు (క్రెడిట్ కార్డులు, వ్యక్తిగత ఖర్చులు) ఉపయోగించబడుతోంది. అయితే గృహ నిర్మాణం, ఉత్పాదక ఆస్తులు కేవలం 29% మాత్రమే.

# జహీరాబాద్ లో సైబర్ జాగ్రుకత దివాస్...

**సైబర్ జాగ్రుకత దివాస్ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు..**

**సైబర్ నేరాల గురించి అవగాహన కలిగి, అప్రమత్తంగా ఉండండి.**

**సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ ఎన్.వేణుగోపాల్ రెడ్డి.**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 06(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా: సంగారెడ్డి/**సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శికాగోయల్ ఐపిఎస్ గారి ఆదేశాలనుసారం, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్,సూచనల మేరకు బుధవారం నాడు ఆగస్టు నెల మొదటి బుధవారాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా సైబర్ జాగ్రుకత దివాస్ పేరుతో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది అన్నారు.సైబర్ సెల్ డీఎస్పీ ఎన్.వేణుగోపాల్ రెడ్డి, జహీరాబాద్ పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో జహీరాబాద్ పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశాల విద్యార్థులకు, వ్యాపారాలలో, పెట్టుబడి మోసాలు %-% పార్ట్ టైం జాబ్ స్కామ్స్, ఐడెంటిటీ థెఫ్ట్ %-% అక్రమ క్రెడిట్ కార్డ్ వాడకం,లోన్ మోసాలు %-% నకిలీ లోన్ యాప్స్ %ు% ఆర్థిక ఉచ్చులు,ప్రకటన మోసాలు %-% ఆన్‌లైన్‌లో వస్తువులు / సేవలు అందకపోవడం,ఆన్‌లైన్ భద్రత చిట్కాలు %-% డిజిటల్ ప్రపంచంలో మీరే మీ రక్షకులు.. అనే అంశాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా డిఎస్పీ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సైబర్ నేరాలు అనేవి ఈ రోజుల్లో ప్రతి ఒక్కరు ఎదురుకుంటున్న సమస్య అని, సైబర్ నేరాల నుండి బయటపడాలంటే అవగాహన ముఖ్యం అన్నారు. అత్యాశకు పోయి సైబర్ నేరగాళ్లు పన్నిన వలలో పడవద్దన్నారు. సైబర్ నేరాలకు గురిఅవుతున్న వారిలో విద్యావంతులే అధికం అని, మల్టీ లెవెల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, వంటి ఆన్లైన్ మోసాల పట్ల అవగాహ కలిగి ఉండాలని, మొదట డబ్బులు వస్తున్నట్లు ఆశ చూపించి, ఆతర్వాత ఆన్లైన్ మోసాలకు పాల్పడతారని గుర్తించాలన్నారు. ఏ పోలీసు అధికారి ఎంక్వైరీ పేరుతో నేరుగా వాట్స్ ఆప్ వీడియో కాల్స్ చేయరాని, డిజిటల్ అరెస్ట్ అని కాల్స్ వస్తే నమ్మరాదని అన్నారు. అనుమానిత ఫోన్ నెంబర్ల నుండి కాల్స్ వస్తే సంబంధిత పోలీసు స్టేషన్ లో సమాచారం అందించాలని లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ నందు రిపోర్ట్ చేయాలని సూచించారు. అమాయక ప్రజల బాలహీనతే, సైబర్ నేరాగాళ్ల బలంగా వివిధ రకాల సైబర్ మోసాలకు పాల్పడుతున్నారన్నారు. ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్సీ అందుబాటులోకి వచ్చిన ఈ రోజుల్లో టెక్నాలజీని వాడుకొని మరిన్ని సైబర్ మోసాలు చేయడానికి అవకాశం ఉందని, సైబర్ నేరాల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి, అప్రమత్తంగా ఉన్నప్పుడే సైబర్ నేరాల నుండి బయటపడవచ్చని అన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురి అయినట్లైతే వెంటనే (గోల్డెన్ అవర్)/48 గంటలలోపు 1930 కు కాల్ చేసి గాని, యన్.సి.ఆర్.బి.పోర్టల్ నందు కాంప్లయింట్ నమోదు చేయాలని సూచించారు.సైబర్ జాగ్రుకత దివాస్ కార్యక్రమంలో ఆచార్య డిగ్రీ కళాశాల నుండి సుమారు 600 మంది విద్యార్థులు పాల్గొనగా, విద్యార్థిని, విద్యార్థులకు క్విజ్ మరియు రాత పరీక్ష నిర్వహించి, విజేతలుగా నిలిచిన కె. వెంకటేశ్, ఎం. నాగేశ్వరి మరియు నవ్యశ్రీ లకు ప్రశంసా పత్రాలు మరియు శీల్డులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ టౌన్ ఎస్ఐ వినయ్ కుమార్, చిరాగపల్లి ఎస్ఐ రాజేందర్ రెడ్డి, ఆచార్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హరికుమార్, డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. హాజరయ్యారు.

# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం ఆగస్టు 11న మోప్ అప్ డే ఆగస్టు 18

**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 6:**పిల్లల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా, రాష్ట్రవ్యాప్తంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని ఆగస్టు 11, 2025 న నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఏవైనా కారణాలతో మందు తీసుకోలేకపోయిన పిల్లల కోసం మోప్ అప్ దేను ఆగస్టు 18, 2025 న నిర్వహించనున్నారు.

ఇప్పటికే ఫిబ్రవరి 2025న జరగాల్సిన ఈ కార్యక్రమాన్ని, అనివార్య కారణాల వల్ల వాయిదా వేసి, తాజాగా ఆగస్టులో నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

ఈ సందర్భంగా మెడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డా. సి ఉమా గౌరీ మాట్లాడుతూ,"పిల్లల ఆరోగ్యంగా ఎదుగుదల కోసం నులిపురుగుల నివారణ అత్యంత అవసరం. ఇవి పోషకాహార లోపానికి, బలహీనతకు, చదువుపై దుష్ఫలితాలకు కారణమవుతాయి. అందుకే ప్రతి తల్లి%-%తండ్రి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలి మరియు

ఈ కార్యక్రమంలో:

1%-%5 సంవత్సరాల పిల్లలకు: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా

6%-%19 సంవత్సరాల పిల్లలకు: ప్రాథమిక, ప్రాథమికోన్నత, హైస్కూల్లు మరియు జూనియర్ కాలేజీల ద్వారా నులిపురుగుల నివారణ మందులు ఇవ్వనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, ఇతర లైన్ డిపార్ట్‌మెంట్స్‌తో సమన్వయంగా, మండల స్థాయి శిక్షణలు, హెల్త్ సెంటర్ స్థాయి ప్రణాళికలు రూపొందించామని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. వీ. కౌశిక్ మాట్లాడుతూ,

"ప్రతి బడిలో, ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో అవసరమైన మందులు, శిక్షణ పొందిన సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. పిల్లలు ఈ మందులను తప్పకుండా తీసుకోవాలి. అందరికీ నులిపురుగుల నివారణ మందులు అందించే లక్ష్యంతో మాపు అప్డేను కూడా ఏర్పాటు చేస్తున్నాం" అని తెలిపారు.ఈ సందర్భంగా ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ తో వర్చ్యువల్ సమావేశానికి అన్ని లైన్ శాఖల ు విద్యా శాఖ, బీసీ/ఎస్సీ/ఎస్టీ/ మైనారిటీల హాస్టల్ వెల్ఫేర్ అధికారులు పాల్గొన్నారు. ఈ వర్చువల్ సమావేశం డీఎంహెచ్ఓ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యాలయం నుండి పాల్గొన్నారు.

## జంతర్ మంతర్ మంత్రి కొండా సురేఖ పాయింట్స్ కవిత ధర్నా చేయడం పెద్ద జోక్



బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మహిళలకు మంత్రి పదవి ఇవ్వలేదు అప్పుడు ఎందుకు మాట్లాడటం లేదు

ఉనికి కోసం కొన్ని రోజులు బతుకమ్మ,జాగృతి అని ఇప్పుడు బిసి ఉద్యమం అంటుంది కవిత

కవిత మాటలు దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు ఉన్నాయి

రాహుల్ గాంధీ హామీ ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ 42% రిజర్వేషన్ ఇవ్వాలి అని కులగణన చేయడం జరిగింది

బిల్లు అసెంబ్లీలో ప్రవేశ పెట్టినపుడు బిజెపి ఎమ్మెల్యేలు మద్దతు తెలిపారు

బీసీ రిజర్వేషన్ల పై కేంద్రం నుంచి 3 నెలలుగా ఎలాంటి స్పందన లేదు

ప్రధాని మోడీ బిసి అని చెప్పుకుంటాడు బిసి ల బిల్లుపై మాట్లాడరు

రాహుల్ గాంధీ పోరాటం వల్లే జనగణన లో కులగణన జరుగుతుంది

అన్ని రాష్ట్రాల్లో కుల గణన చేయాలి అని డిమాండ్ వస్తోంది

42% బిల్లు ఆమోదం తెలిపే వరకు పోరాటం చేద్దాం

బండి సంజయ్ బిసి బిడ్డ అంటాడు ఎందుకు బిల్లు గురించి మాట్లాడటం లేదు

ఆర్ కృష్ణయ్య ఎంపీ పదవి రాగానే గొంతు మూగపోయింది

## గాలి వానకు రోడ్డుకు అడ్డంగా విరిగిపడ్డ చెట్టు



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి (ఆగస్టు 6 ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** ఈరోజు సాయంత్రం కురిసిన భారీ వర్షానికి విపరీతమైన గాలికి అందోల్ నియోజకవర్గం లోని పుల్కల్ మండల పరిధిలో గల, ముదిమాణిక్యం గ్రామం నుండి ముదిమాణిక్యం తండా మీదుగా పుల్కల్ కు వెళ్లే రహదారిపైన తాండ ముదిమాణిక్యం శివారు రోడ్డుమధ్యలోరహదారికి,అడ్డంగా పెద్ద చెట్టు విరిగి పడడంతో ఆటో వాళ్లు ద్విచక్ర వాహనదారులు పుల్కల్ వెళ్లడానికి చాలా ఇబ్బందులు పడ్డారు, కనీసం బైకు కూడా వెళ్ళలేని పరిస్థితి,అందుకని వాహనదారు, ఈ రహదారి క్లియర్ చేసే వరకు పుల్కల్ వెళ్లేవారు ,ముదిమాణిక్యం (వయా) బసవపూర్ నుండి వెళ్లగలరని ప్రజలకు వాహనదారులకు తెలియజేయడమైనది,

# మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కామెంట్స్

రాహుల్ గాంధీ గారు ఇచ్చిన మాట ప్రకారం దేశానికే ఆదర్శంగా తెలంగాణలో కులగణన చేశాం..

బీసీలు వెనకబడ్డ వారు కాదు..వెనక్కి నెట్టివేయబడ్డ వారు

జితనీ ఆబాదీ.. ఉతనీ హిస్సెదారీ..

ఎవరంతో..వారికంతా రావాల్సిందే..

బీసీలకు 42%రిజర్వేషన్లు హక్కుగా వారికి దక్కాల్సిందే

క్యాబినెట్ లో నిర్ణయం తీసుకొని..అసెంబ్లీలో ఆమోదం తెలిపి గవర్నర్ వద్దకు పంపాం..

బీజేపీ గల్లీలో ఒక మాట,ఢిల్లీలో ఒక మాట మాట్లాడుతున్నారు.

అగ్రవర్ణ ముఖ్యమంత్రి,మంత్రులం మీతో పాటు ఇక్కడ ఉన్నామంటే బీసీలకు న్యాయం చేయడం కోసమే..

ఖచ్చితంగా బీసీల న్యాయమైన డిమాండ్ నెరవేర్చేందుకు మేమెప్పుడూ మద్దతుగానే ఉం

# డిల్లీ జంతర్ మంతర్ వద్ద విజయ శాంతి ఎమ్మెల్సీ.



బిసి రిజర్వేషన్లు అడిగితే మమ్మల్ని డిల్లీ నడి రోడ్డు మీద నిలబెట్టింది బీజేపీ.

బిసి రిజర్వేషన్ల ఇచ్చే వరకు మేము వదలము..

ఇయ్యాల దేశం ఇంత అభివృద్ధి లో ముందు ఉందని అంటే కారణం ఎస్సీ ఎస్టీ బిసి లే..

బిసి బిల్లులో న్యాయ పరమైన చిక్కులు ఉంటే %వషం% బిల్లు ఎలా అమలు అయ్యింది..

బిసి లు తయారు చేసిన కుర్చీ లో మీరు కూర్చున్నారు..

కానీ మీరు బిసి లకు మాత్రం న్యాయం చేయడం లేదు.

42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుంది

# రవివర్మ చిత్రాలకు ప్రేరణ అంజనీబాయి

“రవివర్మకే అందని ఒకే ఒక అందానివో”, “రవి చూడని పాడని నవ్య నాదానివో” అంటూ ‘రావణుడే రాముడైతే’ చిత్రం (1980) కోసం, వేటూరి సుందర రామమూర్తి కలం నుండి జాలువారి, బాలు – జానకి గళాల నుండి అలవోకగా, సుమధురంగా గానం చేయబడిన పాట, సంగీత ప్రియులకు సుపరిచితమే. చిత్రకళకు ప్రపంచ వ్యాప్త గుర్తింపు తెచ్చిన చిత్రకారుడు రాజా రవివర్మ. హైందవ సంస్కృతిలో అంతర్భాగమైన రామాయణ, మహాభారత ఆది పురాణాలలో ఘట్టాలను, చిత్రాలుగా మలిచి, గుర్తింపు పొందారు రాజా రవివర్మ. ఆయన తన చిత్రాలను, దక్షిణ భారత స్త్రీల లాగా ఊహించి, అందంగా చిత్రించే వాడు. ముఖ్యంగా మహా భారతంలోని నల దమయంతుల, శకుంతల దుష్యంతుల కథలలోని ఘట్టాలను, చిత్రాలుగా చిత్రించి ఎంతో పేరు సంపాదించారు. భారతీయుల ఊహలలో, తమ పురాణాలలో ఉన్న పాత్రలు రవివర్మ రూప కల్పన చేసిన చిత్రాల్లాగా మారిపోయాయి అంటే అతిశయోక్తి లేదు. రవివర్మ చిత్రాలకు ప్రపంచ వ్యాప్తంగా అభిమానులున్నారు. మరి ఆయన చిత్రాల్లో కనిపించే ముగ్ధమనోహర సౌందర్యవతి నిజంగానే ఈ భూమి మీద ఉందా లేదా ఊహా సుందరియా అన్న అనుమానం చాలామందికి వస్తుంది. అయితే అంజనీ బాయి మాల్పెకర్ రవివర్మ చిత్రాలకు నమూన అని అంటారు. సంగీత కళాకారిణిగానే ఎక్కువ మందికి తెలిసిన ఆమె... రవివర్మ కుంచెతో ప్రాణం పోసుకున్న లేడీ ఇన్ ది మూన్లైట్”, “లేడీ ప్లేయింగ్ స్వర్బాట్”, “మోహిని” ,”ది హార్ట్‌బ్రోకెన్” తదితర చిత్రాలకు ప్రేరణ అని అతి తక్కువ మందికి తెలుసు. పండిత్ అంజనీబాయి మాల్పెకర్ (22 ఏప్రిల్ 1883 – 7 ఆగస్టు 1974) ప్రముఖ భారతీయ సంప్రదాయ సంగీత గాత్ర కళాకారిణి. హిందూస్థానీ సంగీతంలో భెండి బజార్ గరానా శైలిలో ఆమె ఎన్నో ప్రదర్శనలు ఇచ్చారు. ఆమె ప్రముఖ సంగీత విధ్యాంసుడు ఉస్తాద్ నజీర్ ఖాన్ శిష్యురాలు. గోవాలోని మాల్పేలో 22 ఏప్రిల్ 1883లో కొంకణి భాష మాట్లాడే గోవా సంగీత కారుల కుటుంబంలో అంజనీ జన్మించారు. ఆమె తాత గుజాబాయి, తల్లి నబుబాయిలు సంగీత ప్రపంచంలో చాలా ప్రసిద్ధి చెందిన వారు. తన 8వ ఏట ఉస్తాద్ నజీర్ ఖాన్ వద్ద భెండి బజార్ గరానా శైలిలో సంగీత శిక్షణ తీసుకున్నారు. గురువుతో పాటు ఎన్నో ప్రదర్శనలు ఇచ్చారు. సంగీత నాటక అకాడమీ ఫెలోషిప్ అందుకున్న మొదటి మహిళగా ఆమె పేరు నమోదు చేసుకున్నారు. ఎనిమిదేండ్ల పాటు కఠోన సంగీత సాధన చేసిన ఆమె 1899లో తన 16వ ఏట ముంబైలో మొదటిసారి కచేరి చేశారు. ఆ సమయంలో మహిళలు ప్రదర్శనలు ఇచ్చేవారు కాదు. కానీ అంజనీ మాత్రం తన కచేరీల ద్వారా ఎంతో గౌరవం పొందారు. 1920 వరకు ఆమె సంగీత కెరీర్ చాలా బాగా సాగింది. అయితే ఆమె గురువు చనిపోవడంతో ప్రజా ప్రదర్శనలకు దూరమైనారు. అందమైన ఆమె రూపం కూడా ప్రదర్శనలకు దూరం కావడానికి ఒక కారణం. కచేరిలో కొందరు ప్రేక్షకుల నుంచి వచ్చే వేధింపులు ఆమెను బాధించేవి. దాంతో ఆమె కచేరిలు ఆపేసి 1923 నుంచి పూర్తిగా సంగీత శిక్షణకే సమయం కేటాయించేవారు. ఆమె వద్ద సంగీతం నేర్చుకున్న కుమార్ గాంధర్వ, కిషోర్ అమోంకర్ ప్రసిద్ధ సంగీత కళాకారుడిగా పేరు తెచ్చుకున్నారు. అద్భుతమైన గాత్రంతో పాటు అపూర్వమైన అందం ఆమె సొంతం. ప్రముఖ చిత్రకారుడు ఎం.వి. ధురంధర్ ఆమె చిత్రాన్ని గీసినప్పుడు రవివర్మ చూసి అబ్బురపడ్డారట. తమ చిత్రాల ర్పూప కల్పనకు ఆమెను ప్రేరణగా తీసుకున్నారు. “లేడీ ఇన్ ది మూన్లైట్”, “లేడీ ప్లేయింగ్ స్వర్బాట్”, “మోహిని”, “ది హార్ట్‌బ్రోకెన్” తదితర చిత్రాలకు అంజనీ ప్రేరణగా నిలిచారు. 1958లో, కేంద్ర సంగీత నాటక అకాడమీ వారు ఇచ్చే సంగీత నాటక అకాడమీ ఫెలోషిప్ అందుకొన్న మొట్ట మొదటి మహిళగా నిలిచింది అంజనీబాయి.

# అమరావతిలో పెరిగిన రియల్ ఎస్టేట్

విజయవాడ, ఆగస్టు 6, అమరావతి రాజధానినిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. చాలా రకాల ప్రాజెక్టుల పనులు ప్రారంభం అయ్యాయి. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు సైతం తమకు కేటాయించిన స్థలాల్లో నిర్మాణాలు ప్రారంభించేందుకు సిద్ధపడుతున్నాయి. మరోవైపు ప్రైవేటు కంపెనీలు సైతం తమ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నాయి. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వం సైతం పార్లమెంటులో చట్టం చేసేందుకు సిద్ధపడుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో అమరావతి రాజధానికి గతంలో ఎదురైన పరిణామాలు? భవిష్యత్తులో ఎదురు కాబోవని అంతా భావిస్తున్నారు. ఇటువంటి తరుణంలో అమరావతి రాజధాని లో రియల్ ఎస్టేట్ రంగం పుంజుకోవడం విశేషం. పెద్ద ఎత్తున రియల్ ఎస్టేట్ వ్యాపారులు అమరావతి వైపు వస్తున్నారు. ముఖ్యంగా గుంటూరు తో పాటు కృష్ణా జిల్లాలో రియల్ ఎస్టేట్ రంగం ఊపందుకుంది. 2014లో అధికారంలోకి వచ్చింది తెలుగుదేశం పార్టీఅందరి అభిప్రాయంతో అమరావతిని రాజధానిగా ఎంపిక చేసింది. దీంతో అమరావతి రాజధాని ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు భారీగానే సాగాయి. పెద్ద ఎత్తున వెంచర్లు కూడా పడ్డాయి. అంతేకాదు హైదరాబాద్ సహా ఇతర ప్రాంతాల నుంచి కూడా అనేకమంది వచ్చి ఇక్కడ భూములు కొనుగోలు చేయడం ప్రారంభించారు. వెంచర్లలో ప్లాట్లను కూడా కొనుగోలు చేశారు. దీంతో అప్పట్లో రియల్ ఎస్టేట్ భారీ స్థాయిలో ముందుకు సాగింది. పొరుగు రాష్ట్రాలకు ధీటుగా ముందుకు సాగింది. కానీ 2019లో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత సీన్ మారింది. మూడు రాజధానుల అంశం తెరపైకి రావడంతో ఇక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారం ప్రశ్నార్థకంగా మారింది. కనీస కార్యకలాపాలు నిలిచిపోవడంతో అమరావతి అటవీ ప్రాంతంగా మారిపోయింది. రియల్ ఎస్టేట్ రంగం అమాంతం పడిపోయింది. ఆ రంగంలో పెట్టుబడులు పెట్టినవారు తీవ్రంగా నష్టపోయారు. వాస్తవానికి జగన్ మోహన్ రెడ్డి సైతం అమరావతి రాజధానిని కొనసాగిస్తారని అంతా భావించారు. కానీ ఆయన అనూహ్యంగా చంద్రబాబును దృష్టిలో పెట్టుకుని మూడు రాజధానులు అంశాన్ని తెరపైకి తెచ్చారు. 2020లో మూడు రాజధానుల ప్రతిపాదన చేయడంతో ఒక్కసారిగా అమరావతిలో రియల్ ఎస్టేట్ పడిపోయింది. ఆ తరువాత వ్యాపార వర్గాలు హైదరాబాదును ఎంచుకోవడంతో అక్కడి ప్రభుత్వం వ్యాపారులను స్వాగతించింది. అప్పట్లోనే ఏపీలో జగన్ ఉంటే తమ వ్యాపారాలు బాగుంటాయని తెలంగాణ పాలకులు వ్యాఖ్యానించే పరిస్థితి వచ్చింది. గత ఐదు సంవత్సరాల్లో అమరావతిలో ఒక్క ఇటుక కూడా వెయ్యలేదు. దీంతో దాదాపు 50 వేల ఎకరాల భూములు అడవిలా మారిపోయాయి. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే అక్కడ జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టింది. వాస్తవానికి టీడీపీ కూటమి వచ్చిన వెంటనే రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందుతుందని అంతా భావించారు. అయితే హైదరాబాదులో రియల్ ఎస్టేట్ రంగం విస్తృతికి అక్కడి ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టింది. దీంతో తొలి ఏడాదిలో అమరావతి వైపు రియల్ ఎస్టేట్ వ్యాపారులు చూడలేదు. దీనిని గుర్తించిన సీఎం చంద్రబాబు అమరావతిని విస్తరించి ప్రయత్నాలను చేసి చూపించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులను ఆకర్షించే ప్రయత్నం చేశారు. ప్రస్తుతం అమరావతిలో ఎక్కడ చూసినా రియల్ ఎస్టేట్ వ్యాపారులు, వెంచర్లు భారీ ఎత్తున కనిపిస్తున్నాయి. వందలాది, వాహనాలు యంత్రాలు, కార్మికులు, ఉద్యోగులతో కళకళలాడుతూ కనిపిస్తోంది. ప్రస్తుతం తుళ్లూరు, వెంకటాయపాలెం, మంగళగిరి ప్రాంతాల పరిధిలో రోజుకు కనీసం 20 నుంచి 30 రియల్ ఎస్టేట్ వ్యాపారానికి సంబంధించిన లావాదేవీలు జరుగుతున్నట్లు అధికారిక వర్గాలు చెబుతున్నాయి.

మొత్తానికైతే అమరావతిలో రియల్ ఎస్టేట్ రంగం ఊపందుకోవడం విశేషం.

# పవర్ బ్రోకర్ గా వెంకటేష్ నాయుడు

తిరుపతి, ఆగస్టు 6,వెంకటేష్ నాయుడు మామూలోడు కాదు. అన్ని పార్టీలు, సినిమా వాళ్లతో అతనికి సంబంధాలున్నాయని ఫొటోలు వెల్లడిస్తున్నాయి. అతను ఒక పవర్ బ్రోకర్ గా చెబుతున్నారు. వెంకటేష్ నాయుడు ఇప్పుడు ఏపీ పొలిటికల్ సర్కిల్స్‌లో పెద్ద దుమారం రేపుతున్నాడు. రెండు రోజులుగా ఇతని చుట్టూనే రాజకీయం నడుస్తోంది. అటు వైసీపీకి ఇటు టీడీపీ మధ్య మాటల యుద్ధానికి కేంద్ర బిందువు అయ్యాడు.చెవిరెడ్డి అనుచరుడిగా ప్రచారం జరుగుతోన్న ఈ వెంకటేష్‌నాయుడు, రెండు రోజుల క్రితం నోట్ల కట్టలను లెక్కిస్తున్న వీడియో వైరల్ అయింది. దాదాపు 35 కోట్ల రూపాయల నగదు ను లెక్కించే వీడియో బయటపడటంతో ఎవరీ వెంకటేశ్ నాయుడు అన్న చర్చ జరుగుతుంది. వెంకటేశ్ నాయుడు చిత్తూరు జిల్లాకు చెందిన వ్యక్తి. అతను ప్రయివేటు ఫ్లైట్ లలో తిరుగుతూ పారిశ్రామికవేత్తలకు కావాల్సిన పనులు చేయించిపెడుతుంటాడు. ఎవరు అధికారంలో ఉంటే వారితో ఫొటోలు దిగడంతో పాటు వారిని మంచి చేసుకోవడం వెంకటేష్ నాయుడు కు వెన్నతో పెట్టిన విద్య. అయితే వెంకటేష్ నాయుడు లెక్కిస్తున్న 35 కోట్ల రూపాయల క్యాష్ ఎవరికి చెందిందన్న దానిపై లోతుగా సిట్ అధికారులు విచారిస్తున్నారు. లిక్కర్ కేసులో అరెస్టయిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి అనుచరుడుగా ఉన్నారు. రెండు వేల నోట్లు ఉండటంతో... కానీ ఈ నోట్ల కట్టల్లో రెండు వేల రూపాయల నగదు కూడా ఉండటంతో ఇది ఎప్పుడు తీసిన వీడియో అన్న దానిపై చర్చ జరుగుతుంది. రెండు వేల కోట్ల రూపాయల నోట్ల రద్దయిన తర్వాత తీసిన ఫొటోనా? అంతకు ముందు తీసిన ఫొటానా? అని అనుమానిస్తున్నారు. ఎన్నికలకు ముందు నందిగామలో పట్టుబడిన క్యాష్ కూడా వెంకటేష్ నాయుడు నిందితుడిగా ఉన్నారు. అయితే ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ కు సంబంధించిన నగదా? లేక మరైదనా క్యాషా? అన్న కోణంలో సిట్ అధికారులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. అన్ని రాజకీయ పార్టీల నేతలు, సెలబ్రిటీలతో సత్సంబంధాలు పెంచుకుంటూ నగదును మళ్లించడంలో వెంకటేష్ నాయుడు దిట్టగా పేరుపొందారంటున్నారు. ఎవరు అధికారంలో ఉంటే...? 2019లో వైసీపీ అధికారంలోకి రాగానే వైసీపీ నేతలకు వెంకటేష్ నాయుడు చేరువయ్యాడు. వారికి అనుకూలంగా పనిచేశాడంటున్నారు. తర్వాత 2024లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ అధికారం కోల్పోయిన వెంటనే టీడీపీ నేతలతో కూడా కలసి తిరగడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. వారితో కూడా దిగిన ఫొటోలు ఇప్పుడు వైసీపీ సోషల్ మీడియాలో పెడుతున్నారు.లిక్కర్ డబ్బులను దాచడం, తరలించడంలో వెంకటేష్ నాయుడు కీలకపాత్ర పోషించారనీ, చెవిరెడ్డి సహా వైసీపీలో కీలక నేతలతో ఆయనకు సంబంధాలు ఉన్నాయనీ టీడీపీ విమర్శలు చేస్తోంది. అయితే టీడీపీ విమర్శలకి వైసీపీ రివర్స్ ఎటాక్ స్టార్ట్ చేసింది.కేవలం వైసీపీ నేతలతోనే కాదు, టీడీపీ సహా పలు పార్టీల కీలక నేతలతో ఈ వెంకటేష్ నాయుడు ఫోటో దిగాడు. కేంద్ర మంత్రులు, టీడీపీ నాయకులు, బీఆర్ఎస్ కీలక నేతలతో పాటు జగన్‌తోనూ ఫోటోలు దిగారాయన. ఈ ఫోటోలను విడుదల చేసి.. టీడీపీకి కౌంటర్ ఇస్తోంది వైసీపీ.వెంకటేష్ నాయుడు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ అందరితోనూ సన్నిహితంగా ఉంటారని వైసీపీ చెప్తోంది. అతని వ్యాపారానికి సంబంధించిన డబ్బును.. లిక్కర్ డబ్బు అంటూ ప్రచారం చేస్తున్నారని వైసీపీ ఆరోపిస్తోంది. అది లిక్కర్ డబ్బు అయితే, ఎన్నికల్లో పంచింది అయితే, 2 వేల రూపాయల నోట్లు ఎందుకు ఉంటాయని వైసీపీ ప్రశ్నిస్తోంది. అయితే.. వెంకటేష్‌నాయుడికి వైసీపీతోనే లింకులు ఉన్నాయని అధికార కూటమి వాదిస్తోంది.దీంతో అసలు లిక్కర్ వివాదం కాస్తా పక్కకు వెళ్లి.. వెంకటేష్ నాయుడు ఎవరి అనుచరుడు అనే చర్చ నడుస్తోంది. మీవాడు అంటే మీ వాడు అంటూ వైసీపీ టీడీపీ విమర్శలు చేసుకుంటుంటే ఎవరి వాడో త్వరలో కోర్టులో తెలుస్తుందని అంటోంది సిట్.అయితే ఇతను ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ నేతలతో సంబంధాలు ఏర్పాటు చేసుకుని పనులు చేయించుకుంటూ, చేసి పెడుతూ వారికి లబ్ది చేకూరుస్తుంటాడన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. వెంకటేష్ నాయుడు ను విచారిస్తే తప్ప పూర్తి విషయాలు వెలుగుచూసే అవకాశాలు లేవంటున్నారు. అయితే ఇతని బ్యాక్ గ్రౌండ్ చూసి పోలీసు అధికారులే బిత్తరపోతున్నారు. రాజకీయ నేతలతో ఉన్న సంబంధాలపై ఆరా తీస్తున్నారు. మొత్తం మీద భారీ నగదుతో ఉన్న వెంకటేష్ నాయుడు

# గేమ్ ఛేంజర్ గా సూపర్ సిక్స్

విజయవాడ, ఆగస్టు 6, ఆయన అభివృద్ధి జపమే చేస్తారు. సంక్షేమాన్ని బ్యాలెన్స్ చేయలేరు. సాధ్యం కాని హామీలిచ్చారు. బాబు షూరిటీ..మోసం గ్యారెంటీ అంటూ గగ్గోలు పెట్టింది అపోజిషన్. కానీ ఫస్ట్ టైమ్ టీడీపీ హిస్టరీలోనే కాదు..సీఎంగా చంద్రబాబు ట్రాక్ రికార్డులోనూ..ఈసారి సంక్షేమానికి టాప్ ప్రయారిటీ ఇస్తున్నారు. పలానా స్కీమ్ అమలు అంత ఈజీ కాదు. ఏం చేసినా ఇంప్లిమెంట్ చేయలేరన్న భావించిన పథకాలను కూడా ఒక్కొక్కటి ఇచ్చుకుంటూ పోతున్నారు చంద్రబాబు. చంద్రబాబు అంటే ఓన్లీ డెవలప్‌మెంట్ మాత్రమేనని ఉండే ట్యాగ్‌లైన్‌ను మార్చేస్తున్నారు. ఆడా ఉంటా..ఈడా ఉంటా అన్నట్లుగా ఇటు అభివృద్ధి..అటు సంక్షేమం రెండూ చేస్తా అంటున్నారు. రెండింటిని బ్యాలెన్స్ చేస్తానని చేతలతో ప్రూవ్ చేస్తున్నారు సీఎం చంద్రబాబు. అపోజిషన్ విమర్శలకు అమలుతోనే సమాధానం చెబుతూ వస్తున్నారు.అస్సలు అమలు చేయలేరు. సాధ్యం కాదు. ఖజానా ఖాళీగా ఉంది. ఈ స్కీమ్ అమలు చేయాలంటే అన్ని కోట్లు కావాలి. ఆ స్కీమ్ ఇంప్లిమెంట్ చేయాలంటే ప్రభుత్వ ఆస్తులు అమ్మినా సరిపోవు అంటూ..ఎక్కడా లేని లెక్కలన్నీ వేసింది అపోజిషన్. పైగా బాబు అంటే అభివృద్ధి పేరుతో కాలం వెళ్లదీస్తారు తప్ప..సంక్షేమం జోలికి వెళ్లరని..పేదోడికి సాయం చేయడం ఆయన డిక్షనరీలోనే లేదని గాయిగత్తర లేపింది వైసీపీ. కానీ తనకంటూ ఓ స్టైల్ ఉందని.. అసాధ్యాన్ని సుసాధ్యం చేయడమే తన స్పెషాలిటీ అంటూ సంక్షేమానికి టాప్ ప్రయారిటీ ఇస్తున్నారు సీఎం చంద్రబాబు.టీడీపీ హిస్టరీలోనే అతి పెద్ద సంక్షేమ పథకం తల్లికి వందనం స్కీమ్‌తో ప్రతి ఇంటికి చేరువైంది కూటమి సర్కార్. ఆ తర్వాత అమలు సాధ్యం కాదని..రైతులకు సాయం చేయలేరని నమ్ముకున్న వైసీపీకి మరోసారి షాక్ ఇచ్చారు సీఎం చంద్రబాబు. ఏకంగా అన్నదాత సుఖీభవ స్కీమ్‌ను ఇంప్లిమెంట్ చేసి రైతు రాజ్యంగా చెప్పుకుంటున్నారు. అధికారంలో వచ్చిన తొలినాళ్లలోనే పెన్షన్‌ను 4వేలకు పెంచి ప్రతీ నెల ఫస్ట్‌నే ఇస్తున్నారు.ఈ మూడు స్కీమ్స్ విషయంలో అపోజిషన్‌తో పాటు అందరి అంచనాలను చంద్రబాబు తలకిందులు చేశారనే చెప్పాలి. వృద్ధులు, వికలాంగులకు పెన్షన్లు ఇచ్చి పేదలకు దగ్గరైంది కూటమి సర్కార్. ఇక తల్లికి వందనమే తమ ఆయుధమకున్న వైసీపీకి..ఆ స్కీమ్ ఇంప్లిమెంట్‌తో తన థర్టీ ఇయర్స్ ఎక్స్‌పీరియన్స్ ఏంటో చూపించారు చంద్రబాబు. నీకు పదిహేను..నీకు పదిహేను..నీకు పదిహేను..అంటూ వైసీపీ అధినేతతో సహా ఆ పార్టీ నేతలు చేసిన విమర్శలకు ఆన్సర్ ఇచ్చేసింది కూటమి సర్కార్. ట్రోలింగ్స్‌కు, అపోజిషన్ అటాక్‌కు అసలు సిసలు సమాధానం స్కీమ్ అమలుతోనే ఇచ్చినట్లు అయింది.అయితే సంక్షేమ పథకాలను చంద్రబాబు అమలు చేయరు, ఆయనకు ఆ ట్రాక్ రికార్డు అన్నది లేదంటూ విపక్ష వైసీపీ పదే పదే చేసిన విమర్శలకు సరైన బదులునే చంద్రబాబు ఇచ్చారని అంటున్నారు. దేశంలోనే ఎక్కడా ఎవరూ చేయని విధంగా ఆ మాటకు వస్తే టీడీపీ చరిత్రనే తిరగరాసేలా పెద్ద పెద్ద స్కీమ్‌లను ఇంప్లిమెంట్ చేసి చూపిస్తున్నారని అంటున్నారుమామూలుగా అయితే అధికార పక్షం హామీలు అమలు చేయకపోతేనే అపోజిషన్‌కు అస్త్రంగా మారే అవకాశం ఉంటుంది. అలా చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా తమకు ఈజీగా దొరికిపోతారనుకున్న వైసీపీకి ఒక్కో స్కీమ్ ఇంప్లిమెంట్‌తో ఝలక్ ఇస్తున్నారు చంద్రబాబు. అభివృద్ధికే బాబు అంబాసిడర్ అని అనుకునే వారికి సంక్షేమానికి కూడా తాను అసలైన చిరునామా అని అనిపించుకుంటున్నారన్న చర్చ జరుగుతోంది.ప్రతిపక్షానికి ఎజెండా లేకుండా.. అస్త్రాలన్నింటినీ లాగేసుకుంటున్నారు చంద్రబాబు. దీంతో వైసీపీ కూడా రూట్ మార్చిందంటున్న చర్చ జరుగుతోంది. ప్రభుత్వం పథకాలు ఇవ్వడం లేదన్న విమర్శల కంటే..తమ నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారని..రాజకీయంగా వేధిస్తున్నారని..రాష్ట్రంలో శాంతిభద్రతలు లేకుండా పోయాయని వైసీపీ కొత్త రాగం అందుకుందన్న టాక్ వినిపిస్తోంది.తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ స్కీమ్‌ల అమలుతో కూటమి సర్కార్‌పై పాజిటివ్ టాక్ పెరుగుతుందనే చెప్పొచ్చు. అసలు ఇవ్వరన్న ప్రచారం నుంచి ఇస్తారన్న ప్రచారం దాకా..ఇచ్చేవరకు తీసుకొచ్చిన పథకాలు..ప్రతీ ఇంటికి చేరుతున్నాయంటున్నారు. దీంతో వైసీపీ మరో దారిలో కూటమిని పబ్లిక్‌లో నెగెటివ్ చేసే స్కెచ్ వేసిందన్న టాక్ నడుస్తోంది.అయితే చంద్రబాబు మాత్రం సంక్షేమానికి ఇస్తున్న ప్రయారిటీ చూస్తుంటే..ఇదో పెద్ద ప్లానే వేశారన్న చర్చ అయితే నడుస్తోంది. స్కీమ్‌ల విషయంలో జనం నుంచి వ్యతిరేకత రాకముందే ఓ పథకాన్ని అమలు చేసుకుంటూ పోతున్నారు. ఇక చంద్రబాబుకు ఆల్రెడీ అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ అన్న పేరు ఉండే ఉంది. అటు అభివృద్ధి, అటు సంక్షేమం రెండూ బ్యాలెన్స్ చేస్తుండటంతో..ఇప్పుడున్న పరిస్థితుల్లో కూటమి హవాకు ఢోకా ఉండకపోవచ్చన్న టాక్ వినిపిస్తోంది. అయితే వైసీపీ మాత్రం స్కీమ్‌ల ఇంప్లిమెంట్‌లో లూప్‌హోల్స్ వెతికే పనిలో పడింది

# ఆగస్టు 19నుంచి పీ4

తిరుపతి, ఆగస్టు 6, ఏపీ ప్రభుత్వం మరో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుడుతోంది. ఆగస్ట్ 19 నుంచి ఏపీలో పీ-4 కార్యక్రమం అమలు కానుంది. ఈ విషయాన్ని సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. పీ-4 కార్యక్రమం కింద ఇప్పటికే మార్గదర్శులు, బంగారు కుటుంబాల ఎంపిక ప్రక్రియ జరుగుతోంది. ఇప్పటి వరకూ సుమారుగా లక్ష మంది మార్గదర్శులను, 9 లక్షల 37 వేల బంగారు కుటుంబాలను ఏపీ ప్రభుత్వం గుర్తించింది. అయితే మార్గదర్శుల ఎంపికలో బలవంతం లేదని చంద్రబాబు స్పష్టం చేశారు.ఆగస్ట్ 19 నుంచి ఆంధ్రప్రదేశ్‌లో కొత్త కార్యక్రమం అమల్లోకి రానుంది. ఆగస్ట్ 19 నుంచి పీ-4 కార్యక్రమం అమలు చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. పీ-4 కార్యక్రమం అమలుపై సీఎం నారా చంద్రబాబు నాయుడు మంగళవారం సమీక్ష నిర్వహించారు. సచివాలయం వేదికగా జరిగిన సమీక్షా సమావేశంలో సీఎంతో పాటుగా ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేదరిక నిర్మూలన కోసం ఏపీ ప్రభుత్వం చేపట్టిన పీ-4 కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని చంద్రబాబు అన్నారు. పీ4 కార్యక్రమం కింద బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలను కల్పించడమే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని వివరించారు. అలాగే మార్గదర్శుల ఎంపికలో వ్యతిరేకత రాకుండా చూడాలని చంద్రబాబు సూచించారు.మరోవైపు పీ-4 కార్యక్రమం కింద సంపన్న వర్గాలలోని తొలి 10 శాతం మంది.. అట్టడుగున ఉన్న 20 శాతం వర్గాలను దత్తత తీసుకుని వారి అభివృద్ధికి తోడ్పడటమే దీని ముఖ్య ఉద్దేశం. దత్తత తీసుకునే వారిని మార్గదర్శులు అని.. పేద కుటుంబాలను బంగారు కుటుంబాలుగా పేర్కొంటారు. అయితే మార్గదర్శుల ఎంపిక పూర్తిగా స్వచ్ఛందంగానే జరుగుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు. మార్గదర్శులుగా మారాలని ఎక్కడా ఎవరినీ బలవంతం చేయొద్దని అధికారులను ఆదేశించారు. మంచి పనులను అడ్డుకునేందుకు కొంతమంది ప్రయత్నిస్తారని.. ప్రజలలో వ్యతిరేకత తెచ్చేందుకు ప్రయత్నిస్తారని చంద్రబాబు చెప్పుకొచ్చారు. అప్పట్లో జన్మభూమి, శ్రమదానం చేపట్టిన సమయంలోనూ ఇలాంటి సమస్యలు ఎదుర్కొన్నట్లు చంద్రబాబు గుర్తు చేశారు.మరోవైపు బంగారు కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై చంద్రబాబు స్పష్టత ఇచ్చారు. బంగారు కుటుంబాలకు యథాతథంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి అందుతుందని.. అలాగే పీ-4 కార్యక్రమం కింద అదనపు సాయం అందిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 9,37,913 బంగారు కుటుంబాలను ఎంపిక చేసినట్లు చంద్రబాబు తెలిపారు.

# ఆగస్ట్ 25 నుంచి ఏపీలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

నెల్లూరు, ఆగస్టు 6, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ముఖ్య గమనిక.. ఏపీలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ ఆగస్ట్ 25వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. ఏపీ ప్రభుత్వం జారీ చేసే స్మార్ట్ రేషన్ కార్డు మీద రేషన్ కార్డు నంబరు, రేషన్ షాపు నంబరు.. వెనుక వైపున కుటుంబ సభ్యుల వివరాలు ముద్రిస్తారు. రేషన్ డీలర్ల దగ్గర ఉన్న ఈ-పోస్ యంత్రాల సహాయంతో స్మార్ట్ రేషన్ కార్డు మీద ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే.. ఆ కుటుంబానికి సంబంధించిన వివరాలు, రేషన్ సరుకుల వినియోగ వివరాలు తెలుస్తాయి. మరోవైపు రాష్ట్రంలోని కోటి 46 లక్షల కుటుంబాలకు ఆగస్ట్ 25 నుంచి ఆగస్ట్ 31 వరకూ స్మార్ట్ రేషన్ కార్డులు ఉచితంగా పంపిణీ చేయనున్నారు.ఈ విషయాన్ని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఇప్పటికే రేషన్ కార్డులు ఉన్నవారితో పాటుగా.. కొత్తగా బియ్యం కార్డులు పొందుతున్న వారికి కూడా స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నారు. ఆగస్ట్ 25వ తేదీ నుంచి ఏపీలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ జరగనుంది. స్మార్ట్ రేషన్ కార్డుల మీద ఎలాంటి రాజకీయ నేతల ఫోటోలు ఉండవని.. కేవలం కుటుంబసభ్యుల వివరాలు, కుటుంబ యజమాని ఫోటో మాత్రమే ఉంటాయని మంత్రి నాదెండ్ల మనోహర్ వివరించారు. ఇక స్మార్ట్ రేషన్ కార్డులు ఏటీఎం కార్డుల సైజులో ఉంటాయి. దీంతో ఎక్కడికైనా జేబులో పెట్టుకుని తీసుకెళ్లేందుకు వీలవుతుంది.ఏపీ ప్రభుత్వం జారీ చేసే స్మార్ట్ రేషన్ కార్డు మీద రేషన్ కార్డు నంబరు, రేషన్ షాపు నంబరు.. వెనుక వైపున కుటుంబ సభ్యుల వివరాలు ముద్రిస్తారు. రేషన్ డీలర్ల దగ్గర ఉన్న ఈ-పోస్ యంత్రాల సహాయంతో స్మార్ట్ రేషన్ కార్డు మీద ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే.. ఆ కుటుంబానికి సంబంధించిన వివరాలు, రేషన్ సరుకుల వినియోగ వివరాలు తెలుస్తాయి. మరోవైపు రాష్ట్రంలోని కోటి 46 లక్షల కుటుంబాలకు ఆగస్ట్ 25 నుంచి ఆగస్ట్ 31 వరకూ స్మార్ట్ రేషన్ కార్డులు ఉచితంగా పంపిణీ చేయనున్నారు.భారీగా సుంకాలు పెంచుతానని మరోసారి బెదిరింపులుమరోవైపు మే 7వ తేదీ నుంచి కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. అలాగే మార్పులు, చేర్పుల కోసం అవకాశం కల్పించారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని ప్రభుత్వం చెప్తోంది. ఇక కొత్త రేషన్ కార్డు దరఖాస్తు స్టేటస్ చెక్ చేసుకోవడానికి కూడా ప్రభుత్వం అవకాశం కల్పిస్తోంది. ఇందుకోసం ఏపీ సేవా పోర్టల్ అధికారిక వెబ్‌సైట్ ష్ట్రబిబిజూబ://లబలిబనీనిశ్రీతినివ.జీజూ.ఐనీల.తిని/ సందర్శించాలి. ఈ సైట్‌ను ఓపెన్ చేసి.. హోమ్ పేజీలో ఉన్న ఆ తర్వాత రేషన్ కార్డు దరఖాస్తు చేసిన సమయంలో ఇచ్చిన నంబర్‌ను నమోదు చేయాలి. ఆ తర్వాత కింద క్యాప్చాను నమోదు చేసి సెర్చ్ మీద క్లిక్ చేస్తే రేషన్ కార్డు స్టేటస్ కనిపిస్తుంది. రేషన్ కార్డు దరఖాస్తు ఏ దశలో ఉందనే వివరాలు తెలియటంతో పాటుగా.. పెండింగ్ ఉంటే.. ఎవరి వద్ద పెండింగ్‌లో ఉందో తెలుస్తుంది. అలాగే మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా కూడా రేషన్ కార్డు స్టేటస్ తనిఖీ చేసుకునే వీలుంది. హాయ్ అని నమోదు చేసి.. సివిల్ సప్లై సేవలను ఎంచుకుని అడిగిన వివరాలను నమోదు చేస్తే.. కొత్త రేషన్ కార్డు దరఖాస్తు స్థితి తెలుస్తుంది.ఈ సైట్‌ను ఓపెన్ చేసి.. హోమ్ పేజీలో ఉన్న ‘హవతీలతిఇవ ఖీవనబీవబబి నాబిజీబిబీబ అష్ట్రవఇని’ సెర్చ్ లింక్ మీద క్లిక్ చేయాలి.

# స్కిల్లింగ్ డ్రైవ్ లో 250కు పైగా కంపెనీలు

ఒంగోలు, ఆగస్టు 6, దేశంలోనే అతిపెద్ద రెన్యువబుల్ ఎనర్జీ స్కిల్లింగ్ డ్రైవ్ గా ఇది రికార్డులకెక్కబోతుండటం విశేషం. ఈ స్కిల్లింగ్ డ్రైవ్ లో 250కు పైగా కంపెనీలు భాగస్వామ్యం కాబోతున్నాయి. గ్రీన్ ఎనర్జీ.. శక్తి వనరుల విషయంలో ప్రపంచ వ్యాప్తంగా విప్లవాత్మక మార్పులు జరుగుతున్న రోజులివి. పునరుత్పాదక శక్తి వనరులపై ప్రపంచం ఆధారపడుతోంది. అదే సమయంలో గ్రీన్ ఎనర్జీ కూడా సరికొత్త ఒక విప్లవానికి నాంది పలుకుతోంది. ఈ గ్రీన్ ఎనర్జీ విషయంలో ఏపీ ముందు వరుసలో ఉండటం విశేషం. ఇందులో భాగంగానే తాజాగా స్కిల్లింగ్ డ్రైవ్ నిర్వహణకు ఏపీని ఎంపిక చేసుకున్నారు. సౌర, పవన శక్తికి నైపుణ్య హబ్ గా ఏపీ అనే నినాదంతో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్, స్వనీతి ఇనీషియేటివ్ సంస్థ సంయుక్త భాగస్వామ్యంతో ఈ డ్రైవ్ ను నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో హై-ఇంపాక్ట్ ప్యానెల్ డిస్కషన్స్ జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. సోలార్, విండ్ పవర్ పరిశ్రమలకు చెందిన దిగ్గజాలు, శిక్షణ సంస్థలు, ప్రభుత్వ ప్రతినిధులు ఇందులో పాల్గొంటారు. డిమాండ్ ఆధారిత, పరిశ్రమల అవసరాలకు తగ్గ వర్క్ ఫోర్స్ అభివృద్ధికి రోడ్‌మ్యాప్ ను వారు రూపొందిస్తారు. ప్రైవేట్ సెక్టార్ గ్రీన్ స్కిల్లింగ్ టాస్క్‌ఫోర్స్ ను కూడా ప్రారంభిస్తారు. వర్క్ ఫోర్స్ కి డిమాండ్ ప్రపంచ వ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీకి డిమాండ్ పెరుగుతోంది, దీంతో ఈ రంగంలో నిపుణులైన ఉద్యోగులకు కూడా డిమాండ్ ఉంది. అందుకే డిమాండ్ ఉన్న ఈ రంగంలో పరిశ్రమల ఏర్పాటుతోపాటు, దానికి అవసరమైన నిపుణులను తయారు చేసేందుకు ఏపీ ప్రభుత్వం చొరవ తీసుకుంటోంది. వారికి అవసరమైన శిక్షణ ఇచ్చేందుకు స్కిల్లింగ్ డ్రైవ్ నిర్వహించేందుకు సిద్ధమైంది. గ్రీన్ ఎనర్జీ కంపెనీలు కూడా ఇందులో భాగస్వాములు కావడం విశేషం. గ్రీన్ ఎనర్జీ రంగానికి అవసరమైన నిపుణుల కొరత లేకుండా చేసేందుకు కంపెనీలు చొరవ చూపుతున్నాయి. ఆ చొరవకు ఏపీ ప్రభుత్వం ప్రోత్సాహాన్నిస్తోంది. ఏపీ కేంద్ర బిందువు భారతదేశం 500 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని లక్ష్యంగా నిర్దేశించుకుంది. 2030 నాటికి 160 గిగావాట్ల సోలార్, విండ్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకొని ఆంధ్రప్రదేశ్ కార్యాచరణ రూపొందించింది. ఈ లక్ష్యాన్ని అందుకోవాలంటే పరిశ్రమలు రావాలి, అదే సమయంలో దానికి అవసరమైన నిపుణులు కూడా అవసరం అవుతారు. స్కిల్డ్ వర్క్ ఫోర్స్ విషయంపై కూడా ఏపీ దృష్టి పెట్టడం విశేషం. ఆంధ్రప్రదేశ్ ని గ్రీన్ వర్క్‌ఫోర్స్ విప్లవానికి కేంద్రబిందువుగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. పునరుత్పాదక ఇంధన నైపుణ్య అభివృద్ధి కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో వేలాది మంది యువతకు సోలార్, విండ్ ఎనర్జీ రంగాల్లో శిక్షణ ఇవ్వబోతున్నారు. ఇన్ స్టలేషన్, ఆపరేషన్స్, నిర్వహణ అన్నీ ఇందులో కవర్ చేస్తారు. క్లీన్ ఎనర్జీ ఉత్పత్తిలోనే కాకుండా గ్లోబల్ టాలెంట్ ఎక్స్ పోర్టేషన్ కి కూడా ఏపీ కేంద్ర బిందువు కాబోతోంది

# తల్లి కాంగ్రెస్ తో పిల్ల కాంగ్రెస్ చేతులు...

కడప, ఆగస్టు 6, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ కు దగ్గరవుతోందా? ఆ పార్టీకి మద్దతు తెలుపుతుందా? రాహుల్ గాంధీకి మద్దతుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో ప్రచారం చేయడం దేనికి సంకేతం? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. కాంగ్రెస్ పార్టీని విభేదించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు ఆ పార్టీకి దూరంగా ఉంటూ వచ్చారు. అదే సమయంలో సిద్ధాంత పరంగా వ్యతిరేకం అయిన బిజెపితో సన్నిహిత సంబంధాలు కొనసాగించారు. అయితే ఇప్పుడు రాహుల్ గాంధీతో జతకలవాల్సిన అనివార్య పరిస్థితి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఏర్పడింది. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకూటమి ఘనవిజయం సాధించింది. వై నాట్ 175 అన్న నినాదంతో బరిలో దిగిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి షాక్ తప్పలేదు. కేవలం 11 సీట్లకే ఆ పార్టీ పరిమితం అయ్యింది. అయితే టిడిపి ఇంతటి ఘన విజయానికి కారణం ఈవీఎం లేనని వైసిపి అనుమానిస్తోంది. దీనిపై గట్టి పోరాటమే చేస్తోంది. ప్రత్యేకంగా డిపాజిట్లు కట్టిమరి విచారణ కోరుతోంది. ఒకటి రెండుసార్లు ఎన్నికల కమిషన్ ముందు కూడా హాజరైంది. ఈవీఎంలపై అనుమానాలు, పోలింగ్ నాడు సాయంత్రం వరకు ఓటర్లు బారులు తీరడం వంటి వాటిని ఈసీ కి ఫిర్యాదు చేసింది. మాజీ మంత్రి రోజా లాంటి వారైతే ఈవీఎంల వైపే తరచూ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. టిడిపి కూటమి విజయాన్ని.. ఈవీఎంల విజయం గా అభివర్ణిస్తున్నారు.

అయితే జాతీయస్థాయిలో ఇప్పుడు ఇదే అంశంపై గళం ఎత్తుతున్నారు కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీఎలక్షన్ కమిషన్ సరైన చర్యలు తీసుకోవడం లేదని.. తన అనుమానాలు అలాగే ఉన్నాయని చెబుతున్నారు. దేశవ్యాప్తంగా కొత్త ఓటర్ల చేరిక వెనుక కుట్ర కోణం ఉందని మండిపడుతున్నారు. ఇదంతా నిరూపించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా ఎన్నికల నిర్వహణ తీరు బాగాలేదని ఉదహరిస్తూ చెబుతున్నారు రాహుల్ గాంధీ. 2024 సార్వత్రిక ఎన్నికల్లో చాలా రకాల తప్పిదాలు జరిగాయని.. అనేక రకాల అనుమానాలు ఉన్నాయని చెబుతున్నారు రాహుల్. అయితే సార్వత్రిక ఎన్నికలతో పాటు ఏపీ అసెంబ్లీ ఎన్నికలు కూడా జరిగాయి. తద్వారా ఏపీలో సైతం అక్రమాలు జరిగినట్లు రాహుల్ గాంధీ ఆరోపించినట్లు అయింది. దీంతో వైసిపి సోషల్ మీడియా యాక్టివిస్టులు రాహుల్ గాంధీని సమర్థిస్తూ పోస్టులు పెడుతున్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీకి వైసిపి దగ్గరవుతుందా అన్న అనుమానాలు కూడా పెరుగుతున్నాయి. అయితే ప్రస్తుతం ఏపీలో ఎన్డీఏకూటమి బలంగా ఉంది. కానీ ఇండియా కూటమికి కనీస ప్రాతినిధ్యం లేదు ఏపీలో. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏ కూటమిలో కూడా లేదు. ఒక విధంగా చెప్పాలంటే తటస్థ వైఖరితోనే ఉన్నారు.

జాతీయస్థాయిలో రెండు కూటమిలతో సంబంధం లేకుండా.. టిడిపి తో పాటు జనసేన ను మాత్రమే ప్రత్యర్థిగా భావిస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. బిజెపిపై ఆగ్రహం వ్యక్తం చేయడం లేదు. దానికి కారణం తనపై ఉన్న కేసులే. ఒకవేళ జగన్ మోహన్ రెడ్డి కాంగ్రెస్ కు స్నేహ హస్తం అందిస్తే.. కచ్చితంగా ఆయనకు ఇబ్బందికరమే. అందుకే ఆయన రాహుల్ గాంధీతో చేతులు కలిపే ఛాన్స్ లేదని తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# మురుగు నీటికి మ్యాజిక్‌తో చెక్

విజయవాడ, ఆగస్టు 6,పల్లెటూర్లలో మురుగు నీటి సమస్య అంతా ఇంతా కాదు. ఈ మురుగు కాల్వల ద్వారా వచ్చే సమస్యలు కూడా అన్నీ ఇన్నీ కావు. మురుగు నీటితో దోమలు, కలుషిత నీటి కారణంగా వ్యాధులు ప్రబలి పల్లెటూరివాసులు ఇబ్బందులు పడుతుంటారు. అయితే ఇలాంటి సమస్యలను పరిష్కరించేందుకు ఏపీ ప్రభుత్వం వినూత్నంగా ఆలోచించింది. ఈ క్రమంలోనే మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం చేపడుతోంది. ఇంట్లో నుంచే వచ్చే మురుగు నీరు వెంటనే భూమిలోకి ఇంకేలా ఈ మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మిస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామలోని సోమవరంలో ప్రయోగాత్మకంగా ఈ మ్యాజిక్ డ్రైయిన్లు నిర్మించారు. తాజాగా ఏపీ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ గుంటూరు జిల్లా తెనాలి మండలంలో ఈ మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మించనుంది. తెనాలి మండలంలోని కొలకలూరులో మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణానికి ప్రణాళికలు రచిస్తు?న్నారు. ఎన్టీఆర్ జిల్లాలో మంచి ఫలితాలు ఇవ్వటంతో రెండో ప్రయత్నంగా తెనాలి మండలం కొలకలూరులో మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మిస్తున్నారు.మరోవైపు ఏపీ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణతేజ ఇప్పటికే ఇక్కడ పర్యటించి అధికారులకు పలు సూచనలు చేశారు. కొలకలూరులో గతేడాది భారీ వర్షాలు కురిశాయి. దీంతో వీధుల్లో మురుగు నీరు నిల్వ ఉండిపోయింది. దీంతో దోమలు అధికమై విషజ్వరాలు, నీరు కలిషితమై అతిసార వచ్చింది. వీధుల్లో నిర్మించిన సిమెంట్ రోడ్ల పక్కన మురుగు నీరు వెళ్లేందుకు కాలువలు నిర్మించకపోవటంతో ఈ పరిస్థితి తలెత్తిందని స్థానికులు వాపోయారు. ఈ నేపథ్యంలో మరోసారి ఇలాంటి పరిస్థితులు రాకూడదనే ఉద్దేశంతో కొలకలూరు బీసీ కాలనీలో మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మించనున్నారు.మ్యాజిక్ డ్రెయిన్ విధానం కింద ఇళ్లల్లో నుంచి వచ్చే వ్యర్థపు నీరు నేరుగా భూమిలో ఇంకేలా చూస్తారు. ఇందుకోసం సిమెంట్ రోడ్డు పక్కన, సమాంతరంగా మురుగు కాలువల స్థానంలో 3 కిలోమీటర్ల మేరకు డ్రెయిన్ నిర్మించనున్నారు. ఇళ్లల్లో నుంచి ఈ డ్రెయిన్‌లోకి చేరిన నీరు అక్కడి నుంచి మరోచోటకు పారకుండా ఉండేందుకు గానూ ఒకటిన్నర మీటర్ల లోతు ఉండేలా రోడ్డుకు పక్కనున్న ప్రదేశంలో ఈ డ్రెయిన్ నిర్మాణం చేపడతారు. అలాగే ప్రతీ 50 మీటర్లకు ఒక ఇంకుడు గుంత తవ్వుతారు. అందులో కంకర రాళ్లు నింపి పైన.. చిప్స్ అమర్చుతారు. డ్రెయిన్ పొడవునా కంకరరాళ్లు నింపుతారు. దీంతో మురికినీరు ఇంకుడుగుంతలోకి చేరిన తర్వాత వడపోతకు గురై.. భూమిలో ఇంకుతుంది. దీంతో భూగర్భ జలాలు కూడా పెరుగుతాయని అధికారులు చెప్తున్నారు.సాధారణంగా ఏర్పాటుచేసే కాంక్రీట్ ఛానెల్ డ్రైనేజ్ వ్యవస్థతో పోల్చితే మ్యాజిక్ డ్రెయిన్ల ద్వారా ఇళ్లల్లో నుంచి వచ్చే మురుగు నీరు నేరుగా భూమిలోకి ఇంకుతుంది. అలాగే ఖర్చు కూడా వాటితో పోల్చితే తక్కువ కావటంతో ఈ విధానాన్ని మరికొన్ని పల్లెలకు విస్తరించాలని ఏపీ ప్రభుత్వం ఆలోచిస్తోంది.

## అరెస్ట్ చేస్తారా...

హైదరాబాద్, ఆగస్టు 6, కేసీఆర్‌ను హింసించడానికే కాళేశ్వరం రిపోర్టు పేరుతో కుట్ర చేస్తున్నారని హరీష్ రావు అనుమానిస్తున్నారు. అరెస్టులు ఉండవచ్చని భయపడవద్దని కేసీఆర్ తన పార్టీ నేతలకు కూడా ధైర్యం చెబుతున్నారు. కాళేశ్వరం రిపోర్టులో ఉన్న సీరియస్ నెస్.. కేసీఆర్ పాత్ర గురించి విస్పష్టంగా చెప్పిన వైనం చూస్తే.. అసెంబ్లీలో చర్చల తర్వాత క్రిమినల్ చర్యలకు సిఫారసు చేసే అవకాశం ఉంది. అదే జరిగిదే ఏ 1గా కేసీఆర్ ఉంటారు. తప్పనిసరిగా అరెస్టు చేయక తప్పదు. ఇలాంటి పరిస్థితిని ఎదుర్కోవడానికి బీఆర్ఎస్ ఎలాంటి వ్యూహాలు సిద్ధం చేసుకుంటుందన్నదే ఇప్పుడు అసలు కీలకం.కేసీఆర్ ఉద్యమనాయకుడు. తెలంగాణ ప్రజలందర్నీ కదిలించి స్వరాష్ట్రం దిశగా అందరూ రోడ్డెక్కే పరిస్థితి కల్పించారు. తెలంగాణ జాతిపిత అని బీఆర్ఎస్ నేతలు ప్రచారం చేసుకుంటూ ఉంటారు. దానిపై భిన్నాభిప్రాయాలు ఉన్నా కేసీఆర్ రాష్ట్రంలో దిగ్గజ నేత. అయితే ఆయనను అరెస్టు చేస్తే ప్రజల నుంచి ఎలాంటి రియాక్షన్ వస్తుందన్నది మాత్రం ఎవరూ అంచనా వేయలేకపోతున్నారు. కేసీఆర్ కుమార్తె కవితను అరెస్టు చేసినప్పుడు సామాన్య ప్రజలు ఎవరూ పట్టించుకోలేదు. కనీసం బీఆర్ఎస్ నేతలు కూడా పట్టించుకోలేదు. మరి కేసీఆర్ ను అరెస్టు చేస్తే ఎలా స్పందిస్తారన్నది బీఆర్ఎస్ నేతలకూ అంతు చిక్కడం లేదు.రాజకీయ నేతల అరెస్టులను ప్రజలు రెండు రకాలుగా చూస్తారు. ఒకటి నిజంగా అవినీతి లేదా తప్పు చేసి జైలుకెళ్లడం, రెండు కక్ష పూరితంగా అరెస్టు చేయడం. ఏపీలో చంద్రబాబును అరెస్టు చేసినప్పుడు ఎలాంటి విచారణ ప్రక్రియ లేకుండా.. తప్పు ఏం చేశారో చెప్పకుండా రాత్రికి రాత్రి అరెస్టు చేశారు. ఉద్దేశపూర్వకంగా జైల్లో పెట్టారు. ఈ విషయాలను ప్రజలు నమ్మారు. అందుకే ప్రజల నుంచి రియాక్షన్ వచ్చింది. కానీ కేసీఆర్ విషయంలో రేవంత్ సర్కార్ అలా చేయడం లేదు. ఆయన కాళేశ్వరం ద్వారా తెలంగాణ ప్రజల ఆస్తుల్ని దోచుకున్నారని ప్రజల ముందు పెడుతున్నారు. విస్తృత చర్చ చేస్తున్నారు. అరెస్టులు ఖాయమన్న అభిప్రాయాన్ని కలిగిస్తున్నారు. ఇలా చేయడం వల్ల ?కేసీఆర్ ను అరెస్టు చేసినప్పుడు అనుకున్నదేగా అని చాలా మంది సైలెంట్ అయిపోయే అవకాశం ఉంది. రియాక్షన్ కనిపించదుబీఆర్ఎస్ పార్టీకి సానుభూతి వస్తుందా లేదా అన్న విషయమే కీలకం. ఇక్కడ రాదు అని చెప్పడానికి ఇతర కారణాలు కూడా ఉన్నాయి. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు విపక్ష నేతల్ని వేధించడమే దీనికి కారణం. రేవంత్ రెడ్డిని ఎన్ని సార్లు జైళ్లలో పెట్టారో చెప్పాల్సిన పని లేదు. ఆయన కుమార్తె పెళ్లికి కూడా కొన్ని గంటల పాటే వచ్చి వెళ్లాల్సి వచ్చింది. ఆ తర్వాత డ్రోన్ కేసులో అరెస్టు చేసి కరుడు గట్టిన నేరస్తుల మధ్య పెట్టారని కూడా వాపోయారు. ఇక బండి సంజయ్ కు ఓ ప్రశ్నాపత్నం వాట్సాప్ ఫార్వార్డ్ ను చూపించి అరెస్టు చేశారు. ఇవన్నీ ప్రజల మైండ్ లో ఉన్నాయి. చేసిన వాటికి ప్రతిఫలంగానే జరుగుతున్నాయని ప్రజలు అనుకునే ప్రమాదం ఉంది. ఇలా అనుకుంటే కేసీఆర్ అరెస్టు బీఆర్ఎస్ ఉనికి ప్రమాదం తెచ్చి పెడుతుందన్న ఆందోళన ఆ పార్టీ క్యాడర్ లో ఉంది.కేసీఆర్ వయసు, ఆరోగ్యం కారణంగా అరెస్టు చేయడం అనేది మంచి నిర్ణయం కాకపోవచ్చని ప్రభుత్వం భావిస్తే? అరెస్టు చేయకుండానే విచారణ చేసే అవకాశం ఉంది. అదే చేస్తే.. రేవంత్ రెడ్డి మంచితనంపైనే ప్రజల్లో ఎక్కువ చర్చ జరుగుతుంది.

# జయంతిపురంలో మిస్పైల్ కేంద్రం...

విజయవాడ, ఆగస్టు 6, ఆంధ్రప్రదేశ్‌లోని జగ్గయ్యపేట నియోజకవర్గంలో రక్షణ పరిశ్రమల ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. బ్రహ్మోస్ క్షిపణుల తయారీ యూనిట్‌తో పాటు మరికొన్ని రక్షణ రంగ సంస్థలు ఇక్కడ తమ యూనిట్లను నెలకొల్పనున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రానికి లేఖ రాయడంతో డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటుకు శర వేగంగా అడుగులు పడుతున్నాయి. జయంతిపురం, పెద్దవరంలో ఇందుకోసం వందల ఎకరాల భూమి అందుబాటులో ఉంది. దీనివల్ల ఈ ప్రాంతానికి దేశీయంగా గుర్తింపు రావడంతో పాటు ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని అంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని జగ్గయ్యపేట నియోజకవర్గం రూపు రేఖలు మారబోతున్నాయి. ఈ ప్రాంత ప్రజలకు భారీ ఎత్తున ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఎలా అంటే జగ్గయ్యపేట నియోజకవర్గంలో రక్షణ పరిశ్రమల ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. బ్రహ్మోస్ క్షిపణుల తయారీ సంస్థ ప్రతినిధులు తాజాగా ఈ ప్రాంతాన్ని పరిశీలించారు. త్వరలో ఇక్కడ తమ యూనిట్‌ను నెలకొల్పే దిశగా అడుగులు ముందుకు వేస్తున్నారు. బ్రహ్మోస్‌తో పాటుగా మరికొన్ని కేంద్ర ప్రభుత్వ రక్షణ రంగ సంస్థలు కూడా ఇక్కడ తమ యూనిట్లను ఏర్పాటు చేయనున్నాయి. దీనికి సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు 2025 మే 19న కేంద్రానికి లేఖ రాశారు. జగ్గయ్యపేటలో మిసైల్స్, ఆయుధ తయారీ పరిశ్రమలను నెలకొల్పాలని ఆయన లేఖలో కోరారు.ఈక్రమంలోనే జగ్గయ్యపేటలో డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటుకు శరవేగంగా అడుగులు పడుతున్నాయి. బ్రహ్మోస్ ఏరోస్పేస్ డిఫెన్స్ కార్పొరేషన్ సీఎండీ ఆధ్వర్యంలోని బృందం ఈ ప్రాంతాన్ని ఇప్పటికే రెండుసార్లు సందర్శించా.. యూనిట్ ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించింది. దీంతో త్వరలోనే ఇక్కడ బ్రహ్మోస్ క్షిపణుల తయారీ యూనిట్ ఏర్పాటు కానుందని తెలుస్తోంది.జగ్గయ్యపేట ప్రాంతం విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారికి దగ్గరగా ఉండటం వల్ల ఇక్కడ పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలంగా ఉందని అంటున్నారు. పైగా ఈ ప్రాంతానికి రైలు, విమాన, రహదారి మార్గాలు అందుబాటులో ఉన్నాయి. హైదరాబాద్ నుండి కొన్ని గంటల్లోని ఇక్కడకు చేరుకోవచ్చు. పైగా ఈ ప్రాంతంలో ప్రభుత్వ, ఏపీఐఐసీ భూములు వేల ఎకరాల్లో ఖాళీగా ఉన్నాయి. అందుకే డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటుకు ఇది అనువైన ప్రదేశమని అంటున్నారు. ఈక్రమంలో కొన్ని రోజుల క్రితం టీడీపీ ఎంపీల బృందం కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కలిసి.. రాష్ట్రంలో రక్షణ రంగ పరిశ్రమల ఏర్పాటును వేగవంతం చేయాలని కోరింది.బ్రహ్మోస్ క్షిపణి తయారీ యూనిట్ కోసం జగ్గయ్యపేట పరిధిలోని జయంతిపురంలో 800 ఎకరాలు, పెద్దవరంలో 1200 ఎకరాలు అందుబాటులో ఉన్నాయి. ఈ భూముల్లో రక్షణ రంగ పరిశ్రమలను ఏర్పాటు చేయనున్నారు. బ్రహ్మోస్ క్షిపణి తయారీ సంస్థ ఇక్కడ ఏర్పాటైతే, జగ్గయ్యపేటకు దేశీయంగా ప్రత్యేక గుర్తింపు వస్తుంది అంటున్నారు.

# అప్ డేట్ కాకపోతే..ఇంటికే

ఉద్యోగాలు ఊడిపోతున్నాయి. లే-ఆఫ్స్ ఐటీ ఉద్యోగుల్లో వణుకుపుట్టిస్తున్నాయి. ఒక్క జూలై నెలలోనే 23 వేల 486 మంది ఉద్యోగులను ఐటీ కంపెనీలు ఉద్యోగాల నుంచి తొలగించాయి. అంతేకాదు.. 2025లో ఇప్పటివరకూ.. ఈ 7 నెలల వ్యవధిలో 112 ఐటీ కంపెనీలు 81 వేల 28 మందిని ఉద్యోగాల నుంచి తొలగించిందంటే ఐటీ ఉద్యోగుల పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. లే-ఆఫ్స్ చేసిన కంపెనీల్లో టెక్ దిగ్గజ కంపెనీలైన మెటా, గూగుల్, ఇంటెల్ కూడా ఉన్నాయి.టెక్ ఇంజినీర్లకు గడ్డు పరిస్థితి ఎదురవనుంది. అనేక టెక్ కం పెనీలు వేలాది మంది ఉద్యోగులకు ఉద్వాసన పలికేందుకు సిద్ధమవుతున్నాయి. టీసీఎస్ మొదలుకొని ఇంటెల్, మైక్రోసాఫ్ట్, మెటా కంపెనీలు తమ ఉద్యోగులను తొలగించనున్నట్టు పేర్కొంది. మారుతున్న వ్యాపార అవసరాలు, కృత్రిమ మేధస్సు (ఏఐ)పై పెట్టుబడి, ఖర్చుల్ని తగ్గించుకునేందుకే ఈ నిర్ణ యం తీసుకుంటున్నట్టు తెలిపాయి. అయితే కొన్ని కంపెనీలు ఈ కోతల సామర్థ్యం, పునర్నిర్మాణంలో భాగంగా చేస్తున్నామని చెబు తున్నాయి.భారతీయ అతిపెద్ద టెక్ కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్).. దాని వర్క్‌ఫోర్స్‌ను 2 శాతం మేర తగ్గించనుంది. దీనివల్ల టీసీఎస్‌లో 12వేల మంది తమ ఉద్యోగాలను కోల్పోను న్నారు. ఏఐ ఆధారిత ఉత్పాదకత లా భాలే లేఆఫ్స్‌కు కారణమని కంపెనీ పేర్కొంది.మైక్రోసాఫ్ట్ కూడా ఈ ఏడాది 15వేల మందిని తొలగించింది. దీంతో పాటు సరైన ప్రదర్శన చేయని మరో 2వేల మందికి కూడా కంపెనీ ఉద్వాసన పలికింది. మైక్రోసాఫ్ట్ ఏఐ మౌలిక సదుపాయాల కోసం దాదపుగా 80 బిలియన్ డాలర్లు ఖర్చు పెడుతోంది. దీంతో ఖర్చుల్ని తగ్గించుకోవడానికి ఉద్యోగుల్ని తీసేస్తున్నట్టు తెలిపింది.ఇంటెల్ ఈ సంవత్సరంలో దాదాపు 24వేల మంది ఉద్యోగులకు ఉద్వాసన పలకాలని చూస్తోంది. జర్మనీ, పోలండ్‌కు చెందిన ప్రాజెక్టులను కూడా రద్దు చేసుకుంటున్నట్టు సమాచారం. చిప్ మేకర్ అయిన ఇంటెల్.. ఎన్విడియా నుంచి తీవ్ర పోటీ ఎదుర్కొంటుంది.ఈ ఏడాది ప్రారంభంలోనే మెటా తన వర్క్‌ఫోర్స్ నుంచి 5 శాతం మందిని తొలగించింది. తాజాగా కంపెనీలోని రియాలిటీ ల్యాబ్స్ విభాగంలో ఉద్యోగుల లేఆఫ్స్‌ను ప్రకటించింది. వీటితో పాటు జపాన్ టెక్ దిగ్గజం పానాసోనిక్ కూడా లేఆఫ్స్ జాబితాలో చేరిందిలా ఒకరిద్దరు కాదు.. వేలాది మందిని ఐటీ కంపెనీలు ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నాయి. "ప్రాజెక్టులు లేవు.. పనితీరు సరిగ్గా లేదు" అని పేర్కొంటూ సైలెంట్?లేఆఫ్స్ చేపడుతున్నాయి. ప్రాజెక్టులు, స్కిల్స్ లేవని చెబుతూ రిజైన్ చేయాలని బెంచ్?పై ఉన్న ఉద్యోగులపై ఒత్తిడి తెస్తున్నాయి. వాళ్లతో ఎలాగోలా రిజైన్ చేయించి, ఇంటికి పంపించి వేస్తున్నాయి. రానున్న రోజుల్లో ఈ లేఆఫ్స్?మరింత పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు.ఐటీ రంగాన్ని కుదిపేస్తున్న సైలెంట్ లేఆఫ్స్?కు ముఖ్య కారణం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అని? నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం ఐటీ రంగంలో ఏఐ వినియోగం పెరిగింది. మనుషులు చేయాల్సిన పనులు మొత్తం ఏఐ టూల్స్ చేస్తున్నాయి. దీంతో కంపెనీలు తమ ప్రొడక్షన్ ?కాస్ట్?ను తగ్గించుకోవడంలో భాగంగా ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఉద్యోగులను తొలగిస్తే జీతాల భారం తగ్గుతుందని భావిస్తున్నాయి.బెంచ్?పై ఉన్న ఉద్యోగులతో బలవంతంగా రాజీనామాలు చేయిస్తున్నాయి. ఐటీ కంపెనీల్లో ఏఐ కారణంగానే చాలా మంది ఉద్యోగాలు కోల్పోతున్నారని, రానున్న రోజుల్లో ఏఐ వాడకం మరింత పెరుగుతుందని నిపుణులు అంటున్నారు. ఐటీ రంగంలో నిలదొక్కుకోవాలంటే లేటెస్ట్ టెక్నాలజీని ఎప్పటికప్పుడు నేర్చుకోవాలని, స్కిల్స్ పెంచుకోవాలని సూచిస్తున్నారు. ఏఐ, రోబోటిక్స్, మెషీన్ ?లర్నింగ్, డేటా అనలిటిక్స్ ?వంటి కోర్సులు నేర్చుకున్నోళ్లకు ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉండే చాన్స్ ఉందని చెప్పారు.. ఖర్చులను తగ్గించుకు నేందుకు దాదాపు 10వేల మంది ఉద్యోగులను తొలగించేందుకు ప్లాన్ సిద్ధం చేసు కుంది. మరో వైపు ఫ్ట్ వేర్ ఇండస్ట్రీలో జరుగుతున్న పరిణామాల ప్రభావం కీలక రంగాలపై పడటం ఖాయంగా కనిపిస్తోంది. దక్షిణాదిలో యువత ఎక్కువగా అధిక ఆదాయం ఉన్నవారు సాఫ్ట్ వేర్ ఉద్యోగులే అవుతున్నారు. వారు పెట్టే ఖర్చులు, పెట్టుబడుల కారణంగానే చాలా రంగాల్లో దూకుడు కనిపిస్తోంది. ఇప్పుడు మెల్లగా సాఫ్ట్ వేర్ రంగంలో మార్పులు వస్తున్నాయి. ఈ క్రమంలో లే ఆఫ్స్ సీజన్ వచ్చేసింది. సాధారణంగా మాంద్యం వల్ల లే ఆఫ్స్ ప్రకటిస్తారు..కానీ ఇప్పుడు ఏఐ, ఆటోమేషన్ వల్ల తొలగింపులు జరుగుతున్నాయి.మాస్ లే ఆఫ్స్ కారణంగా ఉద్యోగుల్లో ఓ రకమైన భయం నెలకొంది. ఉద్యోగ భద్రత గండంగా మారడంతో దీర్ఘకాలిక పెట్టుబడులపై వారు వెనుకడుగు వేసే అవకాశం ఉంది. ముఖ్యంగా ఇళ్ల కొనుగోలు వంటి వాటిపై ఆలోచిస్తారు. ఇప్పటికే ఐటీ కారిడార్ ఉన్న హైదరాబాద్ వెస్ట్ లో రియల్ ఎస్టేట్ పరిస్థితి మెరుగుపడలేదు. మార్కెట్ కు మించి లగ్జరీ ప్రాజెక్టులు నిర్మించేస్తున్నారన్న అభిప్రాయం ఉంది. ఇప్పుడు ఇంకా డిమాండ్ తగ్గనుంది. సాఫ్ట్ వేర్ పరిశ్రమలో ఎంత పెద్దస్థాయిలో ఉన్నా.. సరే కాస్త ఆలోచిద్దామని అనుకునేవారి సంఖ్య పెరుగుతుంది.ఇతర రంగాల వారిపై ఈ లేఆఫ్‌ల ప్రభావం ఎంత ఉంటుందన్నదానిపై అంచనాలు లేవు. అయితే రియల్ ఎస్టేట్ మందగిస్తే ఇతర రంగాల్లోనూ వ్యాపారాలు మందగిస్తాయి. ఇప్పుడు ఆర్థిక వ్యవస్థ అంతా ఒకదానితో ఒకటి ముడిపడి ఉంటుంది. ఎక్కడ బలహీనమైనా పరిస్థితి తారుమారవుతుంది. అందుకే.. కొంత కాలం ఇబ్బందికర పరిస్థితులు తప్పవన్న అభిప్రాయం వినిపిస్తోంది.

# కశ్మీర్ లో ఎయిర్ ఫీల్డ్

శ్రీనగర్, ఆగస్టు 6, మనకు పక్కలె బల్లెంలా మారిన పాకిస్తాన్, చైనా తరచూ కవ్వింపు చర్యలతో భారత్‌ను ఇబ్బంది పెడుతున్నాయి. పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తుండగా, చైనా ఆక్రమణకు తెగబడుతోంది. తరచూ చైనా మ్యాప్‌ను మారుస్తోంది. అరుణాచల్ ప్రదేశ్‌లోని భారత్‌భూభాగాన్ని తన భూభాగంగా చూపుతోంది. ఇదే సమయంలో లద్దాఖ్, గాల్వన్ తదితర ప్రాంతాల్లో సైనిక శిబిరాలు ఏర్పాటు చేసి భారత్‌ను బెదిరిస్తోంది. ఈ తరుణంలో చైనాకు చెక్ పెట్టేందుకు భారత సైన్యం కీలక నిర్మాణం చేపట్టింది. అక్టోబర్ నాటికి పూర్తయ్యే ఈ నిర్మాణంతో చైనాపై మన కంట్రోల్ ఉండే అవకాశం ఉంది.లద్దాఖ్‌లోని న్యోమా వద్ద, చైనాతో సరిహద్దు రేఖ(ఎల్ఏసీ)కి కేవలం 35 కిలోమీటర్ల దూరంలో, 13,470 అడుగుల ఎత్తులో నిర్మితమవుతున్న ముద్ ఎయిర్‌ఫీల్డ్ భారత రక్షణ వ్యవస్థలో ఒక మైలురాయిగా నిలుస్తోంది. అక్టోబర్ 2025 నాటికి పూర్తయ్యే ఈ ఎయిర్‌ఫీల్డ్, ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన అడ్వాన్స్‌డ్ ల్యాండింగ్ గ్రౌండ్ (ఏఎల్‌జీ)గా గుర్తింపు పొందనుంది. 2.7 కిలోమీటర్ల పొడవైన రన్‌వేతో నిర్మితమవుతున్న ఈ ఎయిర్‌ఫీల్డ్, భారత ఫైటర్ జెట్లు, హెవీ?లిఫ్ట్ ట్రాన్స్‌పోర్ట్ విమానాలు, హెలికాప్టర్‌లను నిర్వహించగల సామర్థ్యం కలిగి ఉంటుంది. ఈ ఎయిర్‌ఫీల్డ్ వ్యూహాత్మక స్థానం ఉన్నత సాంకేతికత భారత్ సరిహద్దు రక్షణను గణనీయంగా బలోపేతం చేస్తుంది.న్యోమా ఎయిర్‌ఫీల్డ్ లద్దాఖ్‌లోని డేమ్‌చోక్, డెప్సాంగ్, గాల్వ వంటి వ్యూహాత్మకంగా కీలకమైన ప్రాంతాలను రక్షించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. 2020లో గాల్వాన్ లోయలో చైనాతో జరిగిన ఘర్షణ తర్వాత, ఈ ప్రాంతంలో సైనిక సన్నద్ధతను పెంచేందుకు భారత్ వేగవంతమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధిని చేపట్టింది. డేమ్‌చోక్, డెప్సాంగ్ ప్రాంతాల్లో ఇటీవల జరిగిన ఒప్పందాలు ఈ ప్రాంతాల్లో పెట్రోలింగ్‌ను పునరుద్ధరించాయి. అయినప్పటికీ, న్యోమా ఎయిర్‌ఫీల్డ్ సామీప్యత ఈ ప్రాంతాల్లో ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన సైనిక స్పందనను సాధ్యం చేస్తుంది. ఈ ఎయిర్‌ఫీల్డ్ ద్వారా సైనిక సామగ్రి, సిబ్బంది, లాజిస్టిక్ సపోర్ట్‌ను త్వరితగతిన సరఫరా చేయవచ్చు. ఇది చైనా దురాక్రమణలను అడ్డుకోవడంలో కీలకంగా మారుతుంది.2020 గాల్వన్ ఘర్షణ తర్వాత, భారత్ లద్దాఖ్, చుట్టుపక్కల ప్రాంతాల్లో రోడ్లు, సొరంగాలు, వంతెనలు, ఎయిర్‌ఫీల్డ్‌ల నిర్మాణాన్ని వేగవంతం చేసింది. న్యోమా ఎయిర్‌ఫీల్డ్ ఈ వ్యూహాత్మక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధిలో ఒక ముఖ్యమైన భాగం. 2021లో రూ. 214 కోట్ల బడ్జెట్‌తో ఆమోదించబడిన ఈ ప్రాజెక్ట్, కఠినమైన వాతావరణ పరిస్థితులు, తక్కువ ఆక్సిజన్ స్థాయిలు, సవాళ్లతో కూడిన భూభాగంలో నిర్మితమవుతోంది. బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో, కల్నల్ పొనుంగ్ డోమింగ్ నేతృత్వంలో ఈ ప్రాజెక్ట్ 90?95% పూర్తయింది, ఇది భారత్ యొక్క సరిహద్దు రక్షణ సామర్థ్యాలను మరింత బలోపేతం చేస్తుంది. ఈ ఎయిర్ ఫీల్డ్ సైనిక అవసరాలతోపాటు పౌర వినియోగానికి కూడా ఉపయోగపడనుంది. లద్దాఖ్‌లోని రిమోట్ ప్రాంతాలలో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం, పర్యాటకాన్ని ప్రోత్సహించడం, స్థానిక సమాజాలకు అవసరమైన సేవలను అందుబాటులోకి తీసుకురావడం వంటి ప్రయోజనాలను ఈ ఎయిర్‌ఫీల్డ్ అందిస్తుంది.న్యోమా ఎయిర్‌ఫీల్డ్ భారత్ సరిహద్దు రక్షణ వ్యూహంలో ఒక ముఖ్యమైన అడుగు. చైనా గత కొన్ని సంవత్సరాలుగా ఎల్ఏసీ వెంట తన వైమానిక స్థావరాలను ఆధునీకరిస్తూ, జే?20 స్టెల్త్ ఫైటర్లు, డ్రోన్‌లు, ఇతర అధునాతన విమానాలను మోహరిస్తోంది. ఈ సవాళ్లను ఎదుర్కొనేందుకు, న్యోమా ఎయిర్‌ఫీల్డ్ భారత్‌కు వేగవంతమైన సైనిక స్పందన సామర్థ్యాన్ని అందిస్తుంది. అదే సమయంలో, ఈ ఎయిర్‌ఫీల్డ్ లద్దాఖ్‌లోని రిమోట్ ప్రాంతాలకు కనెక్టివిటీని మెరుగుపరుస్తుంది. ఈ ప్రాజెక్ట్ భారత్ యొక్క 'వికసిత్ భారత్' లక్ష్యానికి అనుగుణంగా, రక్షణ, అభివృద్ధి రెండింటినీ సమతుల్యం చేస్తుంది

# భర్తతో గొడవపడి పుట్టింటికి వెళ్లిపోయిన భార్య : తీవ్ర మనస్తాపంతో భర్త ఆత్మహత్య



మందమర్రి 2వ జోన్ లో ఉరి వేసుకుని వ్యక్తి మృతి..వివరాల్లోకి వెళ్ళితే.. మృతుని అన్న శనిగారపు సాగర్ తెలిపిన వివరాల ప్రకారం...తన తమ్ముడు అయినా శనిగారపు కార్తీక్ అనే వ్యక్తి కి 2018 వ సంవత్సరంలో హనుమకొండకు చెందిన లాస్య అను అమ్మాయితో వివాహం జరిగింది..ప్రస్తుతం ఒక బాబు మరియు పాప అయితే గత నెల రోజుల నుండి వారి ఇరువురి భార్యాభర్తలకు గొడవలు జరిగి తన భార్య ఇంట్లో నుంచి వెళ్లిపోయి నెలరోజులు నుండి తన తల్లి గారి ఇంట్లో ఉంటుందని దీంతో తీవ్ర మనస్తాపం చెందిన కార్తీక్ ప్రతిరోజు ఆమె గురించి బాధపడుతూ నిన్న మధ్యాహ్నం 3.00 గంటలకు కూడా తన కుటుంబ సభ్యులతో నా భార్య ఇంటికి రావడం లేదు అని చెప్పుకొని బాధపడి తన ఇంట్లోకి వెళ్లి తలుపులు పెట్టుకున్నాడని ఆ తర్వాత వారు ఎన్నిసార్లు అతనికి ఫోన్ చేసినా ఫోన్ లిఫ్ట్ చేయలేదని ...ఈ క్రమంలో తన అన్నయ్య శనిగారపు సాగర్ మరియు అతని భార్య నిత్యాను తీసుకొని తమ్ముడి ఇంట్లోకి వెళ్లి డోర్ తీసి చూడగా తన తమ్ముడు అయిన కార్తీక్ ఫ్యాన్ కి ఉరివేసుకొని ఉన్నాడని వెంటనే అతడిని మంచిర్యాలలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాడని తెలిపారు..అప్పటికే అతని తమ్ముడు కార్తీక్ చనిపోయినట్లుగా డాక్టర్లు నిర్ధారించినట్లుగా తెలిపారు..మృతునికి కొడుకు ఆర్యన్ 7 సంవత్సరాలు కూతురు ఆరాధ్య 5 సంవత్సరాలు ఉన్నారు..మృతుని అన్న సాగర్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు మందమర్రి ఎఎస్ఐ మజీద్ ఖాన్ తెలిపారు.

# రైలు ప్రయాణానికి పెరుగుతున్న డిమాండ్..

హైదరాబాద్, ఆగస్టు 6, రైల్వే.. దేశంలో అతిపెద్ద రవాణా వ్యవస్థ. రోడ్డు మార్గాలు ఉన్నా.. దూరప్రాంత ప్రాయాణాలకు ఎక్కువ మంది ఉపయోగించే రవాణా సాధనం రైలు. పేద, మధ్యతరగతిలోపాటు సంపన్నులు కూడా రైలు ప్రయాణాన్ని సౌకర్యంగా భావిస్తారు. భారత రైల్వే ప్రపంచంలో మూడో స్థానంలో ఉంది. కానీ, ఇప్పటికీ రద్దీకి తగినట్లుగా రైలు సౌకర్యాలు అందుబాటులో లేవు. ఏటా వేలాది మంది ప్రయాణికులు టికెట్ రద్దు చేసుకోవడమే ఇందుకు నిదర్శనం. గడిచిన మూడేళ్లలో 1.09 కోట్ల టికెట్లు రద్దయ్యాయి. దీంతో రైల్వే భారీగా ఆదాయం కోల్పోయింది. ఇందుకు ప్రధాన కారణం రైలు టికెట్ కన్‌ఫామ్ కాకపోవడమే. కొవిడ్ తర్వాత ప్రకృతి, ఆధ్యాత్మిక పర్యాటకం వైపు పెరిగిన ఆసక్తి రైలు ప్రయాణ డిమాండ్‌ను గణనీయంగా పెంచింది. అయితే, వెయిటింగ్ లిస్ట్ సమస్య, టికెట్ కన్ఫర్మేషన్ లేకపోవడం వల్ల ప్రయాణికులు ప్రయాణాలను రద్దు చేసుకోవాల్సి వస్తోంది. ఇంత పెద్ద ఎత్తున టికెట్లు రద్దయ్యాయంటే.. దేశంలో రైళ్ల డిమాండ్ ఏమేరకు ఉందో అర్థమవుతుంది.కొవిడ్ మహమ్మారి తర్వాత ప్రజలు ప్రకృతి పర్యాటక కేంద్రాలు, ఆధ్యాత్మిక క్షేత్రాలైన తిరుపతి, విశాఖపట్నం, ఢిల్లీ వంటి ప్రాంతాలకు ఎక్కువగా ప్రయాణిస్తున్నారు. విమాన టికెట్ల ధరలు గణనీయంగా పెరగడంతో రైలు ప్రయాణం సరసమైన ఎంపికగా మారింది. అయితే, సికింద్రాబాద్, విజయవాడ, తిరుపతి వంటి ప్రధాన మార్గాల్లో రైళ్ల సంఖ్య డిమాండ్‌ను తట్టుకోలేకపోతోంది. పండగలు, వేసవి సెలవుల సమయంలో సగటున 400?500 సీట్ల వెయిటింగ్ లిస్ట్ సాధారణమైంది. దీంతో చాలామంది బుకింగ్‌కు దూరంగా ఉంటున్నారు. లేదా టికెట్ కన్ఫర్మ్ కాకపోవడంతో ప్రయాణాలను రద్దు చేసుకుంటున్నారు.మూడేళ్లలో దక్షిణ మధ్య రైల్వేలో 1.09 కోటి టికెట్లు రద్దయ్యాయి, సగటున ఏటా 36.3 లక్షల మంది ప్రయాణికులు ప్రయాణానికి దూరమయ్యారు. ఇందులో 66% (72.13 లక్షలు) స్లీపర్ క్లాస్ టికెట్లు, చైర్‌కార్‌లో 1.15 లక్షలు, సెకండ్ సిటింగ్‌లో 4 లక్షల మంది ఉన్నారు. ఈ రద్దులు టికెట్ కన్ఫర్మేషన్ లేకపోవడం వల్ల సంభవిస్తున్నాయి.వందేభారత్, రాజధాని, దురంతో, శతాబ్ది వంటి వేగవంత రైళ్లు ధర ఎక్కువైనప్పటికీ, వేగం, సౌకర్యం కారణంగా డిమాండ్‌లో ఉన్నాయి. సికింద్రాబాద్?విశాఖపట్నం మార్గంలో రెండు వందేభారత్ రైళ్లు ఉన్నప్పటికీ, టికెట్లు త్వరగా అయిపోతున్నాయి. ఈ రైళ్లు పూర్తిగా ఏసీ బోగీలతో నడుస్తున్నప్పటికీ, సామాన్య ప్రయాణికులకు స్లీపర్, సెకండ్ సిటింగ్ వంటి సరసమైన ఎంపికలు ఎక్కువగా అవసరమవుతున్నాయి. ఈ డిమాండ్‌ను తీర్చడానికి రైల్వే శాఖ సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉంది. టికెట్ రద్దుల వల్ల దక్షిణ మధ్య రైల్వే గత మూడేళ్లలో రూ.395.03 కోట్ల ఆదాయాన్ని కోల్పోయింది. ఈ నష్టం అదనపు బోగీలు లేదా రైళ్లను ఏర్పాటు చేయడం ద్వారా నివారించే అవకాశం ఉంది. రద్దు ఛార్జీల రూపంలో రైల్వే రూ.698 కోట్లు సంపాదించినప్పటికీ, ఇది దీర్ఘకాలిక ఆదాయంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

# సమస్యల సుడిగండంలో గులాబీ దళపతి



హైదరాబాద్, ఆగస్టు 6, ఓటమి పాలైన తర్వాత జరిగిన వరుస పరిణామాలు కేసీఆర్ కు పెద్ద తలనొప్పిగా మారాయి. ఓటమి షాక్ లో నుంచి తేరుకునే లోపే ప్రమాదవశాత్తు పడి కాలు విరగడం, తరువాత లిక్కర్ కేసులో కూతురు కవిత జైలు పాలు కావడం, కొడుకు కేటీఆర్ కార్ రేసు కేసులో, తాను, తన మేనల్లుడు హరీష్ రావు కాళేశ్వరం కేసులో విచారణ ఎదుర్కోవాల్సి రావడం ఒక వంతైతే మరోవైపు ఇంట్లో అంతకలహాలు పార్టీలో లుకలుకలు కేసీఆర్ ను కలవరపెడుతున్నాయి. ఆధిపత్య పోరుతో అన్నా, చెల్లెలు మధ్య ఎవరికి నచ్చ చెప్పలేక, హెచ్చరించలేక సతమతమౌతున్నారు. పార్టీ పగ్గాలు వారసునికి అప్పగించి దర్జాగా ఫామ్ హౌస్ నుంచి రాజకీయాలు చేయవచ్చని భావించిన కేసీఆర్ ప్రస్తుతం పార్టీ ఎదుర్కొంటున్న గడ్డు పరిస్థితిని ఎలా అధిగమించాలి అనే దీర్ఘాలోచనలో పడిపోయారు. తాజాగా కాళేశ్వరం పై వచ్చిన ఘోష్ కమిషన్ విడుదల చేసిన రిపోర్ట్ ఆధారంగా ప్రభుత్వం ఏ విధంగా చర్యలకు ఉపక్రమిస్తుందనే విషయంలో ఎటుపాలుపోని స్థితిలో ఉన్నట్లు కనిపిస్తోంది.అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ చూపిన దర్పం, ఆర్భాటం ప్రస్తుతం కనిపించడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో తన వారిని ఏవిధంగా రక్షించుకోవాలని ఆలోచనలు చుట్టుముట్టి ఆయన్ను మరింత క్రుంగదీసేలా చేస్తున్నాయి.చంద్రబాబుతో విభేదించి తెలంగాణ సాధనే ధ్యేయంగా ఉద్యమాన్ని ఉరక లెత్తించి, రాష్ట్ర ఆవిర్భావం అనంతరం తెలంగాణ మొదటి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కేసీఆర్, బంగారు తెలంగాణగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేందుకు చేసిన ప్రయత్నాలు, వేసిన ప్రణాళికలు, ఆచరించిన వ్యూహాలు ప్రత్యర్థి పార్టీలో నాయకత్వ లేమితో, అభిప్రాయ బేధాలు రెండోసారి తిరిగి ముఖ్యమంత్రి పదవి వరించేందుకు దోహదం చేశాయి. మొదటి ఐదేళ్లు చక్కగా పాలన అందించిన సర్కార్ రెండో టర్మ్ లో ఇష్టానుసారంగా వ్యవహరించడంతో ప్రజల్లో వ్యతిరేకత వచ్చింది, అదే సమయంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఊహించని రీతిలో అనూహ్య విజయంతో ఒక్కసారిగా కుప్పకూలిన పార్టీని ఏవిధంగా కాపాడుకోవాలనే ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. అపర చాణక్యుడు, రాజకీయ దురంధరుడు గా పిలువబడే కేసీఆర్ ప్రస్తుత పరిస్థితి అత్యంత దయనీయంగా మారిపోయింది. ఒకవైపు ఇంటిపోరు మరోవైపు పార్టీలో చెలరేగుతున్న ధిక్కారస్వరాలతో ఆయన మదన పడిపోతున్నారు ఒకప్పుడు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం ఏర్పాటుచేసిన ఒక ఉద్యమ పార్టీని ఒంటి చేత్తో నడిపిస్తూ ముందుకు అడుగు ముందుకు వెళ్తూ ఎన్నో జయాపజయాలను మూటగట్టుకుని ఎంతోమంది గొంగళి పురుగులను కౌగిలించుకొని, రాష్ట్ర సాధన ధ్యేయంగా అన్ని పార్టీలతో దాదాపు అన్ని పార్టీలతో పొత్తు పెట్టుకుని 2010 డిసెంబర్ నవంబర్ 29 నుంచి నవంబర్ 29 ఏకంగా ఆమరణ నిరాహార దీక్షకు పూనుకొని పది రోజులపాటు రాష్ట్రంలో అన్ని వర్గాలను అన్ని పార్టీల నాయకులను ఏకం చేసి ఉద్యమాన్ని తన వైపుకు నిరంతర ఉద్యమ పోరాటంలో అలుపెరుగని నాయకునిగా పేరు పొందారు. రాజకీయాల్లో ఎత్తుకు పైఎత్తు వేసి ప్రత్యర్థినీ ఊపిరిసల్పకుండా చేసే విద్యను ఔపోసన పట్టిన కేసీఆర్ తన్ను చుట్టుముట్టిన సమస్యలను ఎలా అధిగమిస్తారు అనే విషయమై పలు రకాలుగా చర్చించుకుంటున్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. బుధవారం ఉదయం విఐపి విరామ సమయంలో సిక్కిం ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్., కర్ణాటక హోంమంత్రి పరమేశ్వర., ప్రముఖ సినీ నటి రమ్యకృష్ణ వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా? ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

# నిజమైన ఫామ్ హౌస్ కత

హైదరాబాద్, ఆగస్టు 6,అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే భారత రాష్ట్ర సమితి రాజీనామా చేశారు. ఆ రాజీనామా లేఖను ఆ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ కు పంపించారు. ఇన్ని రోజులపాటు తనకు అవకాశం కల్పించినందుకు కేసిఆర్ కు బాలరాజు కృతజ్ఞతలు తెలియజేశారు. కాలేశ్వరం, కవిత వ్యవహారం వంటి వాటితో తీవ్రమైన ఒత్తిడిలో ఉన్న కేసీఆర్ కు బాలరాజు పంపించిన లేఖ వ్యవహారం మరో కొత్త తలనొప్పి తీసుకొచ్చింది.బాలరాజు ఉద్యమ నాయకుడిగా కొనసాగాడు. అచ్చంపేట ఎమ్మెల్యేగా గెలిచాడు. అయితే భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్నప్పుడు ఫామ్ హౌస్ ఎపిసోడ్లో బాలరాజు కూడా ఉన్నారు. ఎమ్మెల్యే లు పైలట్ రోహిత్ రెడ్డి, గువ్వల బాలరాజు, రేగా కాంతారావు ను భారతీయ జనతా పార్టీలో చేర్పించాలని.. కొంతమంది వ్యక్తుల ప్రయత్నించారని.. దీనికోసం డబ్బులు కూడా ఎరవేశారని అప్పట్లో భారత రాష్ట్ర సమితి గత్తరగత్తర చేసింది. సరిగ్గా మునుగోడు ఉప ఎన్నికల ముందు ఈ ఎపిసోడ్ ను తెరపైకి తెచ్చింది. పైగా ఆ ఎమ్మెల్యేలను ప్రగతిభవన్లోనే ఉంచుకున్నారు. వారికి మీడియాతో మాట్లాడే అవకాశం కూడా ఇవ్వలేదు. చివరికి మునుగోడు ఉప ఎన్నికల ప్రచార సమయంలో వారిని ప్రజల ముందుకు తీసుకొచ్చాడు కేసీఆర్. వారిని తెలంగాణ హీరోలుగా అభివర్ణించాడు. ఈ పాచిక మునుగోడు ఉప ఎన్నికల వరకే పనిచేసింది. ఆ తర్వాత ఈ వ్యవహారం కోల్డ్ స్టోరేజ్ లోకి వెళ్ళింది. పైగా ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని సర్వోన్నత న్యాయస్థానం తప్పు పట్టింది.మునుగోడు ఉప ఎన్నికల్లో గెలిచిన తర్వాత.. ఈ వ్యవహారాన్ని భారత రాష్ట్ర సమితి కావాలని పక్కన పెట్టింది. 2023 ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి ఓడిపోవడంతో.. అప్పటి ఫామ్హౌస్ ఎపిసోడ్ గురించి మాట్లాడే వారే కరువయ్యారు. ఇక ఫామ్ హౌస్ ఎపిసోడ్లో కీలకంగా ఉన్న గువ్వల బాలరాజు ఇప్పుడు కమలం పార్టీ కడువా కప్పుకోబోతున్నారు. పైలట్ రోహిత్ రెడ్డి కూడా కమలం పార్టీలో చేరబోతున్నారు.

అయితే రేగా కాంతారావు కమలం పార్టీలో చేరుతారా? లేదా? అనేది తెలియాల్సి ఉంది. అయితే నాటి ఫామ్ హౌస్ ఎపిసోడ్లో కీలకంగా ఉన్నవారిలో ఇప్పటికే ఇద్దరు కమలం పార్టీలో చేరబోతున్నారు. ఇది ఒక రకంగా భారత రాష్ట్ర సమితికి ఇబ్బందని ప్రచారం జరుగుతోంది. మరోవైపు కేసీఆర్ కావాలని తన వ్యక్తులను భారతీయ జనతా పార్టీలోకి పంపిస్తున్నాడనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. వీటి సంగతి ఎలా ఉన్నప్పటికీ. భారత రాష్ట్ర సమితి నుంచి ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఇలా కీలక నాయకులు వెళ్లిపోవడం మాత్రం ఇబ్బందికరమైన పరిణామమే.

# కోమటిరెడ్డి బ్రదర్స్ కిం కర్తవ్యం20

నల్గొండ, ఆగస్టు 6, సీఎం రేవంత్ రెడ్డి ఏం మాట్లాడినా, దానిని వ్యతిరేకిస్తూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ట్వీట్ చేయడంతో వార్తలకెక్కుతున్నాడు. గతంలో రేవంత్ రెడ్డిపై బహిరంగంగా విమర్శలు చేసిన రాజగోపాల్ రెడ్డి ప్రస్తుతం ట్వీట్ లు మాత్రమే చేస్తున్నారు. తాజాగా సోషల్ మీడియాపై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఉటంకిస్తూ కోమటిరెడ్డి బ్రదర్ చేసిన ట్వీట్ మళ్లీ చర్చకు దారితీసింది. దానికి కారణాలు ఏమైనా, రేవంత్ రెడ్డిని విమర్శించేందుకు మాత్రం మంత్రి పదవి ఇవ్వలేదనే కోపమే అని అంటున్నారు.గతంలో కాంగ్రెస్ నుంచి బీజేపీ లో చేరి ఎన్నికల్లో ఓటమి చవిచూసిన ఆయన తిరిగి అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ లో చేరారు. ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో కాంగ్రెస్ లో చేరిన ఆయనకు సమయం అనుకూలించలేదు. పీసీసీ పగ్గాలు రేవంత్ రెడ్డి కి అప్పగించిన తరువాత ఏకంగా అప్పటి ఇంచార్జి కి డబ్బులు ఇచ్చి ఆ పదవి కొనుక్కున్నాడని రేవంత్ పై చేసిన విమర్శ కాంగ్రెస్ పార్టీ లో కలకలం సృష్టించింది. అది మొదలు రేవంత్ రెడ్డిపై విరుచుకు పడడమే పనిగా పెట్టుకొని, ఎన్నికల వరకు రేవంత్ రెడ్డిపై విమర్శల పరంపర కొనసాగించాడు. తానొకటి తలిస్తే దైవం ఒకటి తలచినట్లుగా రేవంత్ రెడ్డి ఆయన చేసిన విమర్శలను పెద్దగా లెక్కచేయలేదు. తన లక్ష్యం వైపు మాత్రమే దూసుకెళ్లాడు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తరువాత సీఎం రేసులో సైతం తాను ఉన్నట్లు రాజ గోపాల్ రెడ్డి ప్రచారం చేసుకున్నారు. అధిష్టానం కూడా తమవైపు చూస్తున్నారని కలలు కన్నాడు. కానీ అందుకు గ్రౌండ్ వర్క్ కూడా చేయని కోమటి బ్రదర్స్ ఆ పదవిని ఆశించడం. తమకు తామే మీడియా లో ప్రోజెక్ట్ చేసుకోవడం వరకే పరిమిత మయ్యారు. కానీ రేవంత్ రెడ్డిని అధిష్టానం ముఖ్యమంత్రిని చేసిన తరువాత ఒక్కసారిగా ఆ మాయ నుంచి బయటికి వచ్చిన కోమటి బ్రదర్స్ తమ స్థానం ఏంటో తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి పదవి ఆశించి భంగపడ్డ రాజగోపాల్ రెడ్డి కనీసం మంత్రి పదవి కూడా సాధించలేకపోవడం, అందుకు ఏవేవో కారణాలు తనకు తానే ఊహించుకొని, అనుచర గణానికి, స్నేహితులకు నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. ఆయనకు నిత్యం బాకా ఊదే కొన్ని మీడియా సంస్థల ప్రతినిధులు పదేపదే మంత్రి పదవి విషయంలో ఆయన్ను ప్రశ్నించడం, ఆయన ఏదో ఈక్వేషన్లు చెప్పి తప్పించుకోవడం పరిపాటైంది. అధిష్టానంపై విశ్వాసం అంటూనే, రేవంత్ రెడ్డి పై విమర్శలు చేయడం వ్యతిరేక ప్రభావం చూపుతుందని ఆలోచించకోవడంతో ఇంకా ఆయన అనుకున్న లక్ష్యం చేరుకోలేకపోతున్నాడని అర్థమవుతుంది.ఏదో విధంగా ప్రతిదినం వార్తల్లో ఉండాలనే అలవాటుతో ప్రతీ విషయంపై స్పందించడం కూడా ఆయనకు అవకాశాలను దూరం చేస్తున్నాయని తెలుసుకోలేకపోతున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు.కోమటిరెడ్డి బ్రదర్స్ ఏవిధంగా వ్యవహరిస్తున్నారు. పార్టీపై ఎంతవరకు విశ్వాసంలో ఉన్నారు. అధినాయకత్వం విషయంలో ఏ విధంగా వ్యవహరిస్తున్నారు అనే విషయంలో అధిష్టానం దృష్టిసారించినట్లు తెలుస్తోంది.

వీటివల్ల పార్టీకి ఎంత లాభం, ఎంతవరకు నష్టం అనే విషయాలపై ఎప్పటికప్పుడు వారి కార్యకలాపాలను అధిష్టానం బేరీజు వేసుకున్నట్లు తెలుస్తోంది. మారుతున్న రాజకీయ పరిణామాల దృష్ట్యా వారు చేస్తున్న ప్రతీ కామెంట్ ను పరిగణలోకి తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. మునుగోడు అభివృద్ధి కోసం మళ్లీ పదవి త్యాగానికైనా వెనుకాడనని, అవసరమైతే ఉప ఎన్నిక తెస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం లచ్చమ్మగూడెం చిమిర్యాల గ్రామంలో ఎమ్మె ల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించి మాట్లాడుతూ.. 'వేల కోట్లు దోచుకునే వాళ్లకే పెద్ద పదవులు కావాలి, నేను అందరిలాగా పైరవీలు చేసి దోచుకునే వాడిని అయితే కాదు.గత ప్రభుత్వంలో 100 మంది ఎమ్మెల్యేలను మునుగోడు ప్రజల కాళ్లకాడికి తీసుకొచ్చిన చరిత్ర నాది. పదవి కంటే నాకు మునుగోడు ప్రజలే ముఖ్యం. నాకంటే జూనియర్లకు మంత్రి పదవి ఇచ్చారు. తెలంగాణ ఉద్యమంలో పోరాడి, పది సంవ త్సరాలు కేసీఆర్ ప్రభుత్వంపై ప్రజల పక్షాన ప్రశ్నించి పదవి త్యాగం చేశా. పదవుల కోసం కాళ్లు పట్టుకునే రకం కాదు. కొందరు మంత్రి పదవి రాలేద ని మాట్లాడుతున్నానని అంటున్నారు.ఒకవేళ పదవి కావాలనుకుంటే ఎల్బీనగర్ నుంచి పోటీ చేసేవాడిని. మునుగోడు ప్రజల అభివృద్ధి కోసమే ఇక్కడి నుంచి పోటీ చేశా. పదవుల కోసం నేను ఎవరి ఇంటికి వెళ్లి బతిమలాడే రకం కాదు. నాకు కావాల్సింది ప్రజలు, వారి సంక్షేమమే. ప్రజలు తలదించుకునే పని ఎప్పటికీ చేయను. రాజగోపాల్‌రెడ్డి మా ఎమ్మెల్యే అని మునుగోడు ప్రజలు గర్వంగా తల ఎత్తుకునేలా వ్యవహరిస్తా' అని వ్యాఖ్యనించారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మునుగోడు నియోజకవర్గంలో ఒక్క ఇల్లు, ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని రాజగోపాల్‌రెడ్డి విమర్శించారు. నియోజకవర్గంలో లో–వోల్టేజ్ సమస్యను పరిష్కరించడానికి ఇప్పటికే ఐదు సబ్‌స్టేషన్లు ప్రారంభించామని, మరో పది సబ్‌స్టేషన్ల కోసం ప్రపోజల్స్ పంపించామని ఆయన తెలిపారు.

నల్లగొండ జిల్లాలో మునుగోడు చాలా వెనుకబడి ఉన్నదని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత తనపైనా, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంపైనా ఉందన్నారు. ఈ సందర్భంలో మౌనం వహించడం తప్ప గత్యంతరం లేదనే సత్యం తెలుసుకోవాలని ఆయన శ్రేయోభిలాషులు భావిస్తున్నారు.

# ఆపరేషన్ లోటస్ స్టార్ట్...

మహబూబ్ నగర్, ఆగస్టు 6, పాలమూరు పాలిటిక్స్ ఒక్కసారిగా హీటెక్కాయి. జనరల్ ఎలక్షన్స్‌కు ఇంకా మూడేళ్ల సమయం ఉండగానే ఆపరేషన్ ఆకర్ష్ స్టార్ట్ అయ్యింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పొలిటికల్‌గా పట్టు సాధించేందుకు కమలం పార్టీ స్పెషల్ ఫోకస్ పెట్టిందట. ఇప్పటికే బీఆర్ఎస్‌లో రెండు వికెట్లు పడగా మరికొంత మంది లైన్‌లో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి అంతగా కలిసి రాకపోయినా..పార్లమెంట్ ఎన్నికల్లో మంచి ఫర్ఫామెన్స్ చూపించింది.మహబూబ్‌నగర్ నుంచి డీకే అరుణ విజయం సాధించగా..నాగర్‌కర్నూల్ నుంచి పోటీ చేసిన పోతుగంటి భరత్ కూడా గట్టి పోటీ ఇచ్చి రెండో స్థానంలో నిలిచారు. ఇలా ఉమ్మడి పాలమూరులో బీజేపీకి కాస్త సానుకూల వాతావరణం ఉండటంతో అక్కడి నుంచే ఆపరేషన్ లోటస్‌ను స్టార్ట్ చేసిందట బీజేపీ. అయితే బీఆర్ఎస్‌లో ఉన్న పరిస్థితులను తమకు అనుకూలంగా మలుచుకునే స్కెచ్ వేస్తున్నారు కమలం లీడర్లు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలను తమవైపు తిప్పుకోవాలని చూస్తోంది. ఉమ్మడి పాలమూరుకు సంబంధించి ఆపరేషన్ ఆకర్ష్ బాధ్యతను మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణకు అప్పగించారట. పాలమూరులో సీనియర్ నేత కావడం..పార్టీలకు అతీతంగా మంచి సత్సంబంధాలు ఉండటంతో చేరికలపై డీకే అరుణ ఫోకస్ పెట్టారట.ఆపరేషన్ ఆకర్ష్‌లో భాగంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్‌పై మొదట ఫోకస్ పెట్టారు. అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. కమలం పార్టీ నేతలతో జరిపిన చర్చలు సక్సెస్ కావడంతో బీజేపీ గూటికి చేరేందుకు రెడీ అయ్యారు. ఈ నెల 9న రాఖీ పౌర్ణమి మంచి రోజు కావడంతో కాషాయ కండువా కప్పుకోవాలని గువ్వల డిసైడ్ అయ్యారు. ఇక అలంపూర్ మాజీ ఎమ్మెల్యే అబ్రహం కూడా బీజేపీ గూటికి చేరుతున్నారు.ఈ ఇద్దరు నేతల చేరికతో పాలమూరులో ఆపరేషన్ ఆకర్ష్‌కు శ్రీకారం చుట్టాలని భావిస్తోంది కమలం పార్టీ. వీరితో పాటు మరికొంత మంది నేతలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు బీజేపీ నేతలు చెబుతున్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు మర్రిజనార్ధన్ రెడ్డి, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డితో బీజేపీ నేతలు టచ్‌లో ఉన్నట్లు చెబుతున్నారు. అయితే జైపాల్ యాదవ్, మర్రి జనార్ధన్‌రెడ్డి మాత్రం పార్టీ మారే ప్రసక్తే లేదని చెప్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.మహబూబ్‌నగర్ పార్లమెంట్‌పై కూడా బీజేపీ ఫోకస్ పెట్టిందట. సీఎం రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న అసెంబ్లీ సెగ్మెంట్ కొడంగల్ ఇదే పార్లమెంట్ పరిధిలో ఉంది. లోక్‌సభ ఎన్నికల్లో హోరాహోరీగా సాగిన పోరులో డీకే అరుణ బీజేపీ ఎంపీగా గెలిచారు. అయితే మహబూబ్‌నగర్ ఎంపీ పరిధిలోనూ..కొందరు బీఆర్ఎస్ నేతలతో కమలనాథులు సంప్రదింపులు స్టార్ట్ చేశారు. దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని మొదటగా తమవైపు తిప్పుకోవాలని అనుకుంటున్నారట.ఆ తర్వాత మిగతా నియోజకవర్గాలపై కూడా ఫోకస్ పెట్టేలా ప్రణాళికలు రచిస్తోందట కమలం పార్టీ. దక్షిణ తెలంగాణలో బీజేపీకి కాస్త సానుకూల వాతావరణం ఉన్న పాలమూరులో పట్టు సాధించేందుకు బీజేపీ పెద్ద స్కెచ్చే వేసిందంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా కావడంతో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం తామేనని చెప్పుకునే ప్లాన్‌లో ఉందట కాషాయ దళం. నడిగడ్డ సెంట్రిక్‌గా కమలనాథులు వేస్తున్న స్కెచ్ ఎంతవరకు వర్కౌట్ అవుతుందో చూడాలి మరి.


# ఎన్నికల కొరకు నజరీ నక్షల రూపకల్పన...

**ఒకే కుటుంబంలోని ఓటర్లు ఒకే పోలింగ్ స్టేషన్‌లో ఓటు వేయేలా చర్యలు తీసుకోవాలి**

**ఓటర్లకు సులభంగా ఓటు వేసే సదుపాయం కల్పించేందుకు నజరీ నక్షల రూపకల్పన జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 06(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా: సంగారెడ్డి/**పటాన్‌చెరు నియోజకవర్గంలో ఓటర్లకు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నజరీ నక్షలను సిద్ధం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి/ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అధికారులను ఆదేశించారు,బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన ఈఆర్ఓ సహాయ రిటర్నింగ్ అధికారులు,మున్సిపల్ కమిషనర్లు, జీహెచ్ఎంసి అధికారులు పాల్గొన్నారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే పోలింగ్ స్టేషన్‌లో ఓటు వేసే విధంగా నజరే నక్షలను రూపొందించాలి. పోలింగ్ స్టేషన్‌లు ,ఆయా వార్డుల బౌండరీల లోపలే ఉండాలి అని పేర్కొన్నారు,పటాన్‌చెరు నియోజకవర్గంలోని మొత్తం 422 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు తాము నివసించే ప్రాంతానికి సమీపంలోనే ఓటు వేసేలా మ్యాప్‌లు రూపొందించాలని సూచించారు. జీహెచ్ఎంసి పరిధిలో ఉన్న 116 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి ఇప్పటికే తయారు చేసిన నజరీ నక్షలను ఈ సందర్భంగా పరిశీలించారు,నజరీ నక్షల రూపకల్పన సమయంలో సహజసిద్ధమైన కాలనీ, గ్రామ బౌండరీలను దాటి ఓటర్లను ఇతర ప్రాంతాలకు తరలించకుండా,తాము నివసించే గ్రామం లేద కాలనీలోనే ఓటు వియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నియోజకవర్గ స్థాయి నజరి నక్ష మ్యాప్‌ను నాలుగు రోజుల్లో సిద్ధం చేయాలని, వచ్చే సోమవారం నాటికి పటాన్‌చెరు నియోజకవర్గంలోని మొత్తం 422 పోలింగ్ కేంద్రాల మ్యాపులను పూర్తిచేయాలని ఆదేశించారు,ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు ఎన్నికల అధికారి/అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి, ఈఆర్ఓ పటాన్‌చెరు నియోజక వర్గం ప్రత్యేక అధికారి అల్ప సంఖ్యవర్గాల సంక్షేమశాఖ అధికారి దేవుజా, పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన అన్ని మండలాల సహాయ రిటర్నింగ్ అధికారులు, జీహెచ్ఎంసి , మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



# ప్రొఫెసర్ జయశంకర్ గారిని ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలి

## ప్రిన్సిపాల్ బంగ్లా భారతి



**సంగారెడ్డి నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు06 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా: సదాశివపేట/**స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారికి జయంతి కార్యక్రమాన్ని కళాశాలలో విద్యార్థుల మధ్య ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ బంగ్లా భారతి మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని విద్యార్థి ప్రొఫెసర్ జయశంకర్ గారిని ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఉన్నత స్థితిలో ఉండాలని సూచించారు తెలంగాణ ఉద్యమంలో వారు నిర్వహించిన పాత్ర వారి సేకరించిన డేటా ఉద్యమ స్ఫూర్తి మొదలగు విషయాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు సభ అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ గారి గురించి వారు ప్రసంగాలు ఒక వీడియో రూపంలో విద్యార్థులకు చూపించడం జరిగింది చాలా ఉత్సాహంగా అవగాహనతో విద్యార్థి విద్యార్థులు తొలగించారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నా

# బిఆర్ఎస్ కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**హాస్పిటల్ కు అయ్యే ఖర్చులను పూర్తిగా నేనే భరిస్తా సదాశివపేట టౌన్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ నర్సింలు ను పరామర్శించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్**



**సంగారెడ్డి నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు06 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:**సదాశివపేటకు చెందిన బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ నర్సింలును సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పరామర్శించారు,సంగారెడ్డి పట్టణంలో అనారోగ్యంతో గోకుల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నర్సింలు ఆరోగ్య పరిస్థిని డాక్టర్లకు అడిగి ఎమ్మెల్యే తెలుసుకున్నారు కుటుంబ సభ్యులకు అధైర్య పడద్దని అండగా ఉంటామని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ భరోసా కల్పించారు,వైద్యానికి అయ్యే ఖర్చులను పూర్తిగా తానే భరిస్తానని చింతా ప్రభాకర్ తెలిపారు,ఎమ్మెల్యే వెంట డా.శ్రీహరి ,ఆర్ వెంకటేశ్వర్లు, ప్రభాకర్, శ్రీధర్ రెడ్డి,గోవర్ధన్ నాయక్, మధుసూదన్ రెడ్డి, ఎర్రోళ్ల చిన్న, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు...


# హద్నూర్ పోలీసు స్టేషన్ లో మొబైల్ రికవరీ మేళ




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 05(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా: సంగారెడ్డి/**బుధవారం నాడు హద్నూర్ పోలీసు స్టేషన్ లో "మొబైల్ రికవరీ మేళ"లో భాగంగా సెల్ ఫోన్ బాదితులకు రికవరీ చేసిన ఫోన్ లను అందజేయడం జరిగింది.సెల్ ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై(డిపార్ట్మెంట్ ఆఫ్ టెలీ-కమ్యూనికేషన్) ను 17-మే-2023లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకారంతో సిఈఐఆర్ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఈ పోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందని వివరించారు

# మానసిక ఒత్తిడిలేకుండా అభ్యాసం చేయాలి

## కలెక్టర్ మను చౌదరి




**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 6:**విద్యార్థులు మనసులోని భయాన్ని బిడియాన్ని వదిలి తమ ఆలోచనలను అందరి ముందు చెప్పినప్పుడే వారి శక్తి సామర్థ్యాలు సృజనాత్మకత మెరుగవుతుందని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు

విద్యార్థులకు పరిశుభ్రమైన పౌష్టికాహారాన్ని అందించి వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి సంబంధిత అధికారు లకు సూచించారు.

మూడు చింతలపల్లి మండలంలోని జగ్గం గుడాలో గల తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కాలేజ్ బాయ్స్ వసతి గృహాన్ని

బుధవారం జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆకస్మికంగా సందర్శించారు.

తరగతి గదిలో విద్యార్థులతో ముచ్చటిస్తూ బోర్డుపై లెక్కలను బోధించారు గణితాన్ని అర్థం చేసుకొని ప్రాక్టీస్ చేయాలని విద్యార్థులకు సూచించారు



వసతి గృహం లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని రికార్డులు పరిశీలించారు స్టోర్ రూమ్ ను వంటగదిని ఆహారాన్ని పరిశీలించారు. ఏ ఏ సబ్జెక్ట్ లు ఎలా సిద్ధం అవుతున్నారని అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఆటలు ఆడుతారని అడిగారు. భవిష్యత్తులో మీరేం అవుతారని, మీ ఆశయం ఏమిటని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వ్యక్తిత్వ వికాసం పెంపొందించే మంచి మాటలు విద్యార్థులకు కలెక్టర్ తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి వత్తిడి లేకుండా చదవాలని సూచించారు. వెనుకంజలో ఉన్న సబ్జెక్టుపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని తెలిపారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టంతో కాకుండా ఇష్టంగా చదవాలని, మానసిక ఒత్తిడికి గురికావొద్దని సూచించారు. మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్న%శీ%, రాత్రి భోజనం, స్నాక్స్ అందిస్తున్నారా అని ఆరా తీశారు. ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని విద్యార్థులకు సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే పరిశీలించి నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ముడ్చింతలపల్లి ఎమ్మార్వో ప్రిన్సిపల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# గుర్తుతెలియని వాహనం వదిలి వెళ్లారు




**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి (ఆగస్టు 6 ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** అందోల్ నియోజకవర్గం పరిధిలోగల, ఉమ్మడి, పుల్కల్ మండలం, ఇసోజి పేట,గ్రామ శివారులో స్ప్లెండర్ ప్లస్ బైక్, గత 13, రోజుల నుండి ఇసోజిపేట గ్రామ శివారులో మురంగిపల్లి నరసింహారెడ్డి, బోరు దగ్గర, రోడ్డు పక్కన ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వదిలిపెట్టి వెళ్ళారా, లేక ఏదైనా సమస్య ఉందో తెలియదు కానీ, ఈ బైకు 13 రోజుల నుండి రోడ్డు పక్కన ఉంది కావున రేపు సాయంత్రం లోపు పుల్కల్ పోలీసులకు సమాచారం పంపబడుతుందని, స్థానికులు తెలియజేశారు....

# మెరుగైన చక్కటి విద్యనభ్యసించాలి



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 6 ఆగస్టు 2025**బుధవారం రోజున మణికొండ మున్సిపాలిటీ పరిధిలోనీ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నూతనంగా ఏర్పాటు చేసిన లైబ్రరీ, సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్‌లను ఘనంగా ప్రారంబించి, ప్రైవేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన చక్కటి విద్యను అందించాలని జిల్లా విద్యాధికారి సుసింధర్ రావు అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు మెరుగవడానికి ఇటువంటి ఆధునిక సదుపాయాలు అవసరమని, విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వంతో పాటు సమాజం కూడా భాగస్వామిగా మారాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ బడుల అభివృద్ధి కొరకు తల్లిదండ్రులు, స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావాలని ఆయన పేర్కొన్నారు. ఉపాధ్యాయుల కొరత ఉంటే తక్షణమే సదుపాయం కల్పించేందుకు తాను కృషి చేస్తానన్నారు. గత ఏడాది పదవ తరగతిలో పరీక్షా ఫలితాలలో 87% ఉత్తీర్ణత శాతం సాధించామని ప్రధానోపాధ్యాయుడు నిరంజన్ తెలిపారు, విద్యార్థులు ఈ ల్యాబ్‌లను సద్వినియోగం చేసుకుని విజ్ఞానాన్ని పెంపొందించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సీ బాలికల హాస్టల్లో పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 6:**బుధవారం మేడ్చల్ లో పర్యటించి బాలికల వసతి గృహాన్ని జెడ్పి సీఈవో కాంతమ్మ ,ఎస్సీ అభివృద్ధి అధికారి జి వినోద్ కుమార్ తో కలిసి పరిశీలించారు. బాలికల హాస్టల్ విద్యార్థులు ఉండుటకు అనుకూలంగా లేనందున భవనం యొక్క స్థితిగతులను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

గర్ల్స్ హాస్టల్లో వంటగదితో పాటు అన్ని గదులను, పరిసర ప్రాంతాలు కలియతిరిగి ఆమె పరిశీలించారు.

ప్రస్తుతం ఉన్న బాలికల హాస్టల్ ను మార్చుటకు గాను అనువుగా ఉన్న జిల్లా పరిషత్ భవనం, ఎంపీడీవో భవనాల లో ఉన్న వసతులు, సదుపాయాలను ఆమె పరిశీలించారు, ఈ రెండు భవనాల్లో అన్ని మౌలిక వసతులు కలిగియున్న ఏదైనా ఒక భవనంలోకి వసతి గృహాన్ని మార్చుటకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# తహసిల్దార్ జ్యోతి అకాల మరణం బాధాకరం

## మందమర్రి తహసిల్దార్ పనకంటి సతీష్ కుమార్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్ట్ 6:** మంచిర్యాల జిల్లాలోని వివిధ మండలాలో తహసీల్దార్ గా విధులు నిర్వహించి ప్రజల మన్ననలను పొందిన నెన్నల తహసిల్దార్ తహసిల్దార్ జ్యోతి మంగళవారం తన నివాసంలో గుండె పోటుతో మరణించారు. ఈసందర్భంగా మందమర్రి తహసిల్దార్ కార్యాలయంలో వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటిస్తూ వారి ఆత్మకి శాంతి చేకూరాలన్నారు. ఈకార్యక్రమంలో మండల తహసిల్దార్ పనకంటి సతీష్ కుమార్ మాట్లాడుతూ తహసీల్దార్ గా వివిధ మండలాల్లో సేవలందించిన జ్యోతి అకాల మరణం చెందడం బాధాకరమన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని వార్ కుటుంబానికి అభగవంతుడు మనో ధైర్యం కల్పించాలని అన్నారు. ఈకార్యక్రమంలో గిర్ధావర్ గణపతి, జూనియర్ అసిస్టెంట్ రామారావు, సతీష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# సైబర్ నేరాలపై విద్యార్థులకు పోలీసుల అవగాహన



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్ట్ 6** సమాచార సాంకేతిక యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు మందమర్రి పోలీసులు కృషి చేస్తున్నామని మందమర్రి ఎస్సై శివనీతి రాజశేఖర్ అన్నారు. బుధవారం స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో సింగరేణి మహిళా డిగ్రీ కళాశాలలో ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు సైబర్ క్రైమ్ మరియు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ, సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకుని డబ్బులు పోగొట్టుకున్నప్పుడు వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. అలా ఫిర్యాదు చేస్తే, బాధితుల ఖాతా నుండి బదిలీ అయిన నిధులు ఏ ఖాతాలోకి వెళ్లాయో గుర్తించి, ఆ ఖాతాలను వెంటనే స్తంభింపజేస్తారని తెలిపారు. ఒక చిన్న ఫిర్యాదు ద్వారా రూ. 100 నుండి రూ. కోటి వరకు సైబర్ నేరగాళ్ల ఖాతాల్లోకి వెళ్లిన అన్ని నిధులను స్తంభింపజేయవచ్చని వివరించారు.



బ్యాంక్ ఖాతాదారులందరూ అప్రమత్తంగా ఉండాలని, కస్టమర్ కేర్ పేరుతో ఎవరైనా ఓటీపీ (%ూూ%) అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వొద్దని ఆయన హెచ్చరించారు. బ్యాంక్ సిబ్బంది ఎవరూ ఓటీపీ అడగరని, అలా అడుగుతున్నారంటే అది మోసమేనని అర్థం చేసుకోవాలని చెప్పారు. సైబర్ స్మార్ట్‌గా వ్యవహరిస్తూ, ఓటీపీ అడుగుతున్న వారిపై 1930కి ఫిర్యాదు చేయాలని కోరారు.

సోషల్ మీడియాలో, ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌లో జాగ్రత్తగా ఉండాలని, లేకపోతే నగదు పోగొట్టుకునే ప్రమాదం ఉందని ఎస్సై రాజశేఖర్ విద్యార్థులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్సై శ్రీనివాస్, ఏఎస్ఐ మిలన్ మరియు బ్లూ కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు. సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించడం ద్వారా యువతను, ప్రజలను సురక్షితంగా ఉంచడానికి మందమర్రి పోలీసులు చేస్తున్న ఈ కృషికి అందరి నుండి ప్రశంసలు అందుతున్నాయి

# ధాన్యం అక్రమ విక్రయానికి పాల్పడిన రైస్ మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ఆగస్టు 06 :** జిల్లాలో ప్రభుత్వం కేటాయించిన ధాన్యాన్ని అక్రమంగా విక్రయించిన 2 రైస్మిల్లర్ల పై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. హాజీపూర్ మండలం నర్సింగాపూర్లోని శ్రీసాయి మణికంఠ ట్రేడర్స్ లో గత యాసంగి 2022-23, 2023-24కు సంబంధించి 4 వేల 108 మెట్రిక్ టన్నుల ప్రభుత్వం ధాన్యం లేకపోవడంతో మిల్లు యజమానులైన గంప శ్రావణ్ కుమార్,కేతిరెడ్డి అనిల్రెడ్డి లపై హాజీపూర్ పోలీస్ స్టేషన్లో వివిధ సెక్షన్ల క్రింద క్రిమినల్ కేసు నమోదు చేయడం జరిగిందని,ఇట్టి ధాన్యం విలువ జరిమానాతో కలిసి 14 కోట్ల 86 లక్షల రూపాయలు ఉందని తెలిపారు. హాజీపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామంలోని శ్రీరాజ రాజేశ్వరి ట్రేడర్స్ 2022-23, 2023-24, వానాకాలం 2024 - 25కు సంబంధించి 8 వేల 578 మెట్రిక్ టన్నుల ప్రభుత్వం ధాన్యం లేకపోవడంతో మిల్లు యజమానులైన గంప సంతోష్ కుమార్, కేతిరెడ్డి మల్లారెడ్డి లపై హాజీపూర్ పోలీస్ స్టేషన్ లో వివిధ సెక్షన్ల క్రింద క్రిమినల్ కేసు నమోదు చేయడం జరిగిందని, ఇట్టి ధాన్యం విలువ జరిమానాతో కలిసి 30 కోట్ల 57 లక్షల రూపాయలు ఉందని తెలిపారు.ఇప్పటి వరకు ప్రభుత్వం ధాన్యంను పక్కదారి పట్టించిన 17 రైస్మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని,రెవెన్యూ రికవరీ చట్టం ద్వారా అట్టి మిల్లుల నుండి ప్రభుత్వ బాకీని వసూలు చేయడం జరుగుతుందని తెలిపారు

# అంగరంగ వైభముగా స్వామి వారి నిత్య కల్యాణం

సింహాచలం ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజ స్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింప జేశారు నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచ రాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన పుణ్యాహ వచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు కంకణ ధారణ నూతన యజ్ఞోపవీత సమర్పణ,జీలకర్ర బెల్లం, మాంగళ్యధారణ,తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# పైలెట్ ప్రాజెక్టుగా భూముల రీ సర్వే

**రిసర్వే ప్రాజెక్టులో అన్ని రికార్డులు జియో ట్యాగింగ్ చేయాలి**

**ఆచార్య జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పించిన కలెక్టర్.**

**అందోల్ ఆర్డిఓ కార్యాలయం,భవిత సెంటర్లను తనిఖీ చేసిన కలెక్టర్.**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 06(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా: సంగారెడ్డి**/భూముల రీ సర్వే పైలట్ ప్రాజెక్టుతో భూ సమస్యలన్నీ శాశ్వతంగా పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ పి .ప్రావిణ్య అన్నారు,బుధవారం అందోల్ ఆర్డీవో కార్యాలయాన్ని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ జిల్లా అధికారి ఐనేష్ తో కలిసి సందర్శించారు,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ భూముల రీ సర్వే కోసం ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా జిల్లాలోని ఆందోల్ డివిజన్ వట్పల్లి మండల పరిధిలోని షాహేద్ నగర్ (గట్టుపల్లి) గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం జరిగిందన్నారు,ఈ సందర్భంగా రీ సర్వే పైలట్ ప్రాజెక్టు పురోగతిపై కలెక్టర్ సమీక్ష జరిపారు,రీ సర్వే పైలెట్ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత తుది రికార్డులను కలెక్టర్ పరిశీలించారు,పహానిలు, మోకాపై ఉన్న రైతుల వివరాలు,ల్యాండ్ అక్యుపేషన్ ప్రక్రియ భూముల రీమార్కులు వంటి అంశాలపై మినిట్ స్థాయిలో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు,పైలట్ ప్రాజెక్టు ద్వారా భూసంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులకు ఆదేశించారు,భవిష్యత్తులో భూముల విషయంలో ఉన్న సందిగ్ధతకు ఈ రిసర్వే ప్రాజెక్టు ఒక తుది నివేదికల నిలవాలని కలెక్టర్ సూచించారు,రీ సర్వే కు సంబంధించిన అన్ని రికార్డులు జియో ట్యాగింగ్ చేయడం,భూహక్కుల వివరాలు డిజిటల్ రూపంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులను కలెక్టర్ ఆదేశించారు,ఈ సందర్భంగా కలెక్టర్ ఆర్ డి ఓ కార్యాలయానికి వచ్చిన ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు



ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

అందోల్ భవిత కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

అందోల్ ఆర్డీవో కార్యాలయం సందర్శన అనంతరం కలెక్టర్ ప్రావిణ్య అందోల్ లోని భవిత కేంద్రాన్ని సందర్శించారు,ఈ సందర్శనలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు భవిత కేంద్రంలోని పిల్లలకు అందిస్తున్న ,వైద్య ,విద్య,రవాణా,పునరావాస పరికరాల వంటి సౌకర్యాల వివరాలను సమీక్షించారు. బోధనా విధానాన్ని,విద్యార్థుల హాజరు రిజిస్టబు పట్టికను , ఆహార నాణ్యతను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.భవిత కేంద్రానికి విద్యార్థులు రెగ్యులర్ గా హాజరయ్యేలా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఫిజియోథెరపీ కౌన్సిలింగ్ స్పీచ్ తెరపి స్పెషల్ ఎడ్యుకేషన్ సపోర్టు లాంటి సేవలు సమర్థవంతంగా అందించాలని సూచించారు,ప్రతి విద్యార్థికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి వారి అభ్యసన ప్రగతిని తరచూ మూల్యాంకనం చేయాలన్నారు.

తెలంగాణ ఉద్యమంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిది

అందోల్ ఆర్డీవో కార్యాలయం లో నిర్వహించిన ఆచార్య జయశంకర్ జయంతి కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య పాల్గొన్నారు. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో పోరాడి మల్లికార్జున స్వస్థ సాధనకు ఆచార్య జయశంకర్ మార్గదర్శి గా నిలిచారన్నారు. రైతుల కోసం నిరంతరం పోరాడిన ఆచార్య జయశంకర్ సేవలను ఈ సందర్భంగా ఆమె కొనియాడారు. ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించింది తెలంగాణ అభివృద్ధిలో ఆయన కలిగించిన ప్రేరణ గుర్తు చేశారు.

సాండ్ బజార్ సందర్శించిన కలెక్టర్:

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం అందోల్ డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సాండ్ బజార్ ను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఇసుక సరఫరా పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్లకు తగిన మోతాదులో ఇసుక అందించడంతో ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. అక్రమ రవాణాపై గట్టి చర్యలు తీసుకోని అవసరమైన కోట్ల డిమాండ్ కనుగొనండి ఇసుక సరఫరా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు,ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ)మాధురి. జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్ సహాయ సంచాలకులు ఐనేష్ , ఆందోల్ ఆర్డీవో పాండు, ఆందోల్ తాసిల్దార్ మధుకర్ రెడ్డి, ఎంపీడీవో రాజేష్ కుమార్, ఐ ఈ ఆర్ పి అధికారి విజయ చారి,రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 11న జిల్లాలోని పిల్లలందరికీ నులిపురుగుల నిర్మూలన మాత్రలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ఆగస్టు 06 :** ఈ నెల 11వ తేదీన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంలో భాగంగా జిల్లాలోని 1 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ నులిపురుగుల నిర్మూలన (ఆల్బండజోల్ మాత్రలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ నుండి జూమ్ మీటింగ్ ద్వారా సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలు 1 లక్షా 58 వేల 480 మంది ఉన్నారని, వీరందరికీ అల్బండజోల్ మాత్రలు తినిపించాలని, జిల్లాలోని 650 మంది ఆశా కార్యకర్తలు, 914 మంది అంగన్వాడీ కార్యకర్తల ద్వారా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 11వ తేదీన 1-19 సంవత్సరాల వయస్సు పిల్లలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, భోజనం చేసిన తరవాతనే ఆల్బండజోల్ మాత్రలు చప్పరించాలని,శుద్ధమైన త్రాగునీటిని అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఏమైనా సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నట్లయితే అత్యవసర పరిస్థితులలో సామాజిక ఆరోగ్య కేంద్రానికి / జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. 1-2 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఆల్బండజోల్ సగం మాత్రను చూర్ణం చేసి అందించాలని, 2-3 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఆల్బండజోల్ మాత్రను పూర్తిగా చూర్ణం చేసి అందించాలని,3 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు పిల్లలందరికీ ఆల్బండజోల్ మాత్రలు సరిగా నమిలి, చప్పరించి,శుద్ధమైన త్రాగునీటితో మింగించాలని, ఎట్టి పరిస్థితులలో ఆల్బండజోల్ మాత్రను ఇంటికి ఇవ్వరాదని తెలిపారు.నులి పురుగులు పిల్లల ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని, ఇవి మానవ పేగులలో జీవించగల పరాన్నజీవులని,పాదరక్షలు లేకుండా ఆడటం,బహిరంగ మల విసర్జన, మురికి చేతుల ద్వారా వ్యాపిస్తాయని,ఈ కారణంగా పోషకాహార లోపం,రక్తహీనత,ఆకలి లేకపోవడం,కడుపునొప్పి, వికారం,వాంతులు, బలహీనత,బరువు తగ్గడం జరుగుతుందని తెలిపారు. పిల్లలలో నులిపురుగుల నిర్మూలన కొరకు ఆల్బండజోల్ మాత్రను వాడటం వలన మెరుగైన పోషకాహార స్థితి, శక్తి పెంపొందుతుందని, తద్వారా ఆరోగ్యకరమైన సమాజం,పాఠశాలలో మెరుగైన హాజరు, అభ్యాసన పెరుగుతుందని తెలిపారు."ఆరోగ్యకరమైన పిల్లలు ఆరోగ్యకరమైన దేశం" నినాదంతో ప్రచారం నిర్వహించాలని తెలిపారు. 11వ తేదీన మాత్రలు తీసుకోని పిల్లలకు 18వ తేదీన అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు,అంగన్వాడీ కేంద్రాలు,ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలలో పిల్లలందరికీ ఆల్బండజోల్ మాత్రల పంపిణీ కొరకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపాలిటీల ద్వారా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి తమ పరిధిలో టాం-టాం చేయాలని తెలిపారు.జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ ఆధ్వర్యంలో ఉప వైద్యాధికారి డాక్టర్ అనిత, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లుతో కలిసి నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు.

# మున్సిపల్ జాగా కబ్జా

**జిల్లా కేంద్రంలో మున్సిపల్ భూమి అన్యక్రాంతం**
**వందకు పైగా షెడ్లు వేసి వ్యాపార సముదాల నిర్వహణ**
**పట్టించుకోని అధికారులు, పాలక వర్గాలు**



జగిత్యాల జిల్లా కేంద్రంలో రోడ్డుకు ఆనుకొని ఉన్న మున్సిపల్ సర్కారు భూములు కబ్జాకు గురి అవుతున్నాయి , మొదట్లో చిరు వ్యాపారుల ముసుగులో పాగా వేసిన కొందరు క్రమంగా వాటిని తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారు ఎటువంటి అనుమతులు లేకుండా ఏకంగా షెడ్ల నిర్మాణం చేపట్టి కొందరు సొంత వ్యాపారం చేసుకుంటుండగా మరి కొందరు అద్దె ఇస్తూ సొమ్ము చేసుకుంటున్నారు , ప్రతి నెల షాప్ విస్తీర్ణం బట్టి రూ 5 వేల నుండి 20 వేల వరకు అద్దె వసూలు చేస్తూ మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతున్నారు అక్రమ దారులకు రాజకీయ నాయకుల అండదండలు ఉండడంతో అధికారులు సైతం ఒత్తిళ్లకు తలోంగి అక్రమాల జోలికి వెళ్లడం లేదని విమర్శలు వెళ్ళు వెత్తుతున్నాయి మున్సిపల్ , ప్రభుత్వ స్థలాలలో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణాలు చేపట్టాలని పట్టణ ప్రజల డిమాండ్ చేస్తున్నారు దీంతో ఆయా ప్రభుత్వ శాఖలు భారీ ఆదాయం సమకూర్చుకునే అవకాశం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. ×గొల్లపల్లి రోడ్డులో అక్రమంగా వ్యాపార సముదాయాలు జగిత్యాల పట్టణంలోని పాత బస్టాండ్ నుండి గొల్లపల్లి రోడ్డులో ఎడమవైపు రోడ్డు పక్కన ఉన్న షెడ్లని అక్రమంగా చేపట్టిన నిర్మాణం లేదన్న ఆరోపణలు ఉన్నాయి వీటి ద్వారా ట్రాఫిక్ తీవ్ర అంతరాయం కలుగుతుంది మరోవైపు ఇక్కడ తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేసుకున్న కొందరు అక్కడి నుంచి కదలడం లేదు టీ స్టాల్ బండ్ల దుకాణాలు కేఫ్ల నిర్వహణను వారు ఇలా చాలామంది చిరు వ్యాపారాలు అక్రమదారులకు ప్రతినెల అద్దె చెల్లిస్తున్నట్లు సమాచారం నిత్యం రాకపోకలతో రద్దీగా ఉండడం హాస్పిటల్ జోన్ కారణంగా అక్రమంగా వెలిసిన దుకాణాలతో రోడ్డు మరింత ఎరుకుగా మరి ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు అక్రమంగా వెలిసిన దుకాణాలతో రోడ్డు మరింత ఇరుకుగా మారి ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు ఆక్రమణకు గురైన దుకాణాలు ఖాళీ చేయడంతో పాటు మరోచోట స్టేట్ వండర్స్ కోసం ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు × మున్సిపల్ పార్కు స్థలం సైతం కబ్జా.. జగిత్యాలలోని కొత్త బస్టాండ్ ఇన్ గెట్ కు ఎదురుగా మున్సిపల్ పార్కు స్థలం సైతం కబ్జా కూరల్లో చిక్కుకున్నది ఇక్కడ ఉన్న మున్సిపల్ భూమిలో కొందరు వ్యక్తులు 20 వరకు షెడ్లు వేసి వారి ఆధీనంలో ఉంచుకుంటున్నారు జిల్లా కేంద్రంగా ఏర్పడిన తర్వాత భూముల విలువ పెరగడంతో పాటు బస్టాండుకు సమీపముగా ఉండడం వ్యాపారానికి అడ్డాగా కావడంతో కబ్జాదారులు ఆక్రమించుకున్న దుకాణాలను అద్దెకు ఇస్తూ వేల రూపాయలు వసూలు చేసుకుంటున్నారు, ఒక సాధారణ వ్యక్తి విద్యుత్ మీటర్ కోసం దరఖాస్తు చేసుకుంటే ధూపత్రాలు లేదంటూ మీటరు ఇవ్వని విద్యుత్ అధికారులు ఆక్రమించిన షెడ్లకు, టేలాలకు ఏ విధంగా అనుమతి ఇచ్చారని పలువురు ప్రశ్నిస్తున్నారు ఇక్కడ షాపులు ఏర్పాటు చేసుకున్న కొందరు వ్యక్తులకు రాజకీయ నాయకుల అండదండలు ఉండడంతోనే అధికారులు ఆ భూముల జోలికి వెళ్లడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి×కమర్షియల్ కాంప్లెక్స్ లు నిర్మిస్తే భారీగా ఆదాయం జిల్లా కేంద్రంలో మున్సిపల్ భూములతో పాటు ఖాళీగా ఉన్న ఆర్టీసీ ఇతర రెవెన్యూ ,ఎండోమెంట్ ఇతర శాఖల భూములు పై కబ్జాకు గురి అయిన భూములను వెంటనే ప్రభుత్వం రక్షణ కల్పించాలని ప్రభుత్వం ఆక్రమణకు గురైన భూములన్ని వెంటనే స్వాధీనం చేసుకోవాలని ,ప్రజా ధనాన్ని గండి కొడుతున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## స్మార్ట్ ఫోన్ యూజర్లు అప్రమత్తంగా ఉండాలి, ఇల్లంతకుంట ఎస్సై అశోక్ హెచ్చరిక.

వాట్సాప్ గ్రూప్ లలో ఫేక్ లింకులు ఫోన్ హ్యాకింగ్, డబ్బుల దోపిడీకి పాల్పడుతున్న సైబర్ నేరగాళ్లు.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఇల్లంతకుంట, ( ప్రజాబలం ),** స్మార్ట్ ఫోన్ వాడుతున్న ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి లింకులు క్లిక్ చేయకుండా జాగ్రత్తగా ఉండాలని ఇల్లంతకుంట ఎస్ఐ సిరిసిల్ల అశోక్ హెచ్చరించారు. సైబర్ నేరగాళ్లు కొత్త తరహాలో మోసాలు చేస్తున్న తీరును ఆయన వెల్లడించారు. ప్రస్తుతం పీఎం కిసాన్, ఎస్బిఐ రివార్డు, క్రెడిట్ కార్డు బెనిఫిట్స్, ఆర్టిఏ యాప్, వివిధ రకాల పేర్లతో ఫేక్ యాప్స్ ను వాట్సాప్ గ్రూపుల్లో లింకుల రూపంలో పంపిస్తూ, వాటిని డౌన్లోడ్ చేయగానే పౌరుల ఫోన్లను హ్యాక్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. హ్యాకింగ్ ద్వారా ఫోన్ పే వంటి యాపులకు యాక్సిస్ పొందిన నేరగాండ్లు, అకౌంట్లో ఉన్న డబ్బును దోచేస్తున్నారని వివరించారు. ఇలాంటి లింకులను ఎట్టి పరిస్థితులను క్లిక్ చేయవద్దని ప్రజలకు సూచిస్తూ, వాట్సప్ గ్రూపుల అడ్మిన్లు అప్రమత్తంగా ఉండి అటువంటి లింకులు వెంటనే డిలీట్ చేయాలి అని కోరారు

## నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీంకు దరఖాస్తు చేసుకోండి



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 6 ( ప్రజాబలం )**సంగారెడ్డి జిల్లా: ఆందోల్ నియోజకవర్గం పరిధిలోని అల్లాదుర్గం మండల కేంద్రంలో ఒక సమావేశంలో బిజెపి నాయకులు మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం పతకమైన, (ఎన్ ఎఫ్ బి ఎస్ ) నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీంకు, అర్హులైన కుటుంబాలు దరఖాస్తు చేసుకోవాలని, బిజెపి జిల్లా నాయకులు బ్రహ్మం,, కోరారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 60, సంవత్సరాల లోపు కుటుంబ పెద్ద మరణిస్తే, ఆయా స్థానిక గ్రామపంచాయతీలో, కార్యదర్శికి దరఖాస్తు చేసుకోవాలని, సూచించారు ఈ పథకం కింద అర్హులైన వారికి కేంద్ర ప్రభుత్వం, రూ,, 20,000/- రూపాయల ఆర్థిక సహాయం కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని అన్నారు, ఈ అవకాశాన్ని ఆయా గ్రామాల లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని, కార్యకర్తలు వారికి సహాయం చేయాలని కోరారు....

## తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత, ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా బీసీ సాధికారిత సంఘం ఘన నివాళులు.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం పక్షాన వేములవాడ పట్టణంలోని బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పుష్పగుచ్చాలు సమర్పించి, పలువురు బిసి ముఖ్య నేతలు ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షుడు పొలాస నరేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకై నిరంతరం కృషి చేసిన మహనీయులు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని, బీసీ రిజర్వేషన్ల సాధనకై ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, తెలంగాణ రాష్ట్రంకు నీళ్లు, నిధులు, నియామకాల్లో, మౌలిక సదుపాయాల కల్పనలో, అభివృద్ధిలో తీవ్ర అన్యాయం జరుగుతుందని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగితేనే, మన నీళ్లు, నిధులు, నియామకాలు మనకు దక్కుతాయన్న సంకల్పంతో విద్యార్థి దశ నుండే తెలంగాణ రాష్ట్ర సాధనకై కృషి చేసిన మహానీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని నరేందర్ పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్ర సాధనకై బాల్య దశ నుండి వృద్ధాప్యం వరకు నిరంతరం తెలంగాణ కోసం శ్రమించిన గొప్ప మహానుభావులు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని, విశ్వబ్రాహ్మణ కులంలో జన్మించిన బీసీ ముద్దుబిడ్డ జయశంకర్ అని, తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో పట్టణ బీసీ సాధికారిత సంఘం ప్రధాన కార్యదర్శి ఇల్లందుల వెంకటేష్, జిల్లా బీసీ నేతలు అంబటి సంతోష్, ఉయ్యాల భూమయ్య గౌడ్, మల్యాల దేవయ్య, సిహెచ్ రామస్వామి గౌడ్, సాయి కృష్ణ, కైరా పరశురాములు, ఇస్తారి, రాజేష్, పిప్పరి శ్రీకాంత్, ఎలగందుల రమేష్, దప్పుల మోహన్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ స్ఫూర్తి ప్రధాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 06 :** తెలంగాణ సాధన ఉద్యమంలో ప్రజా చైతన్యానికి విశేష కృషి చేసిన తెలంగాణ స్ఫూర్తి ప్రధాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ 91వ జయంతి సందర్భంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వేడుకలలో జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య, జిల్లా అధికారులతో కలిసి హాజరై జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...తెలంగాణ తొలి,మలి దశ ఉద్యమాలలో తన వంతు పాత్ర పోషించి ప్రజా చైతన్యానికి విశేష కృషి చేసిన తెలంగాణ సిద్దాంత కర్త ఆచార్య జయశంకర్ తెలంగాణ ప్రజల గుండెల్లో సదా స్మరణీయుడని అన్నారు.చిన్నతనం నుండి ప్రశ్నించడం అలవాటుగా చేసుకొని తెలంగాణ ప్రజల హక్కులను కాపాడేందుకు, నీరు-నిధులు-నియామకాలలో అసమానతలను తొలగించేందుకు ప్రజలను చైతన్యపరిచేందుకు పుస్తకాలు రచించారని,తన రచనలతో గ్రామగ్రామన తెలంగాణ వాదాన్ని తీసుకువెళ్ళడంలో కృషి చేశారని అన్నారు. మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని, రాష్ట్ర అభివృద్ధికి ముందుకు సాగాలని తెలిపారు.అనంతరం మంగళవారం రాత్రి హఠాన్మరణం చెందిన నెన్నెల మండల తహశిల్దార్ జ్యోతి మృతికి సంతాపంగా అందరు 2 నిమిషాలు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వేములవాడలో కల్తీ మద్యం గుట్టు బట్ట బయలు. ఇద్దరు అరెస్ట్, రిమాండ్ కు తరలింపు.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** బుధవారం రోజున వేములవాడ అర్బన్ మండలంలోని రుద్రవరం గ్రామంలో కల్తీ మద్యం తయారీ వ్యవహారాన్ని ఎక్సైజ్ పోలీసులు భగ్నం చేశారు.

బ్రాండెడ్ మద్యం సీసాలను సేకరించి వాటిలో నీళు, చీఫ్ లిక్కర్ నింపి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

ఇద్దరు నిందితులు గత ఆరు నెలలుగా ఈ కల్తీ మద్యం వ్యవహారం కొనసాగిస్తున్నట్లు ఎక్సైజ్ పోలీసులు గుర్తించారు.

స్థానికుల సమాచారం మేరకు నిందితుల ఇంటిపై దాడి నిర్వహించిన ఎక్సైజ్ పోలీసులు పెద్ద ఎత్తున ఖాళీ మద్యం సీసాలు, కల్తీ లిక్కర్ సీసాలు స్వాధీనం చేసుకున్నారు.

ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై నిరంతరం నిఘా కొనసాగుతుందని, ఆరోగ్యానికి హానికరమైన కల్తీ మద్యం విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ అధికారులు మీడియా సమావేశంలో హెచ్చరించారు

## అభివృద్ధి కార్యక్రమాలను త్వరగా పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ఆగస్టు 06 :** జిల్లాలో సి.ఎస్.ఆర్.నిధుల క్రింద చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో నీటిపారుదల, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్,మున్సిపల్, మిషన్ భగీరథ, రోడ్లు-భవనాలు, పంచాయతీ,టి.జి.ఎం.ఎస్.ఐ.డి.సి., సింగరేణి (సివిల్) శాఖల అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో అభివృద్ధి పనుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...సి.ఎస్.ఆర్. (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సబులిటి) నిధుల క్రింద సింగరేణికి సంబంధించి జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మురుగు కాలువలు, రహదారులు,చెరువు పూడికలు,ఓపెన్ జిమ్, వీధి దీపాలు,కమ్యూనిటీ హాల్స్ తదితర అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి సకాలంలో బిల్లులు సమర్పించాలని తెలిపారు. అనంతరం అభివృద్ధి పనుల వారిగా సమీక్షించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి పూర్ణచందర్రావు,సింగరేణి అధికారులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు.

## పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



**ప్రజాబలం ప్రతినిధి: ఆగస్టు 06, 2025-నిర్మల్** జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం తెలంగాణ సైద్ధాంతిక కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 90వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. మొదటగా అధికారులతో కలిసి ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ జయంతి వేడుకలలో భాగంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆజన్మాంతం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పరితపించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో భాగంగా, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర అవసరాన్ని ఉద్యోగులు, మేధావులు, కళాకారులకు, తెలంగాణ ప్రజానీకానికి తెలియజెప్పి, స్వరాష్ట్ర ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించారని అన్నారు. ఆనాటి కాలంలో తెలంగాణలోని సబ్బండ వర్గాలను ఏకం చేసి తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ముందుండి నడిపించారని అన్నారు. దురదృష్టవశాత్తు స్వరాష్ట్ర సాధనను ఆయన చూడలేకపోయారని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ కలలుగన్న తెలంగాణ రాష్ట్రాన్ని అధికారులు సమిష్టి కృషితో అభివృద్ధి చేసినప్పుడు ఆయనకి ఘనమైన నివాళి అర్పించిన వారమవుతామని అన్నారు. తెలంగాణ జాతి హితం కోసం ఎన్నో రచనలు చేశారని గుర్తు చేశారు. ఇలాంటి మేధావుల జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం అని అన్నారు. నేటి తరం వారికి ప్రొఫెసర్ జయశంకర్ గొప్పతనాన్ని తెలియజేలాలని తెలిపారు. ఆచార్య జయశంకర్ ఆలోచనలు మనందరికీ స్ఫూర్తిదాయకం అన్నారు.

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ మాట్లాడుతూ, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ఎంతగానో కృషిచేశారని అన్నారు. ఆచార్య జయశంకర్ తెలంగాణ సిద్ధాంత కర్తగా, ఉద్యమకారునిగా, రచయితగా, ఎన్నో ఉన్నత చదువులు చదివిన మేధావిగా సుపరిచితులు అని చెప్పారు. అందరూ స్వరాష్ట్రంలో ప్రో. జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు.

ఈ జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, సిపిఓ జీవరత్నం, బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, ఏవో సూర్యారావు, డీఐఈవో పరుశురాం, మెప్మా పిడి సుభాష్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



**అదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** ప్రొఫెసర్ జయశంకర్ 91 వ జయంతిని పురస్కరించుకుని కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుదవారం జ్యోతి ప్రజ్వలన గావించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా. తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని, అదే ఆయనకు మనం అందించే నిజమైన ఘన నివాళి అని పిలుపునిచ్చారు

## వేములవాడ మైనార్టీ గురుకులంలో ఘనంగా

## ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు.





**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** బుధవారం రోజున ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని వేములవాడలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ పి. లక్ష్మీనారాయణ ఆదేశానుసారం కల్చరల్ ఇంచార్జ్ గాలి పల్లి చౌలేశ్వర చారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు ప్రొఫెసర్ జయశంకర్ యొక్క చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితాన్ని తెలంగాణ ప్రజానీకానికి అంకితం చేశారని వారు తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ యొక్క సేవలను స్మరించుకుంటూ తెలంగాణ ఉద్యమాన్ని గుర్తుకు చేసుకొని కార్యక్రమాన్ని ఆద్యాంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మరియు కళాశాల కోఆర్డినేటర్లు మెతుకు ప్రసాద్, ప్రవీణ్, ఉపాధ్యాయ బృందం ప్రవీణ్, రమేష్, ఆంజనేయులు, భరత్, శ్రీనివాస్, శంకర్ బాబు, అనిల్, ఉస్మాన్ ఖాన్, రెహానా బేగం, కళ్యాణి, భార్గవి, బాలకృష్ణ, భాగ్యలక్ష్మి, సురేష్, ఏలేష్, వినోద్, రామస్వామి, శారద, అరుణ, ప్రదీప్, సుల్తానా బేగం, శాలిని, రాజు, గోపి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 06(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా: సంగారెడ్డి/**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి. భవానిచంద్ర గారి ఆదేశాల ప్రకారం బుధవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సంగారెడ్డి నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి.సౌజన్య హఠాత్తుగా తనిఖీ నిర్వహించడం జరిగింది ఈ అనంతరం వారు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు,జిల్లా జడ్జి రోగులకి అందించే ఆహార నాణ్యత ఎలా ఉందో తెలుసుకున్నారు,ఈ తనిఖీ లలో నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య,ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీ.మురళీకృష్ణ,వైద్యులు ,తదితరులు పాల్గొన్నారు

## కార్మికుల ప్రాణాలు పట్టని సింగరేణి యాజమాన్యం

### ప్రమాదల నివారణకు సి అండ్ ఎండీ చైర్మన్ జోక్యం చేసుకోవాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి సంకే రవి



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్ట్ 6:** ని ప్రమాదాలు,రక్షణ చర్యలు పని ఒత్తిడి, వైద్య సౌకర్యాల్లో కొనసాగుతున్న లోపాలను సరిదిద్దాలని కోరుతూ సిపిఐ ఎం జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మందమర్రి, శ్రీరాంపూర్, బెల్లంపల్లి ఏరియాలల్లో అన్ని విభాగాల్లో పనిచేస్తున్న పర్మనెంట్, కాంట్రాక్టు కార్మికులు విధుల నిర్వహణలో అనేక ప్రమాదాలు జరిగి మరణించడం, గాయలపాలు కావడం జరుగుతుందన్నారు. తమ ఆప్తులను కోల్పోయిన వారి కుటుంబాలు మానసికక్షోభకు గురై పోతున్నారన్నా రు. సంస్థను లాభాల బాటలో నడిస్తున్నా కార్మికుల ప్రాణాలను కాపాడడంలో సింగరేణి యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యాన్ని పాటిస్తున్నదనీ విమర్శించారు

ఉత్పత్తి,లాభలు సాదిసిస్తున్నా కార్మికుల ప్రాణాలను కాపాడం కోసం రక్షణ వ్యవస్థను పటిష్టం చెయ్యడం లేదు,రక్షణ సూత్రాలను యాజమాన్యం పాటించడం లేదు.పని ప్రదేశాల్లో ఎలాంటి ఇబ్బందులున్నాయో కార్మికులు,కార్మిక సంఘాలు చెప్పిన కూడ కనీసం వినడం లేదు, పట్టించుకోవడం లేదు.

కాల పరిమితి నిండిపోయి,చెడిపోయిన యంత్రాలతో పని చేయిస్తు.

ప్రమాదాలకు కారణం అవుతున్నారు.ప్రమాదంలో గాయపడ్డవారిని గనిలో నుంచి తీసుకురావడం కోసం కనీసం స్ట్రేచ్చర్ లేకపోవడం,అంబులెన్స్ లు అందుబాటులో లేకపోవడం,నిపుణులైన వైద్యులు లేకపోవడాన్ని చూస్తుంటే సింగరేణిలో ఆటవీక రాజ్యం కొనసాగుతున్నట్లుగా కనిపిస్తున్నది.పని స్థలాల్లో స్వచ్ఛమైన గాలి అందకపోవడం,రక్షణ చర్యలు చేపట్టకపోవడం, ఉత్పత్తి,లాభాల కోసం షిఫ్ట్ ల సంఖ్యను పెంచడం,

నాసి రకమైన రక్షణ పరికరాలతో బలవంతంగా ప్రమాదకరమైన పరిస్థితిల్లో కార్మికులను యంత్రాల్లగా పని చేయించడం జరుగుతుందన్నారు. గడిచిన 2,3 సం.రాల నుంచి నేటి వరకు అనేక ప్రమాదాలు జరిగి పలువురు పర్మనెంట్,కాంట్రాక్టు కార్మికులు మరణించడం,గాయల పాలుకావడం జరిగిందన్నారు. ఇన్ని ప్రమాదాలు జరిగినా బాధ్యులపై చర్యలు లేవనీ భవిష్యత్తులో జరగకుండ చెయ్యడం కోసం యాజమాన్యంలో చలనం లేదన్నారు. ఉత్పత్తి,లాభాల కోసం యాజమాన్యం ఎంతైతే శ్రద్ద పెట్టుతున్నదో అంతకంటే ఎక్కువ శ్రద్ద కార్మికుల ప్రాణాలను కాపాడం కోసం తక్షణమే రక్షణ వ్యవస్థను బలోపేతం కోసం తగిన చర్యలు చేపట్టాలన్నారు. లేకుంటే

ప్రతి మరణం, ప్రమాదం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో సింగరేణి యాజమాన్యం చేస్తున్న కుట్రలుగా కార్మికులు,ప్రజలు బావించవల్సి వస్తుందన్నారు. సిఅండ్ఎండీ చైర్మన్,డైరెక్టర్లకు,




సేఫ్టీ జీఎం,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి కార్మికుల ప్రాణాలనుకాపాడల నిడిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు

సంకె రవి సీపీఎం జిల్లా కార్యదర్శి

సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

గోమాస ప్రకాష్, బోడెంకి చందు జిల్లా కమిటీ సభ్యులు దూలం శ్రీనివాస్, గుమాస అశోక్, సామల ఉమ రాణి, నాయకులు దాగం శ్రీకాంత్, జి. మహేందర్, సిడం సమ్మక్క, బి.రమాదేవి, నిర్మల, సిడం జంగు బాయి, కె. రాజేశం, రాజలింగు, పోషం తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవం లక్ష్యాలను పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం -2025 కార్యక్రమంలో భాగంగా జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బుధవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలం చందారం, దౌడేపల్లి,వెంకట్రావుపేట, కొత్తూరు గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద నిర్వహిస్తున్న నర్సరీలు,మొక్కలు నాటే పనులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... భావితరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో కృషిచేసి మొక్కలు నాటి సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు కేటాయించిన ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని తెలిపారు.లబ్ధిదారులు నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకోవాలని, 4 దశలలో బిల్లులు సంబంధిత లబ్ధిదారుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. గృహ నిర్మాణ శాఖ అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ దశలవారీగా పనుల పురోగతి ఫోటోలను పోర్టల్ లో నవీకరించాలని తెలిపారు.చందారం, దౌడేపల్లి గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి తరగతి గదులు,మధ్యాహ్న భోజనం నాణ్యత,వంటశాల, పరిసరాలను పరిశీలించారు.ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని,వంట సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు.పాఠశాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.దౌడేపల్లి పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలను స్వయంగా బోధించి ప్రశ్నలు అడిగి వారి పఠన సామర్థ్యాన్ని తెలుసుకున్నారు. వెంకట్రావుపేట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు,మందుల నిల్వలు,రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు.ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం అయినందున అంటువ్యాధులు,విష జ్వరాలు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని,వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ప్రజలకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, ఈ క్రమంలో నీటి ట్యాంక్ మరమ్మత్తు పనులను వెంటనే చేపట్టి నీటి సరఫరాను పునరుద్ధరించాలని తెలిపారు.అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు అందిస్తున్న సదుపాయాలను పరిశీలించారు.మహిళలు, పిల్లల సంక్షేమంలో భాగంగా అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణులు,బాలింతలు, పిల్లలు,కిశోర బాలికలకు సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. పిల్లల శారీరక,మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎదుగుదల లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన మందులు, పౌష్టిక ఆహారం అందించి వారిని సాధారణ స్థితికి తీసుకువచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించి వైద్యాధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరోజ,ఎ.పి.ఓ.వేణుగోపాల్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్ గుప్తాకు కృతజ్ఞతలు.. బద్దం సతీష్‌గౌడ్


ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్ గుప్తా అధికారులకు లేఖ ఇవ్వకముందు


ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్ గుప్తా అధికారులకు లేఖ ఇచ్చిన తరువాత


RNI NO. TELTEL/2003/16755
ప్రజాబలం
తెలుగు దినపత్రిక
26 Jun 2025 - Page 2

గోషామహల్ నియోజకవర్గం లోని ఎల్క్ట్రిక్ ట్రాన్స్ఫార్మర్ లకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి.



**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** వర్షాకాలం నేపథ్యంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రజలు ప్రమాదాలకు గురి కాకుండా చూడాలని ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్ గుప్తా దృష్టికి తీసుకెళ్ళిన గోషామహల్ నియోజక వర్గం డెవలప్మెంట్ ఫోరమ్ అధ్యక్షులు బద్దం సతీష్‌గౌడ్ వెంటనే స్పందించిన ఎమ్మెల్సీ ఆ ప్రాంతాలను సందర్శించి సంబంధిత అధికారులకు సిఫారసు లేఖను ఇవ్వడం జరిగినది.ఆ లేఖను విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటుకు టీఆస్ పీడీ సిఎల్ ఛైర్మెన్ మేనేజింగ్ డైరెక్టర్ బేగంబజార్ సర్కిల్ డివిజినర్ ఇంజనీర్లకు లేఖను జూన్23 నుండి 27 వ తేదీ వరకు అధికారులకు అందించిన బద్దం సతీష్‌గౌడ్ ఈసమస్యను ప్రజాబలం తెలుగు దినపత్రికలో జూన 26వ తేదీన ప్రచురితమైనది.ఎమ్మెల్సీ లేఖకు స్పందించిన అధికారులు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాట్లు చేయడం జరిగినది.ఈ సందర్భంగా సతీష్‌గౌడ్ మాట్లాడుతూ గోషామహల్ నియోజక వర్గం గన్‌ఫౌండ్రీ డివిజన్ ప్రజల సమస్యలను పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్ గుప్తా టీఆస్ పీడీ సిఎల్ ఛైర్మెన్ మేనేజింగ్ డైరెక్టర్ బేగంబజార్ సర్కిల్ డివిజినర్ ఇంజనీర్లకు,ప్రజాబలం దినపత్రికకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది.ఈ కార్యాక్రమంలో నరేందర్ ,ఆశోక్ ,చందు, రాధాక్రిష్ణ ,శ్రీనివాస్ యాదవ్,నాగభూషణంచారి,తదితరులు పాల్గోన్నారు.

## సైబర్ జాగరుక్తా దివాస్ సందర్భంగా సైబర్ క్రైమ్ అవగాహన నాటక ప్రదర్శన.

### రాజన్న సిరిసిల్ల జిల్లా సైబర్ సెల్ ( డి 4 సి ) వారి ఆధ్వర్యంలో నిర్వహణ.

### సైబర్ జాగరుక్తా దివాస్ కార్యక్రమంలో పాల్గొన్న వేములవాడ రూరల్ ఎస్సై అంజయ్య.




**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో జిల్లా సైబర్ సెల్ (డి 4సీ ) వారి ఆధ్వర్యంలో విద్యార్థులచే సైబర్ నేరాలపై నాటక ప్రదర్శనతో అవగాహన కల్పించారు అని వేములవాడ రూరల్ ఎస్సై అంజయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై అంజయ్య మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో సైబర్ నేరాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు సైబర్ నేరాల మీద అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. జిల్లా సైబర్ సెల్ కానిస్టేబుల్ శ్రీకాంత్ మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి అని, ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ఈ నాటక ప్రదర్శన నిర్వహించడం జరిగిందని తెలిపారు. వేములవాడ రూరల్ మండలం విద్యాధికారి కిషన్ మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రతినెల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన ఉంటే వారి కుటుంబ మొత్తానికి అవగాహన ఉన్నట్లే, భవిష్యత్తులో సైబర్ నేరాల కట్టడిలో విద్యార్థులు కీలకపాత్ర అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైబర్ సెల్ నుండి శ్రీకాంత్, వేములవాడ రూరల్ సైబర్ వారియర్ రాజశేఖర్ గౌడ్, చెక్కపల్లి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు




## రాజన్న ఆలయ ప్రధాన రోడ్డు వెడల్పు పనులపై సిపిఐ నేతలు ఆగ్రహం, తీవ్ర ఇబ్బందుల్లో భక్తులు.

### ప్రధాన రహదారిపై పేరుకుపోయిన మట్టి దిబ్బలు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి ఎదురుగా ప్రధాన రహదారి రోడ్డు వెడల్పు పనుల తీరుపై సిపిఐ పార్టీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రధాన రహదారి రోడ్డు పనుల నేపథ్యంలో పలు భవనాలను కూల్చివేసి, వాటి మట్టిని స్థానికంగా ప్రధాన రోడ్ పై వదిలి వేయడం వల్ల వేములవాడ పట్టణవాసులు, రాజన్న భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని సిపిఐ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి కడారి రాములు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాన రహదారిపై మట్టిని తొలగించకుండా ఉంచడం వల్ల రహదారి పూర్తిగా ద్విచక్ర వాహనాల రాకపోకలకు, పాదాచారుల నడకకు తీవ్ర ఆటంకం ఏర్పడిందని పేర్కొన్నారు. ఇండ్ల ముందు మట్టి దిబ్బలు ఏర్పడడం వల్ల ఆ ప్రాంతంలో నివాసం ఉండే ప్రజలు రోజు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, కనీసం త్రాగునీరు, దినసరి అవసరాల కోసం బయటకు వెళ్లాలన్న సవాలుగా మారిందన్నారు. ప్రభుత్వం అధికారికంగా రోడ్డు వెడల్పు పనులను చేపట్టిన, రోడ్డుపై మట్టిని తొలగించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడం బాధాకరమని ఆయన మండిపడ్డారు. ఈ వ్యవహారంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, అలాగే జిల్లా కలెక్టర్ కూడా సరైన చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో ఆగ్రహాన్ని రేకెత్తిస్తుందని విమర్శించారు. భవనాలు కూలగొట్టిన యజమానులకు తగిన నష్టపరిహారం చెల్లించడమే కాకుండా, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే అందజేయాలని సిపిఐ డిమాండ్ చేసింది. రాత్రి సమయాలలో భవనాలు కూల్చివేసిన ప్రాంతాలలో వీధిలైట్లు లేక, ప్రజలు ముఖ్యంగా మహిళలు, చిన్నపిల్లలు భయాందోళనకు గురి అవుతున్నారని, ఇది ప్రజా భద్రతకు చెందిన అంశమని కడారి రాములు స్పష్టం చేశారు. ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని, లేకపోతే సిపిఐ పక్షాన ఉద్యమాలను ముమ్మరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వేముల పడవ పట్టణ సిపిఐ కార్యదర్శి ఎల్లా దేవరాజు, నాయకులు కోరేపు క్రాంతి, మురళి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగం అడ్డుపడుతుందా, రాజకీయాలు అడ్డుపడుతున్నాయా.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా బిసి సాధికారిత సంఘం అధ్యక్షుడు పొలాస నరేందర్.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** 56 శాతం ఉన్న బీసీలకు, 42 శాతం రిజర్వేషన్లు సాధ్యం కాదంటే, 9 శాతం ఉన్న అగ్రకులాలకు ఈ డబ్ల్యూ ఎస్ కింద 10 శాతం రిజర్వేషన్లు ఎలా సాధ్యమైందని, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ పార్టీలన్నీ బీసీ జపం చేస్తూ, బిల్లుల ఆమోదం కై చేస్తున్న ధర్నా, దీక్షల పట్ల పొలాస నరేందర్ హర్షం వ్యక్తం చేశారు. అఖిలపక్షం ధర్నాతో బీసీల సత్తా చాటుదాం అన్నారు.

వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ రోడ్డులో గల బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ ఆధ్వర్యంలో బీసీ జిల్లా ముఖ్య నేతల సమావేశం బుధవారం రోజున మధ్యాహ్నం ఒంటిగంటకు జరిగింది. సమావేశంలో బీసీ రిజర్వేషన్ల ఆమోదంపై వివిధ రాజకీయ పార్టీలు చేస్తున్న దీక్షలపై, ధర్నాలపై సుదీర్ఘంగా చర్చించారు.

రాష్ట్ర శాసనసభలో బీసీలకు స్థానిక ఎన్నికలలో మరియు విద్యా, ఉపాధి, ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన బిజెపి నేడు బీసీలకు కేటాయించిన 42% రిజర్వేషన్లలో ముస్లిం బీసీలకు 10 శాతం చేర్చడం జరిగిందని, ముస్లింలకు కేటాయించిన 10 శాతం రిజర్వేషన్లను తొలగించి, 42 శాతం పూర్తి స్థాయిలో బీసీలకే రిజర్వేషన్లు కేటాయించాలని రాష్ట్ర, కేంద్ర బిజెపి నేతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారని పొలాస నరేందర్ అన్నారు.

బిజెపి పాలిత రాష్ట్రాల్లో ముస్లింలకు రిజర్వేషన్లు కల్పిస్తూనే, రాష్ట్ర అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లులను ఆమోదించి, రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 ఈ(6) ప్రకారం రిజర్వేషన్లు ఖరారు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నదని బిజెపి నేతలు అంటున్నారని సమావేశంలో నరేందర్ వివరించారు.

10 శాతం ఉన్న బీసీ ముస్లింలను కలుపుకొని మొత్తం 56% ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా, శాస్త్రీయంగా కల్పించడం సాధ్యం కానప్పుడు, 9% ఉన్న అగ్రకులాలకు ఈడబ్ల్యూఎస్ కింద 10% రిజర్వేషన్లను ఏ ప్రాతిపదికన ఇవ్వడం సాధ్యమైందని, అప్పుడు కోర్టులు గాని, ఎవరు కూడా అడ్డుపడలేదని, బీసీ జనాభా 56% ఉంటే రిజర్వేషన్లు ఇచ్చేది 42 శాతమేనని, ఇట్టి 42% బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతున్నది రాజ్యాంగమా లేక రాజకీయమా అని నరేందర్ వ్యంగ్యంగా అన్నారు. భిన్న అభిప్రాయాలతో బీసీ రిజర్వేషన్ బిల్లులను చిక్కుల్లో, పెండింగ్లో పడకుండా సీఎం రేవంత్ రెడ్డి అఖిలపక్షాన్ని, బీసీ మేధావి వర్గాన్ని, సామాజికవేత్తలను, న్యాయ నిపుణులను, సీనియర్ ప్రొఫెసర్లను ఢిల్లీకి తీసుకెళ్లి ప్రధానిని, రాష్ట్రపతిని కలిసి బిల్లుల ఆమోదం పొందే వరకు ఢిల్లీలోని మకాం పెట్టాలని పొలాస నరేందర్ విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో బీసీ సాధికారిత సంఘం జిల్లా నేతలు ఇల్లందుల వెంకటేష్, అంబటి సంతోష్, ఉయ్యాల భూమయ్యగౌడ్, మల్యాల దేవయ్య, సిహెచ్ రామస్వామి గౌడ్, ఎట్టెం సాయి కృష్ణ, కైరా పరశురాములు, అన్నారు ఇస్తారు, పిప్పరి శ్రీకాంత్, రాజేష్, దప్పుల మోహన్, ఎలగందుల రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఏపీఎల్ కాకినాడ కింగ్స్ జట్టు లోగో, జెర్సీ ఆవిష్కరణ

కాకినాడ క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ పేర్కొన్నారు కాకినాడ గోదావరి కళాక్షేత్రంలో ఆంధ్రా ప్రీమియర్ లీగ్(ఏపీఎల్)కు కాకినాడ కింగ్స్ క్రికెట్ జట్టు పరిచయ కార్యక్రమం తో పాటు లోగో, జెర్సీ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతు విద్యార్థులు టీవీ, సెల్ఫోన్లకు బానిసలు కాకుండా ఒత్తిడి లేని విద్యను అభ్యసించి క్రీడల్లో రాణించాలన్నారు. కాకినాడ కింగ్స్ పేరుతో ఒక క్రికెట్ జట్టు ఏర్పాటు కావడం ఆనందదాయ కమన్నారు. ప్రతిభ కలిగిన యువ క్రీ డాకారులకు సౌకర్యాలు కల్పిస్తామనిఅన్నారు... ఈ కార్యక్రమంలో కింగ్స్ ఫ్రాంచైజీ యజమానులు పుట్టా శరత్, అవినాష్, ఈవెంట్ ఆర్గనైజర్ కామిరెడ్డి రాజేష్, ఎల్.టిక్కు, బన్నీ, తోట సుబ్బారావు నాయుడు, కాకినాడ కింగ్స్ క్రికెట్ కెప్టెన్ భరత్ పాల్గొన్నారు...

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

## ఆచార్య జయశంకర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి
## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 6:**తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జీవితం అందరికి ఆచరణీయమని, ఎంతో స్ఫూర్తి దాయకమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అన్నారు.

బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జయశంకర్ 91 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ హరిప్రియతో కలిసి జిల్లా కలెక్టరు జ్యోతి ప్రజ్వలన గావించి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని అన్నారు. ప్రతి ఉద్యోగి, పౌరుడు ఆయన ను స్ఫూర్తిగా తీసుకొని పని చేస్తే, అదే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, జిల్లా బిసి వెల్ఫేర్ ఆఫీసర్ ఝాన్సీరాణీ, ఎఓ రాంమోహన్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ ఉద్యోగుల జిల్లా సమావేశం పాల్గొని ప్రసంగించిన టిజియుఈఈయు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం ప్రసాద్

### విద్యుత్ శాఖలో గృహ జ్యోతి వలన నష్టపోయిన బిల్ కలెక్టర్లకు ఉపాధి కల్పించాలి
### కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి ఆర్టిజన్లుగా గుర్తించాలి



**ఖమ్మం ప్రతినిధి ఆగస్టు 6 (ప్రజాబలం)** ఖమ్మం తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అనుబంధ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా జిల్లా కమిటీ జనరల్ బాడీసమావేశం బి.పుష్ప రాణి అధ్యక్షతన జరిగినది ఈ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు విద్యుత్ సంస్థల్లో అనేక సమస్యలు ఉన్నాయని తక్షణం పరిష్కరించా లని యాజమాన్యాన్ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు వాటిలో ముఖ్యమైనవి ఆర్టిజన్ల కన్వర్షన్ గృహ జ్యోతి వాళ్ళ నష్టపోయిన బిల్ కలెక్టర్లకి ఉపాధి, మీటర్ రీడర్లు ఎస్పీఎం ,స్టోర్ అన్ మాన్ కార్మికులకు కనీస వేతనాలు ఆర్టిజన్లుగా గుర్తించాలని ఈ సమావేశం డిమాండ్ చేసినది ఈ సమావేశంలో కార్యకలాపాల రిపోర్టును కార్యదర్శి కామినేని నాగేశ్వరరావు ప్రవేశ పెడుతూ రాష్ట్రంలో పెరుగుతున్న సర్వీసులకి అనుగుణంగా విద్యుత్ ఉద్యోగులను ఆర్టిజన్లతో భర్తీ చేయాలని 2011 జేఎల్ఎంల ఎరియర్స్ ఇవ్వాలని, అందరికీ పెన్షన్ జిపిఎఫ్ఇవ్వాలని పిఆర్సి కమిటీ షెడ్యూల్ ప్రకారం వేయాలని, పర్మినెంట్ కార్మికులకు పని భారానికి అనుగుణంగా ఉద్యోగుల ఖాళీలు భర్తీ చేయాలని, సబ్ స్టేషన్లలో 4o1 ఉండాలని ప్రస్తుత సబ్ స్టేషన్ లో ఇద్దరే పనిచేస్తున్నారని,వీటిలో పీసు రేటు కార్మికులతోఖాళీలు భర్తీ చేయాలని, డిమాండ్ చేసినారు. ఈ సమావేశంలో వివిధ డివిజన్ల అధ్యక్ష కార్యదర్శులు కార్మికుల పాల్గొన్నారు. సత్తుపల్లి డివిజన్ అధ్యక్షులు ఉగ్గ వెంకటేశ్వర్లు కార్యదర్శి టి. సూర్యప్రకాశరావు. వైరా డివిజన్ అధ్యక్షులు .జి. గురునాథం ,కార్యదర్శి, బి. రాజేష్ ఖమ్మం టౌన్ డివిజన్ అధ్యక్షులు కే.లాలయ్య,కార్యదర్శి. కే. సుధాకర్ ,రూరల్ డివిజన్ అధ్యక్షులు, సిహెచ్. సత్యనారాయణ రెడ్డి. కార్యదర్శి, ఎన్. సీతయ్య ట్రెజరర్ ఏ .కృష్ణమూర్తి ఆర్టిజన్ జేఏసీ చైర్మన్ గంటా శ్రీనివాసరావు, కో చైర్మన్ కృష్ణారావు, జిల్లా సహాయ కార్యదర్శి సిహెచ్ కమలాకర్ మహిళా ప్రతినిధులు నీల రాణి రాధ రాణికుమారి తదితరులు పాల్గొన్నారు రాబోయే రోజుల్లో వీరి సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాపిత ఆందోళనకు దిగనున్నట్లు నాయకులు తెలియపరిచినారు ఈనెల11 తేదీ తరువాత ఆర్టిజన్ కన్వర్షన్ జేఏసీ తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఆర్టిజన్ల జేఏసీ పోరాటానికి యూనియన్ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ఈ సందర్భంగా తెలియపరిచినారు



## ఇందిరమ్మ ఇంటి కోసం నిరుపేద కుటుంబం ఎదురుచూపులు



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి ఆగస్ట్ 6** జమ్మికుంట మండలంలోని జగ్గయ్య పల్లె గ్రామపంచాయతీ పరిధిలో గల రంగమ్మపల్లి లో సాదువా పద్మ - సాదువ స్వామి లకు వీరికి ఒక కుమారుడు వీరు గత కొన్ని సంవత్సరాలుగా కూలినాలు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ వీరికి ఇల్లు కేటాయించబడలేదు. ఈ సందర్భంగా సాదువా పద్మ దంపతులు మీడియాతో తమ గోడును వెలబుచ్చుకున్నారు. ప్రభుత్వాలు మారిన పూరిగుడిసెలో ఉంటున్న మమ్మల్ని పట్టించుకునే నాధుడే లేడని, నిరుపేదలైన మాకు సొంతింటి కల కలగానే మిగిలిపోతుందని, రెక్కాడితే గాని డొక్కాడని బతుకులు తమవని, పూరి గుడిసెలో ప్లాస్టిక్ కవర్ కప్పుకొని జీవిస్తున్నామని, చీకటి పడితే విష సర్పాలతో చాలా ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు ఇల్లు మంజూరు చేయాలని కోరారు

## ప్రొఫెసర్ జయశంకర్ గారి జీవితం ఆదర్శనీయం
## వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 6( ప్రజాబలం )** వికారాబాద్ జిల్లా వికారాబాద్ టౌన్ లో తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అర్పించిన ప్రొఫెసర్ జయశంకర్ గారి జయంతిని పురస్కరించుకొని వికారాబాద్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో గల జయశంకర్ గారి విగ్రహానికి వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పార్టీ నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్బండ వర్గాల సమగ్రాభివృద్ధి కోసమే తెలంగాణ స్వరాష్ట్రం అని తెలిపిన ప్రొఫెసర్ జయశంకర్ రాష్ట్ర సాధన కోసం చేసిన త్యాగం మరువలేనిది. తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఆయన ఆశయ సాధనకు మనమందరం కృషి చేయాలని కోరారు



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు6**తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు జమ్మికుంట మున్సిపాలిటీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ విదేశాల్లో తెలంగాణ ఉద్యమాన్ని నడిపిన తెలంగాణ ఉద్యమాన్ని గల్లీ నుంచి ఢిల్లీదాకా,ఢిల్లీ నుంచి అమెరికా దాకా వ్యాప్తిచేయడంలో ఆయన పాత్ర మరవలేనిదన్నారు. విద్యార్థి దశ నుంచే తెలం'గానం'ఆచార్య జయశంకర్ విద్యార్థి దశ నుంచే తెలంగాణకు జరుగుతోన్న అన్యాయాల పట్ల, అసమానతల పట్ల తీవ్రంగా పోరాటం చేసిన మహోన్నతమైన వ్యక్తి అని ఆయన అన్నారు. 1952 నాన్ ముల్కీ ఉద్యమంలోకి ఆనాటి నుంచి సమరశీల పాత్రను పోషించారన్నారు. విశాలాంధ్ర ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ మొదటి ఎస్సార్సీ కమిషన్ ముందు హాజరై తెలంగాణ వాణిని బలంగా వినిపించిన మేధావి కొత్తపల్లి జయశంకర్ అని, అధ్యాపకునిగా, పరిశోధకుడిగా ఆయన ఏం చేసినా తెలంగాణ కోణంలోనే నిత్యం ఆలోచించి ఆచరించే మహనీయుడు జయంశకర్ అన్నారు. తెలంగాణ డిమాండ్‌ను 1969 నుంచి సునిశితంగా అధ్యయనం చేస్తూ, విశ్లేషిస్తూ ప్రతీరోజూ రచనలు చేసారన్నారు. తెలంగాణలోని ప్రతీపల్లె ఆయన మాటతో పోరాట గుత్ప అందుకున్నదని, ఆయన తిరగని ప్రాంతం లేదు. తెలంగాణ విషయంలో ఆయన చెప్పని సత్యం లేదు. జాతీయ, అంతర్జాతీయ వేదికలమీద, విశ్వవిద్యాలయాల పరిశోధనా సంస్థల సభలో, సమావేశాల్లో తెలంగాణ రణన్నినాదాన్ని వినింపించిన పోరాట శీలి ప్రొఫెసర్ జయశంకర్ అని కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. ఆయన చూపిన అడుగుజాడల్లో నేటి యువత నడవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ లు భాస్కర్, వాణి, శ్రీనివాస్, ఏఈ వికాస్, శానిటరీ ఇన్స్ పెక్టర్ మహేష్ లతో పాటు వార్డు ఆఫీసర్లు, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.




## ఘనంగా బీ ఆర్ఎస్ సిద్ధాంతకర్త, తెలంగాణ తొలి ఉద్యమ జ్యోతి ప్రొఫెసర్ జయశంకర్ జయంతి.

### వేములవాడ బిఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** తెలంగాణ సిద్ధాంతకర్త, తెలంగాణ తొలి ఉద్యమ జ్యోతి ప్రొఫెసర్ జయశంకర్ 91 వ జయంతి సందర్భంగా బుధవారం వేములవాడ పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ శాఖ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ శ్రేణులు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఎక్కడ పెళ్లి చేసుకుంటే కుటుంబానికే పరిమితం అయితానో, నా ఆశయం తెలంగాణ స్వరాష్ట్ర సాధన, ప్రత్యేక రాష్ట్రమని చెప్పి తన జీవితాన్ని త్యాగం చేసిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని నాయకులు ఈ సందర్భంగా స్మరించుకున్నారు. స్వరాష్ట్రం కోసం పరితపించిన జయశంకర్ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరకాలం శాశ్వతంగా నిలిచిపోయిన గొప్ప వ్యక్తి అని ఆయనను కొనియాడారు. బాల్య దశలోనే 1969 తొలి దశ తెలంగాణ ఉద్యమంలో జైలుకు వెళ్లి ఆనాడు ఇడ్లీ, సాంబార్ గోబ్యాక్ అనే నినాదంతో జయశంకర్ తన ఉద్యమాన్ని మొదలుపెట్టి, కెసిఆర్ సభల ద్వారా ప్రజలను తెలంగాణ అస్తిత్వం కొరకు, ఆత్మగౌరవ పోరాటానికి జాగృతం చేయడానికి పార్టీ వెంట ఉండి శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో స్వరాష్ట్రం సిద్ధించడానికి అనేక మార్గాలను అనుసరించడానికి దోహదం చేశారు జయశంకర్. ఒక మామూలు కార్యకర్తగా తెలంగాణ రాష్ట్రం సిద్ధించేందుకు అహర్నిశలు కృషి చేశారని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు స్మరించుకుంటూ ఆయన జయంతి వేడుకలను పార్టీ ఆధ్వర్యంలో జరపడం చాలా ఆనందంగా ఉంది అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్లు నిమ్మ శెట్టి విజయ్, సిరిగిరి చందు, మారం కుమార్, నరాల శేఖర్, జోగిని శంకర్, నాయకులు కుమ్మరి శ్రీనివాస్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, నీరటి మల్లేశం, కృపాల్, వెంకట్ రెడ్డి, పోతు అనిల్ కుమార్, ఉమర్, దేవరాజు, సందీప్, పర్వేజ్, హరీష్ గౌడ్, దమ్మ భాస్కర్, రాకేష్, పందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల
## ఘనంగా ప్రొపెసర్ జయశంకర్ జయంతి వేడుకలు




**హుజరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 6** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ (జాతీయ సేవా పథకం) ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రమేష్ అధ్యక్షతన తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం జయ శంకర్ సార్ చేసిన సేవలను గుర్తు చేశారు. ప్రొ. జయశంకర్ సార్ ఆశయాల సాధన కోసం విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్- ప్రిన్సిపాల్ డాక్టర్ ఓదెలు కుమార్ , స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ గణేష్, అకాడమిక్ - కోర్డినేటర్ డాక్టర్ రాజేంద్రం. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎంబాడి రవి, లోఖండే రవీందర్, అధ్యాపకులు డాక్టర్ శ్యామల, డాక్టర్ మాధవి, ఉమాకిరణ్ , రాజ్ కుమార్, కిరణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ సుష్మా, డాక్టర్ రవి ప్రకాష్, ప్రశాంత్ , రమేష్ వాలంటీర్లు, విద్యార్థులు తదితదరులు పాల్గొన్నారు



# తెలంగాణా ఉద్యమ స్ఫూర్తి ధాతకు నివాళు



**ప్రజబలం:** హైదరాబాద్, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఫ్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారి జయంతి వేడుకలు హైదరాబాద్ లోని బస్ భవన్ లో బుధవారం ఘనంగా జరిగాయి.

జయశంకర్ గారి చిత్రపటానికి సంస్థ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈడీలు మునిశేఖర్, ఖుస్రోషా ఖాన్, సొలొమాన్, వెంకన్న, రాజశేఖర్, ఫైనాన్స్ అడ్వైజర్ విజయపుష్ప తో పాటు హెచ్వోడీలు, ఉద్యోగులు పాల్గొన్నారు



# ప్రతి ఇంటింటికి చెట్లు పంచాలి

# మర్పల్లి ఏపీవో అంజిరెడ్డి



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 06( ప్రజాబలం)** వికారాబాద్ జిల్లా:మర్పల్లి మండలం పంచలింగాల్ గ్రామంలో ఎన్ఆర్ఐ ఈజీఎస్ ద్వారా మొక్కల పంపిణీ మండల స్థాయి సమావేశంలో మొక్కలు పంచే కార్యక్రమం చేపట్టాలని తెలిపారు,పంచలింగాల్ గ్రామంలో ప్రతి ఇంటికి ముక్కలు పంచడం జరిగింది,అనితెలిపారు,జామ,అల్లనేరేడు,మామిడి,బాదం,గులాబీ చెట్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు,ఈజీఎస్ ద్వారా ప్రజలకు ఉపాధి పనులు కల్పించడంతోపాటు మంచి న్యూట్రిషన్ ఇచ్చే పళ్ళ మొక్కలు పంపిణీ చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని రైతు సస్యశ్యామలంగా ఉండాలంటే ప్రతి ఏటా చెట్లు నాటే కార్యక్రమాలు చేయాలి వర్షాలు అధికంగా కురుస్తాయి పంటలు ధారాళంగా పండుతాయని చెట్లు నాటే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఫీల్డ్ అసిస్టెంట్ శేఖర్ తెలిపారు

## సంగారెడ్డిలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు

**తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా ఉద్యమమే ఊపిరిగా జీవించిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్**

**ఎమ్మెల్యే చింత ప్రభాకర్**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 06(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా: సంగారెడ్డి/** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పార్టీ శ్రేణులతో కలసి ఆయన చిత్రపటానికి పూలమాల చేసి నివాళర్పించారు,పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని జయశంకర్ సార్ చూడలేదు అనే బాధ మిగిలిపోయింది అని ఎమ్మెల్యే చింత ప్రభాకర్,కాసాల బుచ్చిరెడ్డి అన్నారు,కార్యక్రమంలో మాజీ సి డి సి చైర్మన్ విజేందర్ పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, డా.శ్రీహరి, చక్రపాణి, సుధీర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రామప్ప, అశ్విన్, శంకర్ గౌడ్,ఎర్రోళ్ల చిన్న, ఆంజనేయులు, వెంకటేష్ గౌడ్, అఖిల్, మహిపాల్, నారాయణ యాదవ్, శివ, పరుశురాం తదితరులు ఉన్నారు ..

# పెద్ద చెరువు మురుగుతో చిన్నబోయే



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 6 ఆగస్టు 2025**బుధవారం రోజున మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ నెక్నంపూర్ పెద్ద చెరువు చుట్టూ ఉన్న జనావాసాలలో నివసిస్తున్న ప్రజలు పడుతున్న ఇబ్బందులు ప్రత్యక్షంగా తెలుసు కోవడానికి ప్రజాభిప్రయ సేకరణ నిమిత్తం పర్యటించడం జరిగినది, హైదరాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ రికార్డుల ప్రకారము 400 ఏళ్ల పై చిలుకు ఘన చరిత్ర కలిగిన కులికుతుబ్షాల కాలం నాటి నుండి ఉన్న 99 ఎకరాల నెక్నంపూర్ ఇబ్రహీం బాగ్ పెద్ద చెరువు ప్రస్తుతం పూర్తిగా మణికొండ మునిసిపల్ పరిధిలో నివసించే లక్షలాది ప్రజలు విసర్జిస్తున్న మురుగు నీటితో నిండి పోయింది. చెరువు చుట్టుపక్కల వేలాది



జనావాసాలలో నివసిస్తున్న ప్రజలకు సంబంధించిన మురుగు నీరూ కూడా ఇందులో చేరడం వల్లన తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం అందరికీ తెలిసినదే. గత ప్రభుత్వం 2022 లో సర్వే నెంబర్ 32 నుంచి 44 వరకు ఉన్న ప్రభుత్వ ఆధీనంలో ఉన్న శిఖం భూముల్లో పది ఎకరాలు మురుగునీటి శుద్ధి వ్యవస్థను నిర్మించాలని మరియు చెరువుని అభివృద్ధి చేయాలని సదుద్దేశంతో రూపాయలు 22 కోట్లు మంజూరు చేయడం జరిగింది, కానీ ప్రణాళిక లోపమో లేక అధికారుల తప్పిదమో తెలియదు కానీ మురికినీటి శుద్ధి కేంద్రాన్ని నిర్మించాల్సిన చోట కాకుండా తరలించి జనావాసాలకు దగ్గరగా నిర్మించడానికి ప్రయత్నించగా స్థానికులు వ్యతిరేకించడం జరిగింది. ఇప్పటికే చెరువుకు సంబంధించిన బఫర్ జోన్ కొంతమేర ఆక్రమణకు గురి అయింది. అన్నిటికన్నా దురదృష్టకర విషయం ఏమిటంటే మంజూరైన 22 కోట్ల రూపాయలలో దాదాపు 8 కోట్లు వెచ్చించి అక్కరకు రాని చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మాణం, చిన్న చిన్న బ్రిడ్జిలు మరియు కొంతమేర భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ నిర్మించడం జరిగింది. కాకపోతే ప్రస్తుతం మణికొండ మునిసిపల్ పరిధిలో నివసించే లక్షలాది ప్రజలకు చెందిన మురుగు నీటితో పాటు పెద్ద చెరువు మొత్తం చెత్తా చెదారం పేరుకు పోవడంతో ప్రభుత్వ సొమ్ము వృధా ప్యాయసగానే మిగిలింది. ఇక ఐదు సంవత్సరాల పురపాలక సంస్థ పరిపాలనా కాలంలో పెద్ద చెరువులో చేరుతున్న మురుగు నీటిని మరియు పెద్ద చెరువు నుంచి మూసికి పోయే మురికి నీటి వ్యవస్థను అభివృద్ధి పరచడం కోసం కౌన్సిల్ సమావేశాల్లో చర్చించక పోవడం లేదా అప్పటి ప్రభుత్వ దృష్టికి ఒక నిర్దిష్ట కార్యక్రమాన్ని తెలియ జేయక పోవడం అత్యంత శోచనీయం. కావున ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం మూసీ నదిని శుద్ధిచేసి అభివృద్ధి చేయాలని ప్రణాళికా రచించిన కారణంగా ఇబ్రహీం బాగ్ పెద్ద చెరువులో కలుషిత డ్రైనేజ్ నీరు కలవకుండా శుద్ధి చేయడం లేక మురుగునీరు చెరువులో చేరకుండా ప్రత్యేక డ్రైనేజీ వ్యవస్థను ఏర్పర్చి మురికి నీటిని నేరుగా మూసి దగ్గర కలిపే విధంగా చర్యలు చేపట్టి స్థానిక ప్రజలను మురికి నీటి నుండి వచ్చే దోమల బెడతతో డెంగ్యూ మరియు మలేరియా రోగ పీడితులు కాకుండా, అట్టి దుర్వాసన భరించలేక పిల్లలు వయోజనులు అనారోగ్యం పాలవకుండా చూడాలని స్థానిక ప్రజలు వారి ప్రజాభిప్రాయం తెలియ పరచారు. కావున ఇట్టి సమస్యల నుండి ప్రజలను కాపాడాలని మణికొండ భారత రాష్ట సమితి స్థానిక నాయకులు సీతారాం ధూళిపాళ, స్థానిక మాజీ కౌన్సిలర్ పద్మారావు, మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, బొమ్మ ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, మహమ్మద్ ఆరిఫ్, యాలాల కిరణ్, సుమనళిని, సుమన్, షేక్ ఆరిఫ్, బాబురావు, కందాడ ప్రవీణ్ కుమార్, తిరుపతి, శేఖర్ తది తరులు డిమాండ్ చేస్తున్నారు.

# ఆచార్య జయశంకర్ ఆశయాలే స్ఫూర్తి

**జయంతి సభలో డిఆర్ఓ పద్మజ రాణి.**

**కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ 91వ జయంతి వేడుకలు.**






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 06(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా: సంగారెడ్డి/**తెలంగాణ భావజాతక నేత,విద్యావేత్త ఆచార్య జయశంకర్ గారి 91వ జయంతిని పురస్కరించుకుని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఆర్ ఓ పద్మజ రాణి మాట్లాడుతూ ఆచార్య జయశంకర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పేర్కొన్నారు,అదే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అవుతుందని పిలుపునిచ్చారు. ప్రతీ ఉద్యోగి, పౌరుడు ఆయన్ను స్ఫూర్తిగా తీసుకొని పని చేస్తే, అదే నిజమైన నివాళి అవుతుంది అని పేర్కొన్నారు. కలెక్టరేట్ ఏఓ ఆంథోనీ,రెవెన్యూ తదితర శాఖల అధికారులు, ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే సెస్ లక్ష్యం.

**కనగర్తి గ్రామంలో కొత్త ట్రాన్స్ఫార్మర్ ప్రారంభించిన సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి.**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, కోనరావుపేట, ( ప్రజాబలం ),** బుధవారం రోజున కోనరావుపేట మండలంలోని కనగర్తి గ్రామంలో నెలకొన్న లో ఓల్టేజ్ సమస్యను పరిష్కరించేందుకు సెస్ ద్వారా నూతన ట్రాన్స్ఫార్మర్ను సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ అందించడమే సెస్ ప్రధాన లక్ష్యం అన్నారు. గ్రామాల్లో లో వోల్టేజ్ సమస్యలు రా వద్దనే ఉద్దేశంతో సెస్ చురుకుగా పనిచేస్తుందని పేర్కొన్నారు. నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుతో కనగర్తి గ్రామ ప్రజలు, రైతులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఏ ఏ ఈ, లైన్ ఇన్స్పెక్టర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ ఆనకాటి భూమిరెడ్డి, వంగపల్లి దేవరాజు, పుట్ట రాజిరెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఆగస్టు 10వ తేదీన జరిగే డి జె ఎఫ్ 5 వ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయండి.

**డి జె ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ జువ్వాజి అంజయ్య గౌడ్.**



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** డి జె ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ, డి జె ఎఫ్ వేములవాడ కమిటీ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని మున్నూరు కాపు సత్రంలో డీజే ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించబడిన డాక్టర్ జువ్వాజి అంజయ్య గౌడ్, డీజే ఎఫ్ జిల్లా అధ్యక్షులు మిర్యాల శ్రీనివాస్, డి జె ఎఫ్ వేములవాడ అధ్యక్షులు బుచ్చిరాములు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆగస్టు 10వ తేదీన ఆదివారం రోజున పెద్దపల్లిలో జరిగే ఐదవ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఉన్న జర్నలిస్టులు అందరూ ఈ మాసభలో పాల్గొని జర్నలిస్టుల ఐక్యతను చాటాలని రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న జర్నలిస్టులందరు మహాసభలో పాల్గొని విజయవంతం చేయాలని డి జె ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ జువ్వాజి అంజయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు మిరియాల శ్రీనివాస్, వేములవాడ పట్టణ డిజెఎఫ్ అధ్యక్షులు బుచ్చి రాములు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున డీజేయఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ సభ్యులు, డి జె ఎఫ్ వేములవాడ పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com